ప్రజాశక్తి
మంగళవారం 13 ఆగస్టు 2024

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 15న నిర్వహించనున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పలు శాఖల అధికారులతో సోమవారం పరిశీలించి పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం చేపట్టాలన్నారు. ఆకర్షణీయంగా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఎస్‌పి శేషాద్రి నాయుడు, ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య, నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ సుధాకర్, తహశీల్దార్ గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

117 జిఒ రద్దుకు పోరుబాట

- పని సర్దుబాటు ప్రక్రియ బహిష్కరణ
- ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయుల నిరసనలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం యంత్రాంగం

జిఒ నంబరు 117 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు పోరుబాట పట్టారు. ఇందులో భాగంగా సోమవారం నుంచి ప్రారంభమైన పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించి మండల విద్యాశాఖ కార్యాలయాలు, మండల రీసోర్స్ కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఎంఇఒలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సీనియార్టీ అనే చిన్న డిమాండ్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుని జిఒ 117, 128 ఆధారంగా పని సర్దుబాటు చేస్తున్నారని చెప్పారు. 2020లో విడుదల చేసిన జిఒ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియలో సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబరు, ర్యాంకును పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సొంత యాజమాన్యాల్లో ఖాళీల భర్తీ చేసిన తర్వాతనే ఇతర యాజమాన్యాల్లో నియమించాలని డిమాండ్ చేశారు. 70 శాతం పైబడి అంగవైకల్యం కలిగిన, వచ్చే ఏడాది ఏప్రిల్ 30లోపు ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయులను సర్దుబాటు నుంచి మినహాయించాలని, వారి పోస్టు అదనంగా ఉండాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎస్ఎ (పిఇ), పిఇటిలను అదే మండలంలో పని సర్దుబాటు చేయాలన్నారు. ప్లస్ టూ, సిబిఎస్‌సి పాఠశాలల్లో పని సర్దుబాటును నిలుపుదల చేయాలని కోరారు. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 5, 6 నుంచి 10 తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, 2వ పిఎస్ పోస్టులను కేటాయించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిఒ 60 మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై చర్చించేందుకు ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

రణస్థలం : ఎంఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు

రణస్థలం : ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించి ఎంఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంఇఒ ఎ.త్రినాథరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు, ఆపస్, ఎస్‌జిటిఎఫ్, బిటిఎ, ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండల కేంద్రంలోని ఎంఇఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం ఎంఇఒలు ఎస్.దేవేందరరావు, ఎం.పద్మనాభరావుకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యదర్శి ఎం.వి రమణ, మండల అధ్యక్షులు నీలకంఠ పాత్రో, ప్రధాన కార్యదర్శి అంకడాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలాస : మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కేంద్రం వద్ద ఉపాధ్యాయయులు నిరసన చేపట్టారు. అనంతరం ఎంఇఒలు సిహెచ్.శ్రీనివాసరావు, చెరుకుపల్లి సత్యంకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఇ.సిద్దేశ్వరరావు, పూర్వ జిల్లా కార్యదర్శి కె.రమేష్, ఎపిటిఎఫ్ నాయకులు రామన్న నాయుడు, ప్రసాదరావు, పిఆర్‌టియు నాయకులు కిషోర్ కుమార్ పాత్రో, ఎస్‌టియు నాయకులు గొండు మధు తదితరులు పాల్గొన్నారు.

మందస : ఉపాధ్యాయుల పని సర్దుబాటును వ్యతిరేకిస్తూ ఎంఇఒ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. ఎంఇఒలు ఎం.లక్ష్మణరావు, ఎం.భాస్కరరావుకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జి.కోదండరావు, రాజాన పరమేశ్వరరావు, దాసరి ఈశ్వరరావు, జగదీష్ బడిత్య తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని మండల రిసోర్స్ సెంటర్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎంఇఒ జి.రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్, డిటిఎఫ్, ఎపిటిఎఫ్, పిఆర్‌టియు, ఎస్‌టియు, ఎన్‌యుఎస్ సంఘాల నాయకులు పి.కృష్ణారావు, బి.మహేష్, టి.వి.టి భాస్కరరావు, పి.రమణ తదితరులు పాల్గొన్నారు.

సోంపేట : జిఒ 117 రద్దు కోరుతూ పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అనంతరం ఎంఇఒలు ఎస్.జోరాడు, జె.కృష్ణంరాజుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్, బిటిఎ, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ సంఘాల నాయకులు ఎన్.మోహనరావు, బి.ఈశ్వరరావు, ఎస్.కూర్మారావు, వై.దాలిబందు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు : మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అనంతరం ఎంఇఒ పి.వెంకటరామరాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పొందూరు అప్పారావు, మొగదాల రమణరావు, ఉపేంద్రబాబు, జి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి : మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. అనంతరం ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావుకు వినతిపత్రాలు అందించారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కురమాన దాలయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు పడాల గణపతి, తమ్మినేని వైకుంఠరావు, ఎపిటిఎఫ్ నాయకులు గుంట శ్రీనివాసరావు, బొడ్డేపల్లి నేతాజీ, వజ్జ ఆదినారాయణ, ఆపస్ నాయకులు కర్రి వేణుగోపాలరావు, డి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : ఎంఇఒకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

టెక్కలి : ఎంఇఒకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

పొందూరు : ఎంఇఒకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

పలాస : ఎంఇఒలకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

సోంపేట : ఎంఇఒకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజా పక్షమే పత్రికల లక్ష్యం కావాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పత్రికలు ఎప్పుడూ ప్రజా పక్షమే వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తీసుకొచ్చిన ప్రత్యేక సంచికను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబరులో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ఉద్యోగులు, విలేకరులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిష్పక్షపాతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పత్రికలపై ఉందని, ఆ బాధ్యతను ప్రజాశక్తి నెరవేరుస్తోందని ప్రశంసించారు.

వెనుకబడిన జిల్లాగా ఉన్న శ్రీకాకుళం అభివృద్ధికి అధికార యంత్రాంగానికి పత్రికల భాగస్వామ్యం అవసరమన్నారు. కార్యక్రమంలో ఐ అండ్ పిఆర్ ఎడి కె.చెన్నకేశవరావు, ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ పి.కామినాయుడు, స్టాఫ్ రిపోర్టర్ టి.భీమారావు, ఎడివిటి ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు, ఎగ్జిక్యూటివ్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను ఉపేక్షించేది లేదు

- రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - టెక్కలి, కోటబొమ్మాళి

ప్రభుత్వ భూముల ఆక్రమణలను ఉపేక్షించేది లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గంలోని తహశీల్దార్లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహశీల్దార్లపై ఉందన్నారు. నిరుపయోగంగా ఉన్న భూములను గుర్తించి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన ఉన్న స్వర్ణకారుల సంఘ స్థలంపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలన్నారు. పాత, కొత్త జిల్లా ఆసుపత్రుల వద్ద ఉన్న ఆక్రమణలను తొలగించాలన్నారు. ఖాళీ స్థలాలను గుర్తిస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ సేవలపై నిర్లక్ష్యం వహించరాదన్నారు. వచ్చే నెల 30వ తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేసి, సదస్సుల్లో వచ్చే వినతుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో టెక్కలి ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ సుదర్శన్ దొర, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం తహశీల్దార్లు దిలీప్ చక్రవర్తి, అప్పలరాజు, ప్రవీణ్, భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం

మరమ్మతులకు గురైన బిటి రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.

మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన మాట్లాడారు. అక్టోబరు 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న కొత్తమ్మతల్లి ఉత్సవాల్లోపే కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు, కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్లకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తే, అవసరమైన నిధులు సమకూరుస్తానన్నారు. ఏ గ్రామంలోనూ తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ఎక్కడైనా ఎత్తిపోతల పథకాల నిర్వహణలో లోపాలున్నా, విద్యుత్ సమస్యలున్నా పరిష్కరించాలని సంబంధిత అధికారులనపాదేశించారు. పలు శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమను క్రమబద్ధీకరణ చేయాలంటూ మంత్రిని కలిసి విన్నవించుకున్నారు. దీనిపై పరిశీలించి న్యాయం చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్, మాజీ ఎంపిపిలు టి.రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, వెలమల కామేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విఒఎల వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

వెలుగు విఒఎలకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, తక్షణమే వాటిని చెల్లించాలని విఒఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. విఒఎల సంఘ జిల్లా సమావేశం నగరంలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఒఎలకు రకరకాల పనులు అప్పగిస్తూ అనేక యాప్‌ల పనిభారం మోపుతున్న ప్రభుత్వం, వేతనాలు మాత్రం సకాలంలో చెల్లించకుండా ఇబ్బందులు పెడుతోందన్నారు. దీంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాల్లో వారిపై రాజకీయ వేధింపులు పెరుగుతున్నాయన్నారు. రాజకీయ కక్షలతో రాజీనామాలు చేయమని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. కక్ష సాధింపులు ఉండవని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా చెప్పినా, కిందిస్థాయిలో వేధింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. విఒఎల మెడపై కత్తిలా వేలాడుతున్న మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిబిఒ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. విఒఎల విలీనం ఆపాలని, 15 సంఘాల్లోపు ఉన్న విఒఎలకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా మార్టుల్లో సరుకుల కొనుగోలుకు లక్ష్యాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలన్నారు. అనంతరం 'మీకోసం'లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు డి.జోగారావు, జి.ఎర్రయ్య, డి.పద్మావతి, బి.కనకలక్ష్మి, సిహెచ్.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహాలక్ష్మి

విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న పిఒ రాహుల్ కుమార్ రెడ్డి

సమస్యల పరిష్కారానికి చర్యలు

ఐటిడిఎ పిఒ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - మందస

గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు సీతంపేట ఐటిడిఎ పిఒ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై వచ్చిన వినతులు స్వీకరించారు. వినతుల త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు చీపిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో 160 మంది విద్యార్థులకు గానూ 82 మంది మాత్రమే ఉండడానికి గల కారణాలను హెచ్ఎం సురేంద్రను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, భోజన మెనూ అమలు గురించి ఆరా తీశారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని చెప్పారు. సమాజంలో మంచి స్థానంలో ఉండాలంటే చదువు ఒక్కటే మార్గమన్నారు. మంచి నడవడిక, ఆలోచన విధానాలు విద్యార్థి దశ నుంచి ఆరంభం కావాలని సూచించారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గంలోని మూడు మండలాల ఎంపిడిఒలు, గిరిజన సంక్షేమ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యం

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా కృషి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యాన స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో 'నాష' ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం అవగాహనా కార్యక్రమాలను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతకు అవగాహన తప్పనిసరి అని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రగతిని ముందుకు తీసుకెళ్లాల్సింది విద్యార్థులేనన్నారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల జీవితం నాశనమవుతుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. దేశ భవిష్యత్‌ను కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాల అమ్మకాలు చేస్తున్న వారి సమాచారం తెలియజేయాలని, వాటిని అరికట్టేందుకు ప్రతిఒక్కరూ తమవంతు బాధ్యత నిర్వహించాలన్నారు. ప్రతి కళాశాలలో మానసిక వైద్యులు తప్పక అవసరమన్నారు.

జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నివారణకు అందరూ సహకరించాలన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురువేయాలన్నారు.

మొక్క నాటుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శాంతిశ్రీ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, మెడికల్, ఇంజినీరింగ్, వ్యవసాయ కళాశాలల్లో సామూహిక ప్రతిజ్ఞ చేసి, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మాదకద్రవ్యాల నివారణ, దుష్ప్రభావాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆర్ఐఒ దుర్గాప్రసాద్, డివిఇఒ తవిటినాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.ఎస్ సత్యనారాయణ, డిఎఫ్ఒ ప్రతినిధి నాగేంద్రరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ పాత్రో, ఆర్.వెంకటరావు, పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

శ్రీకాకుళం : లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య అన్నారు. ఆర్‌డిఒ ఛాంబరులో లింగ నిష్పత్తి, లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లాస్థాయి సబ్ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల పనితీరును పర్యవేక్షించాలని, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. చట్టంపై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బాలబాలికలు ఇద్దరూ సమానమేని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాలపై క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఉప వైద్యారోగ్యశాఖ అధికారి టి.శ్రీకాంత్, విద్యాసాగర్, గైనకాలజిస్టు స్వర్ణలత, రేడియాలాజిస్ట్ రాజేష్ కుమార్, సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాలమాన్ సింగ్, పిసిపిఎన్‌డిటి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం'కు 259 వినతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'కు జిల్లావ్యాప్తంగా పలు సమస్యలపై 259 వినతులు వచ్చాయి. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ అప్పారావు, జెడ్‌పి సిఇఒ వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్ వినతులు స్వీకరించారు. నారాయణపురం ఆనకట్ట కుడి కాలువ ఆయకట్టుకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇంతవరకు సాగునీరు విడుదల చేయకపోవడం వల్ల నారుమళ్లు ఎండిపోతున్నాయని, వెంటనే నీరు విడుదల చేయాలని రైతుల తరుపున సనపల నారాయణరావు, చింతాడ రవికుమార్ తదితరులతో పాటు పెద్దసంఖ్యలో రైతులు వినతిపత్రం అందజేశారు. షెడ్యూల్డు కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును నిలుపుదల చేయాలని, ఎస్సీ వర్గ విభేదాలు సృష్టించే చర్యలను అడ్డుకోవాలని రాజ్యాంగ హక్కుల రక్షణ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.బెంజమిన్ వినతిపత్రం అందజేశారు. రైతులకు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందించాలని పలువురు రైతులు వినతులు అందజేశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలోని విలీన పంచాయతీల్లో నెలకొన్ని సమస్యలపై నగర పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ మాతల గోవర్ధనరావు వినతిపత్రం అందజేశారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జెడ్‌పిలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ కార్యక్రమంలో కలెక్టర్, జెసి సంతకాలు చేశారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

'మీకు తెలుసా'తో ఎయిడ్స్‌పై అవగాహన

శ్రీకాకుళం అర్బన్ : హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే ఇతర అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రెండు నెలల పాటు నేకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) నేతృత్వాన 'మీకు తెలుసా' పేరిట క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాస్థాయిలో ప్రముఖులు, విద్యావేత్తలు, ఉద్యోగులు, కమ్యూనిటీ ఛాంపియన్లు, విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి బి.మీనాక్షి మాట్లాడుతూ హెచ్ఐవి, సుఖ వ్యాధుల గురించి అవగాహన పెంపొందించడం ద్వారా ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామసభల్లో కళా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలు, మీమ్స్ వంటి వాటి ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. పట్టణాల్లో అతి జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తారని చెప్పారు.

గిరిజనుల భూముల జోలికి వస్తే సహించం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జలుమూరు మండలం మాకివలస, కూర్మ గ్రామాలకు చెందిన గిరిజనుల భూములను గిరిజనేతరులు ఆక్రమించుకుంటున్నారని, గిరిజనుల భూములకొస్తే సహించేది లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి అన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యాన నగరంలోని ఏడు రోడ్ల కూడలి నుంచి జిల్లాపరిషత్ వరకు గిరిజనులతో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకివలసలో ఊణ్ణ సత్యనారాయణ 104.46 ఎకరాల భూమిని అక్రమంగా దోచుకున్నాడని, కూర్మ గ్రామ పరిధిలో ఆశ్రమం పేరిట భూ ఆక్రమణలకు పాల్పడ్డారని, వీటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనుల ఇళ్లను సైతం కూల్చి వేసి అక్రమ పద్ధతిలో భూమిని స్వాధీనం చేసుకుని దాడులకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం మీకోసంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు వంకల మాధవరావు, జమ్మయ్య, భాస్కర్, సవర వెంకటేష్, ఉత్తరయ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన చేపడుతున్న గిరిజనులు

విరాళాలు సేకరిస్తున్న సిఐటియు, రైతుసంఘం నాయకులు

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి- పలాస

పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో సిఐటియు, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కేరళ వరద బాధితుల సహాయనిధికి విరాళాలు సేకరణ చేపట్టారు. ఇటీవల కేరళలో సంభవించిన వర్షాలకు వయనాడ్ జిల్లా అతలాకుతలం కావడంతో వందలది మంది మృత్యువాత పడ్డారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అందులో భాగంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో రూ.5484 విరాళాల ద్వారా సేకరించారు. సేకరించిన మొత్తాన్ని కేరళ ప్రభుత్వం రిలీఫ్ ఫండ్కు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.గణపతి, రైతు సంఘం నాయకులు టి.అజయ్ కుమార్, కార్యకర్తలు బి.ప్రసాదరావు, ఎన్.డిల్లేశ్వరి, జె.భాగ్యలక్ష్మి, ఎం.లావణ్య, జ్యోతి, వి.రజని, బి.సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిఒకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రైతులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి- పలాస

మండలం రామకృష్ణాపురం, ఉజ్జిడిమెట్ట సమీపంలో ఉన్న భూముల రైతులకు న్యాయం చేయాలని వామపక్ష రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆర్డిఒ కార్యాలయంలో సోమవారం బాధిత రైతులతో కలిసి వామపక్ష రైతు సంఘాల నాయకులు ఆర్డిఒ భరత్ నాయక్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.గణపతి, చాపర వేణుగోపాల్, మద్దిల రామారావు, ఎం.వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఉజ్జిడి మెట్టకు ఆనుకొని ఉన్న భూములను కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నం చేశారని, ఆందోళన చేసి కాపాడుకున్న భూములకు పట్టా హక్కు స్వాధీన పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏడాది క్రితం రైతు భూములను సర్వే చేసి హక్కు పత్రాలను ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఆర్డిఒ స్పందిస్తూ రైతుల వివరాలు, పట్టాలు, భూ హక్కు పత్రాలను తమకు అందజేస్తే రైతులకు న్యాయం చేస్తానని హామీఇచ్చారు. వినతిపత్రం అందజేస్తున్న వారిలో గొరకల బాలకృష్ణ, దమయంతి, లక్ష్మమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విజయ కుమారి

జీవ వైవిధ్య పరిరక్షణపై పోటీలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవవైవిధ్య మండలి సౌజన్యంతో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యాన సోమవారం జీవవైవిధ్య పరిరక్షణపై డివిజన్ స్థాయిలో పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ, డిబేట్, షార్ట్ ఫిల్మ్ తయారీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను డిప్యూటీ విద్యాశాఖాధికారి ఆర్. విజయకుమారి ప్రారంభించారు. పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎం.లక్ష్మి వ్యవహరించారు. నేషనల్ గ్రీన్కోర్ జిల్లా కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులు మంగళవారం జరగనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎపి ఎన్జిసి క్లస్టర్ కోఆర్డినేటర్స్ పూజారి హరిప్రసన్న, మంచు కవిత, జి.మోషే, గైడ్ టీచర్స్ నాగరాజు, విజయ కుమార్, జి.వి.రమణ, జగదీశ్వరావు, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల పంటలను పరిశీలిస్తున్న హేమసుందర్

నవధాన్యాల సాగు పరిశీలన

ప్రజాశక్తి- రణస్థలం

మండలంలోని రణస్థలంలో నార్త్ కోస్టల్ రీజినల్ టెక్నికల్ అధికారి హేమ సుందరరావు రైతు పెద్దింటి రాజేశ్వరి రెండు ఎకరాల పొలంతో పాటు చుట్టుపక్కల ఉన్న రైతుల పొలాల్లో నవధాన్యాల సాగును సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవధాన్యాల సాగును 60 రోజుల పాటు పెరగనిచ్చి ఆ తరువాత రబీలో ప్రధాన పంట మొక్కజొన్నను వేయడం జరుగుతుందన్నారు. గత మూడేళ్ల నుంచి ఈ రెండెకరాల విస్తీర్ణంలో ఈ విధానం చేయడం వలన రసాయన ఎరువులను వినియోగించకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఘన, ద్రవ జీవామృతాలను, కషాయాల ద్వారా సాగు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నేచురల్ ఫార్మింగ్ మాస్టర్ ట్రైనర్ కృష్ణ, డిజిటల్ శివ, యూనిట్ ఇన్ఛార్జి రాజేశ్వరి, గ్రామ కార్యకర్తలు జ్యోతి, రమణమ్మ, రైతులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న యువకులు

రక్తదాన శిబిరానికి స్పందన

నౌపడ: సంతబొమ్మాళి మండలం భావనపాడులో ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం 53 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు సాన ఈశ్వరరావు మాట్లాడుతూ గత ఆరేళ్లుగా ట్రస్ట్ ద్వారా ఎన్నో వేల మందికి సరైన సమయానికి రక్తదానం అందించడానికి తోడ్పడుతున్నామన్నారు. రక్తదాతల సహకారంతో రాబోయే రోజుల్లో అవసరమైన వేలమందికి సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకట తేజేశ్వరరావు, మన్మధ, హేమ సుందర్, విఘ్నేష్, రాజు, నరేష్తో పాటు గ్రామ పెద్దలు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి- కవిటి

కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో తమ భవిష్యత్ భరోసా కోసం బెంతు ఒరియాలు కవిటిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 229వ రోజుకి చేరుకున్నాయి. అందులో భాగంగా సోమవారం దీక్షలో యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు గుర్తింపు లభించే వరకూ, తమ బిడ్డల భవిష్యత్కు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఘనంగా రంగనాథన్ జయంతి

లావేరు : విజేతకు బహుమతి అందజేస్తున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి- లావేరు

లావేరు శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు పూలమాలల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగనాథన్ తమిళనాడులోని షియాలీలో ఆగస్టు 1892లో జన్మించారని, లైబ్రరీ సైన్స్ రంగంలో దూరదృష్టి గల మార్గదర్శకుడన్నారు. గ్రంథాలయ నిర్వహణ, సమాచార సేవలను వేగంగా చదువులకు అందించడంలో ఆ సంస్థలను విప్లవత్మాకంగా మార్చడంలో పరిశోధన శాస్త్రవేత్తగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు గ్రంథాలయం తరుపున అందజేశారు. కార్యక్రమంలో సహాయకులు టి.వీరభద్రుడు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నం: స్థానిక శాఖా గ్రంథాలయంలో రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం, రంగనాథన్ జయంతి నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి హిరమండలం ఎంపిపి ప్రతినిధి తూలుగు తిరుపతిరావు, సిహెచ్సి సూపరింటెండెంట్ వేణుగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజు పూలమాలవేసి నివాళ్లర్పించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పలువురు గ్రంథాలయాధికారులను సన్మానించారు. కార్యక్రమంలో యూత్ నాయకులు సైలాడ సతీష్, బందన శ్రీనివాస్, బుల్లిబాబు, వసంత్, రామారావు, మన్మధరావు, ధనుంజయ, నట్టుబాబు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటానికి కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, గ్రంథాలయ కన్వీనర్ డాక్టర్ సి.జె.రావ్, గ్రంథాలయాధికారి డాక్టర్ ఎం.వి.సుబ్బారావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్కలి: స్థానిక శాఖాగ్రంథాలయంలో రంగనాధన్ చిత్రపటానికి విశ్రాంత గ్రంథాలయాధికారి తమిరి వైకుంఠరావు, గున్న ప్రసాదరావులు నివాళ్లర్పించారు. టెక్కలి గ్రంథాలయాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న బి.

టెక్కలి : రూపావతిని సత్కరిస్తున్న అధికారులు

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న శంకరనారాయణ

రూపావతిని గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి బి. కుమార్రాజు, వివిజిఎస్ శంకరరావు, కాళ్లరాజు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : ప్రభుత్వ మహిళా కళాశాలలో లైబ్రరీ సైన్స్ పితామహుడు రంగనాథన్ జయంతి, నేషనల్ లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పైడి శంకర నారాయణ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ పి.ఎల్.పి.భారతి, కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ సిహెచ్ కృష్ణారావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, మైక్రో బయాలజీ అధ్యాపకులు డాక్టర్ సిహెచ్ లలిత, లైబ్రరీ ఇన్ఛార్జి ఐ.హేమ పద్మజ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, కామర్స్ విభాగాధిపతి ఎల్.కృష్ణారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో వ్యవస్థలు నిర్వీర్యం

కవిటి : ప్రతిజ్ఞ చేస్తున్న విఆర్ఒలు

ప్రజాశక్తి- కవిటి

మత్తు పదార్థాలతో వ్యవస్థలు నిర్వీర్యమై పోతున్నాయని ఎంపిడిఒ శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాలలో విఆర్ఒలు, విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. మత్తు పదార్థాల జోలికి పోకుండా, ఎవరినీ పోనియకుండా డ్రగ్స్ రహిత జిల్లాగా, డ్రగ్స్ రహిత భారత్ను నిర్మించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిటి రామచంద్రరావు, ఇఒపిఆర్డి శివాజీ పాణిగ్రాహి, ఎపిఎం గోవిందరావు, విఆర్ఒలు వి.గిరిబాబు, నారాయణ, దివాకర్, దామోదర్, ఎన్ఎస్ఎస్ పిఒ జె. పాపారావు, పి.హరి, కె.ఉగాది నాయుడు, బి.శ్రీనుబాబు, డి. అనసూయ, కె.కరుణశ్రీ, జి.విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: నషాముక్త్ భారత్ అభియాన్లో భాగంగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు ఆధ్వర్యంలో కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాలలో మానవహారం చేస్తూ సాముహిక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దామని వంశధార విద్యా సంస్థల కరస్పాండెంట్ చింతాడ అనిరుద్రుడు అన్నారు. స్థానిక వంశధార విద్యాసంస్థలో మాదక ద్రవ్యాలు నిర్మూలిద్దామనే నినాదాలు చేస్తూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ రమణమూర్తి, ఎన్.వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, ధరణి, ధనలక్ష్మి, వెంకటరమణ తదితరులున్నారు.

ఇచ్ఛాపురం : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

సత్తా చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి- పొందూరు

శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్కోర్ ఆధ్వర్యంలో 'జీవవైవిధ్యం కాపాడడంలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన డివిజనల్స్థాయి పోటీల్లో తాడివలస విద్యార్థులు సత్తా చాటారు. ఈ అంశంపై జరిగిన డిబెట్ పోటీల్లో పదోతరగతి విద్యార్థిని హరిత ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే ఇదే అంశంపై జరిగిన షార్ట్ఫిల్మ్ పోటీల్లో తాడివలస జెడ్పిహెచ్ఎస్ ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్ఎం బల్ల కంటయ్య, నేషనల్ గ్రీన్కోర్ ఉపాధ్యాయులు పూజారి హరిప్రసన్నలు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డిప్యూటీ డిఇఒ విజయకుమారి అభినందించారు.

వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

ఒప్పంద జిఒలు విడుదల చేయాలి

ప్రజాశక్తి- కవిటి

తమ సమస్యల పరిష్కారానికి సంయుక్త సమావేశాలు ఏర్పాటు చేసి, ఒప్పంద జిఒలు వెంటనే విడుదల చేయాలని ఆశా కార్యకర్తలు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే అశోక్ను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పనిభారంతో అల్లాడుతున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గంలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బొత్సకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శాంతి

బొత్సను కలిసిన రెడ్డి శాంతి

పాతపట్నం: ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేయడంతో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, తన సోదరుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్తో కలిసి విశాఖపట్నంలో బొత్సను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

మెక్కలు నాటుతున్న విద్యార్థులు

మెక్కలు నాటిన విద్యార్థులు

టెక్కలి: ఆజాదీగా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం కళాశాల ఆవరణలో మెక్కలు నాటారు. కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల పరిశీలనకు అవసరమయ్యే 30 మెక్కలను నాటినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యూనిట్ పిఒలు కందిగొళ్ల, వి.లూక్పాల్, ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్కుమార్, అధ్యాపకులు ఎ.రామారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నందిగాం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమాజ వికాసం - విద్యార్థుల పాత్ర అనే అంశంపై సమ్ షేర్ సింగ్ రావత్ అనే కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో 8, 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒలు జి.నరసింహులు, ఎ.చిన్నారావు, హెచ్ఎ వై.హరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు ఆగస్టు 15 పురస్కరించుకుని బహుమతులు అందించ నున్నట్టు ఆయన తెలిపారు.

ఉన్నత విద్యా ప్రమాణాల కల్పనే ధ్యేయం

సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- పోలాకి

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉన్నత విద్యా ప్రమాణాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం అంపలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్లోబల్, ఐఎన్సి కంపెనీ, సిఎస్ఆర్ యాక్టివిటీ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఒ ప్లాంట్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయుల సంఖ్య పెంచాల్సి ఉందన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని మెగా డిఎస్సి ప్రకటించిందన్నారు. అలాగే అంపలాం పంచాయతీలో తాగునీటి సమస్య తన దృష్టికి తెచ్చారని, ఈ సమస్య పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. గ్రామంలో పాఠశాల, సచివాలయ స్థలదాత సదాశివుని చంద్రశేఖరరావును, ఆర్ఒ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసిన పొట్నూరు వరప్రసాద్ను అభినందించారు. అనంతరం నందిగాంలో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నందిగాం గ్రామ స్మశానవాటికకు సరైన రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డోల జగన్, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, నల్లన వెంకునాయుడు, సూరపు నారాయణదాసు, ఉప్పాడ అప్పలరెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్బపేటను సందర్శించిన డిఎల్పిఒ

'ప్రజాశక్తి కథనానికి స్పందన'

సరుబుజ్జిలి: మండలంలోని ఇసకలపాలెం పంచాయతీ పరిధి సుబ్బపేటను డిఎల్పిఒ గోపీ బాల సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డెంగీ జ్వరాలతో గ్రామస్తులు బాధపడుతున్నట్లు ప్రజాశక్తి పత్రికలో కథనం రావడంతో ఆయన సోమవారం గ్రామంలో పర్యటించారు. పారిశుధ్య సిబ్బందితో మురుగు కాలువల్లోని చెత్తను తీయించి దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. గ్రామంలో బావులు, మంచినీటి కొళాయిల వద్ద ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి క్లోరినేషన్ చేపట్టారు. ఈయనతో పాటు ఇఒపిఆర్డి ఆనంద్ బాబు, కార్యదర్శి ఊర్వశి, సచివాలయ, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న డిఎల్పిఒ గోపీబాల

మాట్లాడుతున్న సుధాకర్, ఈశ్వరరావు

శాస్త్రీయ కులగణన జరగాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అశాస్త్రీయంగా చేపట్టిన కులగణన కారణంగా రెల్లికులస్తులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, శాస్త్రీయంగా కులగణన జరగాలని జాతీయ రెల్లి, గ్రూప్ కులాల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సుధాకర్, పట్టణ కార్యదర్శి అర్.జి. ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు గొల్లపిల్లి మోహనరావులు డిమాండ్ చేశారు. పాతబస్టాండ్ నుంచి జిల్లా పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెడ్పిలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2000-2004 వరకు ఎస్సి ఎ, బి, సి, డి వర్గీకరణ కొనసాగించారు. ఎస్సి-ఎ రెల్లిగ్రూపు కులాలకు కేటాయించిన ఒక్కశాతం రిజర్వేషన్ రోస్టర్ నెం.2 ప్రకారం మహిళలకు కేటాయించడంతో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీని వలన రెల్లిగ్రూపులో ఉన్నవారు ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీరామ, కళ్యాణి వెంకటరావు, గోవిందరావు, అరుగుల గణేష్, జ్యోతికుమార్ పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్లపై వేధింపులు తగవు

శ్రీకాకుళం అర్బన్: పౌరసరఫరా ద్వారా ఇంటింటికి సరుకులను సరఫరా చేసేందుకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఎండియు వాహదారులు, ఆపరేటర్లపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన వత్తిడికి గురవుతున్నామని ఎండియు ఆపరేటర్ల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రౌతు సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని ఎన్టిఆర్ మున్సిపల్ మైదానంలో సంఘం ఆధ్వర్యాన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండియు ఆపరేటర్లపై ప్రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న సమస్యలను లోపాలుగా చూపించి ఆపరేటర్లకు పనిదినాలు కుదించారని, పనిభారం పెంచారన్నారు. అధికారుల ఒత్తిడి కారణంగా ఎండియు ఆపరేటర్లు నిత్యం మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. ఎండియు వ్యవస్థ స్థాపించిన నాటి నుంచి నెలలో 17 రోజులు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సరుకులు పంపిణీ చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వేధింపులు మొదలు పెట్టారని విమర్శించారు. ఉదయం ఆరు గంటల నుంచే పంపిణీ ప్రారంభించి రాత్రి 10 గంటల వరకు పంపిణీ చేసి 10 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులు చెబుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండల ఎండియు ప్రెసిడెంట్ దీనబంధు, కార్తికేయ, రామారావు, వాసు, వరహాల నరసింహం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్యనారాయణ

మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులకు శిక్ష

ప్రజాశక్తి- పొందూరు

మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆమదాలవలస సిఐ దివాకర్ యాదవ్ హెచ్చరించారు. స్థానిక పోలీస్స్టేషన్లో విలేఖరులతో మాట్లాడారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ వలనే జరుగుతున్నాయన్నారు. ఎవరైనా ఉద్యోగాలు వేయిస్తామంటూ డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తే అటువంటివారిని నమ్మి మోసపోవద్దన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బంగారు దుకాణాల ముందు యజమానులు సిసి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐ దివాకర్ యాదవ్

మాజీ కౌన్సిలర్ మృతి

ప్రజాశక్తి- పలాస

భవానీ శంకర్ (ఫైల్)

కాశీబుగ్గకు చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ డబ్బీరు భవానీ శంకర్ (62) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. భవాని శంకర్ గతంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కౌన్సిలర్గా, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్గా పని చేశారు. కోవిడ్ సమయంలో రోగులకు ఎంతో సేవలు అందించారు. భవానీ శంకర్ మృతిపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, బోర కృష్ణారావు బుజ్జి, సాసుమాన చంద్ర మౌళి, యవ్వారి మోహనరావు, వైసిపి, టిడిపి, జనసేన నాయకులు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్లు సంతాపం తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ మృతి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టెక్కలి ప్రెస్క్లబ్ గౌరవ అధ్యక్షుడు పి.అప్పయ్య పంతులు (90) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని కాలంలో జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఈనాడు, ఆంధ్రభూమి, కళింగసీమ, ఉత్కలాంధ్ర పత్రికల్లో సుదీర్ఘ కాలం సేవలందించారు. ప్రస్తుతం ఫ్రీలాన్స్ జర్నలిస్ట్గా ఉన్నారు. ఈయన మృతిపై పలు జర్నలిస్ట్ సంఘాలు సంతాపం వ్యక్తం చేశాయి.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని బలదలో ఆదివారం అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు గ్రామంలో పేకాట ఆడుతుండగా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3850 నగదు, ఒక ద్విచక్ర వాహనం, మూడు సెల్ఫోన్లును స్వాదీనం చేసుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- పాతపట్నం

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయంలో మిగుల సీట్లు భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి.అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సి కేటగిరిలో 5వ తరగతిలో 23 సీట్లు, 6వ తరగతిలో 16 సీట్లు, 7తరగతిలో 1 సీటు, 9వ తరగతిలో 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపులో ఎస్సి కేటగిరిలో 7 సీట్లు, బైపిసిలో 1 సీటు ఉన్నాయని ఆమె తెలిపారు. సీట్లు కావాల్సిన వారు ఈనెల 14న ఉదయం 10 గంటలకు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో గురుకులంలో హాజరుకావాలన్నారు. సీట్లకు మించి అధికంగా విద్యార్థులు హాజరైతే పరీక్షా విధానాన్ని బట్టి సీట్లు కేటాయిస్తామని తెలిపారు.

తప్పు చేయకపోయినా తొలగించారు

కోటబొమ్మాళి: మండలం మాసాహెబ్పేట పంచాయతీ కమలనాభపురం ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు 20 ఏళ్లగా వంట చేస్తున్నానని, ఈ 20 ఏళ్లలో ఒక్క విద్యార్థి, వారి తల్లిదండ్రులు భోజనం బాగాలేదని ఫిర్యాదు కూడా చేయలేదని, ఏ తప్పు చేయకపోయినా ఎంఇఒ ఆదేశాల మేరకు పాఠశాల హెచ్ఎం తనను తొలగించారని పాల చిట్టెమ్మ సోమవారం విలేకరుల ముందు వాపోయారు. తాను నిరుపేదరాలునని, తన జీవన భృతికి వంట చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు తెలిపారు. దీనిపై స్థానిక తహశీల్దార్, మండల విద్యా శాఖాధికారులు స్పందించి తనకు వంట పని ఇవ్వాలని ఆమె వారికి వినతిపత్రం అందజేశారు. ఈమెతో పాటు సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, హేమసుందరరాజు, అప్పన్న ఉన్నారు.

నేడు లావేరు మండల సమావేశం

ప్రజాశక్తి- లావేరు

స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ అధ్యక్షతన మండల సమావేశ మందిరంలో జరగనుందని, ఈ సమావేశానికి సర్పంచ్లు, ఎంపిటిసిలు హాజరుకావాలని ఎంపిడిఒ కొప్పుశెట్టి కొండలరావు తెలిపారు. వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలన్నారు.

ఇళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వం అందజేస్తున్న ఇళ్ళ నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపిడిఒ మెట్ట వైకుంఠరావు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం హౌసింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో భాగంగా మండలంలో వివిధ స్థాయిల్లో 260 గృహాలున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామస్థాయి నివేదికను తమకు అందించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఎఇ వైకుంఠరావు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎస్ఐగా రఘునాథరావు బాధ్యతలు

టెక్కలి రూరల్: నూతన ఎస్ఐగా పి.రఘునాథరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళంలో ఒక ప్రత్యేక విభాగం ఎస్ఐగా ఉన్న ఈయనను టెక్కలి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం టెక్కలి పోలీస్స్టేషన్లో ఆయన బాధ్యతలు చేపట్టి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ట్రాఫిక్, వరుసగా జరుగుతున్న చోరీలపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తానని తెలిపారు.

వాహనాల తనిఖీ

మందస: సోంపేట ఎస్ఇబి ఇన్స్పెక్టర్ ఆర్.జైభీమ్ సిబ్బందితో కలిసి నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు మండలం గంధ్రుగాం గ్రామ జంక్షన్ వద్ద ఒడిస్సా రాష్ట్రం నుంచి గొప్పిలి మీదుగా వచ్చే అన్ని వాహనాలను సోమవారం విస్తృతంగా తనిఖీ చేశారు. ఎవరైనా నాటుసారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఇబి అధికారులు

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- పలాస

స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో క్యాజులాండ్ వనిత, రాగోలు జెమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. సుమారు 315 మందికి వైద్య పరీక్షలు, రక్త నమూనాలను సేకరించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, క్యాజుల్యాండ్ వనిత అధ్యక్షులు తర్లాన శ్వేతకుమారి, కార్యదర్శి మల్ల సంతోషి, కోశాధికారి తూముల గాయత్రి, పూర్వ అధ్యక్షులు మల్ల జయశ్రీ, సభ్యులు పెంట మానస తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న ఫౌండేషన్ సభ్యుడు

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి- సోంపేట

ఒడిశా రాష్ట్రం తూటిపురం గ్రామానికి చెందిన అల్లాడ పుష్ప అనే మహిళకు అత్యవసరంగా ప్లేట్‌లెట్స్ అవసరంకాగా స్థానిక ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ సభ్యులు రక్తాన్ని అందజేశారు. సోంపేటలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పుష్పకు అత్యవసరంగా ప్లేట్‌లెట్స్ అవసరంకాగా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు స్పందించి సంస్థ సభ్యుడైన బెనర్జీ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణమూర్తిని సన్మానిస్తున్న టిడిపి, యాదవ సంఘ నాయకులు

జీడి కార్మికుల సంఘ నాయకులకు సన్మానం

ప్రజాశక్తి- పలాస

జీడి కార్మికుల సంఘంలో సోమవారం రాత్రి క్యాషు, రైస్ మిల్లు లేబర్ యూనియన్ నూతన కార్యవర్గం అధ్యక్షుడు అంబటి కృష్ణమూర్తి, కార్యదర్శి సానా ఈశ్వరరావు, కోశాధికారి కోనారి రాములను టిడిపి నాయకులు, యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్, దడియాల నర్సింహులు, కొత్త సత్యం, వంకల కూర్మరావు, గోపాల్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నిమ్మాడవాసులు

కోటబొమ్మాళి: రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో అగస్టు 15న జరగబోయే 78వ స్వాతంత్ర దినోత్సం వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా మండలం నిమ్మాడకు చెందిన దోమ మోహనరావు, పుణ్యవతి దంపతులు పిఎం కిసాన్ పథకం క్రింద ఎంపికయ్యారు. ఇటువంటి అరుదైన అవకాశం సాధారణ రైతు కుటుంబానికి చెందిన మోహనరావు దంపతులకు దక్కడంపై జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే మోహనరావు దంపతులకు జిల్లా రైతాంగం తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

మోహనరావు దంపతులు

ఉత్తమ సమాజమే 'మానవత' ధ్యేయం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యేయమని నూతన అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ అన్నారు. నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా పొన్నాడ.రవి కుమార్, సెక్రటరీగా శ్రీనివాసరావు, కోశాధికారిగా సింగూరు ప్రవీణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ 'మానవత' సంస్థ కులమతాలకు అతీతంగా అందరూ మమేకమై విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, రక్తదాన శిబిరాలు, ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ప్రోత్సహకాలు, ఆర్థిక సహకారం అందజేయడం, విద్యార్థి దశలోనే నైతిక విలువల బోధన ద్వారా శాంతి సమాజానికి బాటలు వేయడం, కెరీర్ గైడెన్స్ నిర్వహించటం, అంబులెన్స్ సేవలు, ఉచిత వైద్య

ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు

శిబిరాలను నిర్వహిచి అర్హులైన పేదలకు ఉచితంగా మందులు అందజేయడం, మార్చురీ ఫ్రీజర్లు అవసరమైన వారికి అందజేయడం, పార్థివ దేహాలకు శాంతి రధాలను సమకూర్చడం, ప్రజలను విలువలపై చైతన్య వంతులుగా తీర్చిదిద్దడం వంటి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావు, విశ్రాంత జాయింట్ కలెక్టర్ రజనీకాంత్, విశ్రాంత డిఎస్‌పి భార్గవ నాయుడు, లక్ష్మణరావు, సుమతి రెడ్డి పాల్గొన్నారు.

చేపల వేటలో సాంకేతికత అలవర్చుకోవాలి

శ్రీకాకుళం అర్బన్: సముద్రపు జలాల్లో చేపల సంతతిని గుర్తించేందుకు పిషింగ్ వెసల్స్ కమ్యూనికేషన్స్ సపోర్టు సిస్టం సద్వినియోగ పర్చుకోవాలని పలువురు శాస్త్రవేత్తలు అన్నారు. నగరంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురష్కరించుకుని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ,. మినిస్ట్రీ ఆఫ్ ఫిషరీస్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, విశాఖపట్నం, మత్స్యశాఖ, శ్రీకాకుళం సంయుక్తంగా ఫిషింగ్ వెస్సెల్ కమ్యూనికేషన్ సపోర్ట్ సిస్టంపై వర్క్‌షాప్, ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ట్రాన్స్ ఫాండర్ వినియోగం వలన చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు చేపలు లబించు ప్రదేశాలను, అత్యవసర పరిస్థితుల్లో ఒడ్డు నుంచి సహాయం పొందడానికి, అంతర్జాతీయ సముద్ర సరిహద్దు రేఖ దాటకుండా నివారించుకునేందుకు దోహదపడుతుందన్నారు. ట్రాన్స్ ఫాడర్ ఖరీదు రూ.40 వేలు ఉంటుందని, మత్స్యకారుల పడవల్లో అమర్చు కునేందుకు ఉచితంగా ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. సెంట్రల్ ఇనిస్టిట్యుట్ అఫ్ ఫిషరీస్ టెక్నాలజీ విశాఖపట్నం శాస్త్రవేత్త శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ విశాఖపట్నం డా.జయసింహ మీనా పాల్గొన్నారు.

వికలాంగ పిల్లలకు సదుపాయాల కల్పన

కోటబొమ్మాళి: సాధారణ పిల్లల కన్నా మానసిక, శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు సహనంతో సంరక్షణ చేయాలని జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్న లత అన్నారు. సోమవారం స్థానిక భవిత కేంద్రంలో మానసిక, శారీరక వైకల్యం ఉన్న పిల్లలు, వారి సంరక్షకులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పిల్లలందరికీ ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తామన్నారు. పిల్లలకు హక్కులు సరిగా పొందనప్పుడు లేదా ఇతర పథకాలు అందనప్పుడు న్యాయ సేవా సంఘాన్ని సంప్రదిస్తే తక్షణమే వారికి రావాల్సిన సదుపాయాలు అందే విధంగా చూస్తామన్నారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లేఖినేని శ్రీనివాసులు,

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జడ్జి ప్రసన్నలత

న్యాయవాద సంఘ కార్యదర్శి తిరుమలరావు, సీనియర్ న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, వెలమల అప్పల నాయుడు, మండల విద్యాశాఖాధికారి ఎల్‌వి ప్రతాప్, ఫిజియోథెరపీ డాక్టర్ జి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఇంటర్మీడియట్ దశే కీలకం

పలాస: విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదవాలన్నా, ఉద్యోగ అవకాశాలకు ఇంటర్మీడియట్ దశే కీలకమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, విశ్రాంత లెక్చరర్ హనుమంతు ఎండు దొర అన్నారు. కాశీబుగ్గ విద్యావాహిని కళాశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పురోగతి యువత శక్తి, సామర్థ్యాలపై ఆధారపడి ఉందని, భారతదేశంలో అపారమైన యువశక్తి దేశాభివృద్ధికి ఉపయోగపడాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, దేశభక్తి గీతాలాపన అంశాలపై పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమలరావు, లయన్స్‌క్లబ్ కార్యదర్శి తమ్మినాన మాధవరావు, ప్రతినిధులు ఎన్.అప్పారావు, డా. తెప్పల కృష్ణమూర్తి, డా. కుమార్ నాయక్, వి.వెంకటరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జెండాను సిపిఐ నియోజకవర్గ నాయకులు చాపర వేణుగోపాల్ ఆవిష్కరించి మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన ఎఐఎస్ఎఫ్ నిలిచిందని, నాటి నుంచి నేటివరకు దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుందన్నారు. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైందన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, నాయకులు పవన్, జస్వంత్, రాహుల్, జీవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం చేస్తున్న యూనియన్ నాయకులు, ఉద్యోగులు

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి- పలాస

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేయాలని విద్యుత్ శాఖ ఇఇ పైడి యోగేశ్వరరావు అన్నారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం పలాస డివిజన్ 1104 విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఇఇని కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని, అందుకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు రాజారావు, గిరీశ్వరరావు, సభ్యులు హిమగిరి, ప్రసాద్ పాణిగ్రాహి, రామచంద్రుడు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికైన సభ్యులను ప్రకటిస్తున్న ఎపిఎం

మండల సమాఖ్య అధ్యక్షులుగా భానుమతి

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండల మహిళా సమాఖ్య అధ్యక్షులుగా చెట్లతాండ్రకు చెందిన పంగ భానుమతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం మహిళా సంఘ సభ్యుల ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు ఉపాధ్యక్షులుగా మరువాడకు చెందిన సిహెచ్ ఢిల్లేశ్వరి, సెక్రటరీగా డి.వేణమ్మ ఎంపికయ్యారు. జాయింట్ సెక్రటరీగా హేమలత, కోశాధికారిగా డి.విజయలక్ష్మిలను మహిళా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు సిసిలు, సిఎఫ్‌లు పాల్గొన్నారు.

టీకాలు వేస్తున్న సిబ్బంది

పశువులకు టీకాలు

కవిటి: లంపిస్కిన్ వ్యాధి నివారణలో భాగంగా పశువులకు ముందస్తుగా ముద్ద చర్మవ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు టీకాలు వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కవిటి గ్రామానికి చెందిన బెందాలం సురేష్ డెయిరీలో సుమారు 50 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో జెవిఒ రవి కుమార్, ఎహెచ్‌ఎ సూర్యనారాయణ, రాంజీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అదనపు ఆదాయం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎ -గ్రేడ్ మోడల్ పద్ధతిలో పొలం గట్లపై కూరగాయల సాగుతో అదనపు ఆదాయం చేకూర్చుకోవచ్చునని డిజిటల్ ఎల్‌టు సురేష్ అన్నారు. సోమవారం చేపేనపేట యూనిట్ పరిధిలో రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానంలో వినూత్న పద్ధతుల్లో సాగు చేయించి మాట్లాడుతూ వరి పంటలో పొలం గట్లపై బహుళ పంటలైన కూరగాయల సాగును చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరు తుందన్నారు. బెండ, చిక్కుడు, వంగ, టమాటా, బీర తదితర పంటలను వేసుకొని సాగు చేసుకోవచ్చున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

44th Years Anniversary ప్రత్యేక అనుబంధం

Advt. Feature

శ్రీకాకుళం జిల్లా

మంగళవారం 13-8-2024 16 పేజీలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

KKM METALS

MANUFACTURER & SUPPLIER

MANUFACTURING OF ALUMINIUM UTENSILS DEALS A TO Z TENT HOUSE & HOTEL MATERIALS

All kinds of
- TENT HOUSE MATERIALS
- HOTEL ALUMINIUM UTENSILS
- STAINLESS STEEL UTENSILS
- MAHARAJA CHAIRS
- STEEL SOFAS
- WOODEN SOFAS
- STEEL CHAIRS
- PLASTIC CHAIRS ALL COLOUR
- FLOOR CARPETS ETC.,

DEALERS FOR NATIONAL CHAIRS, SUNDARAM CARPETS, OBETEE CARPETS.

KRISHNA KIRAN 08942-270008

KISHORE KUMAR CELL: 09246636591

SHED NO: F1,F2,F3,F4 & PLOT NO:36, INDUSTRIAL PARK, NAVABHARATJN., SRIKAKULAM-532415, Email: kkm.sklm@gmail.com

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం

1980 సంవత్సరపు చివరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలల పాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న ప్రజాశక్తి ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరోవైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమబెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. 60వ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చు యంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటివరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు.

44 Anniversary ఏళ్ల

అక్షర ప్రస్థానం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

1981 ఆగస్టులో ప్రజాశక్తి వార పత్రిక ప్రచురణ ఆగింది. 'వార పత్రికగా సెలవు...దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి. నిజానికి ప్రజాశక్తికి 60 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. 40వ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లోనూ ప్రజాప్రయోజనాలకు పట్టంకట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్- ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లనూ చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం.

ప్రజాశక్తి ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా, ఆ పేరుతో గాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాల రీత్యా 1968 నుంచి సుమారు 13 ఏళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల (మిగతా...2లో)

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

1st NABH Accredited Hospital in Srikakulam

BSD బగ్గు సరోజిని దేవి హాస్పిటల్ & అర్క ఐ.వి.ఎఫ్ సెంటర్ Arka IVF

ఇలిసిపురం వెస్ట్, శ్రీకాకుళం - 532 001.

అత్యుత్తమ మౌలిక సదుపాయాలు మరియు అత్యుత్తమ వైద్య సేవలు

యూ.ఎస్. ఫెడరల్ స్టాండర్డ్ 2009, క్లాస్ 10000 ప్రమాణాలతో "Arka IVF Lab"

స్పెషాలిటీలు
- న్యూరాలజీ & న్యూరో సర్జరీ
- గైనకాలజీ, IVF & లేప్రోస్కోపిక్ సర్జరీ
- జనరల్ సర్జరీ
- జనరల్ మెడిసిన్
- ఆర్థోపెడిక్స్ & ట్రామా
- ఎమర్జెన్సీ మెడిసిన్

1.5 TESLA 16 CHANNEL MRI SCAN అందుబాటులో కలదు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

Department of Neuro Sciences

GEMS HOSPITAL

న్యూరోలాజికల్ సమస్యలతో బాధపడుతున్నారా ?

శ్రీకాకుళంలోని ప్రముఖ న్యూరాలజిస్ట్‌లు, న్యూరో సర్జన్లు నుండి చికిత్సను పొందండి

- 20 పడకల న్యూరాలజీ ఐ.సి.యు
- 20 పడకల న్యూరోసర్జరీ ఐ.సి.యు
- 20 పడకల స్ట్రోక్ ఐ.సి.యు
- ప్రత్యేకమైన ట్రామా ఐ.సి.యు
- 24 గం॥ల ట్రామా సర్వీసెస్

డా॥ వి. ప్రియ DM Neurology, Consultant Neuro Physician

డా॥ బి. ఉషారాణి M.D DM Neurology, Consultant Neuro Physician

డా॥ వి. సతీష్ MS, MCh, Neuro Surgery, Consultant Neuro Surgeon

డా॥ దీపా షెంగ్ MBBS, DrNB Neuro Surgery, Consultant Neuro Surgeon

ఆరోగ్యశ్రీ E.H.S ECHS BSKY ఆరోగ్య రక్ష W.J.H.S SPF

GEMS & HOSPITAL, Ragolu - Srikakulam, A.P, India

www.gems.edu.in For Appointment : 6309990630, 6309991050

Great Eastern Medical School& Hospital @gems_College @gemshospital

ప్రజాశక్తికు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు IAS జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం

'ప్రతి అక్షరం - ప్రజల పక్షం' అనే నినాదంతో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

జి. జాన్ బెన్హర్

పర్యవేక్షక ఇంజనీర్, ఆర్.డబ్ల్యు.ఎస్.ఎస్.ఇ (ఎఫ్.ఎ.సి) శ్రీకాకుళం జిల్లా

మరియు కార్యాలయ సిబ్బంది

44 ఏళ్ల అక్షర ప్రస్థానం

మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్ణప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం... నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొచ్చింది. పార్టీ సంబంధమైన వార్తలనూ ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాత మిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషులైన కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బి.టి రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పట్నుంచీ సాంకేతికం గానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా, పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికల వారూ హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న దానికి నిలువుటద్దం. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైతిక్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ఆ సమయ సందర్భంలో ఎంతో సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది.

మరో మలుపు

సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. తర్వాత కాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి.

1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

'ప్రజాశక్తి'కే ప్రత్యేకం

2005 ఆగస్టులో ప్రజాశక్తి రజతోత్సవాలకు అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ హాజరయ్యారు. దేశ చరిత్రలో ఒక ప్రాంతీయ పత్రిక వార్షికోత్సవానికి ప్రధానమంత్రి హాజరు కావడం అదే ప్రథమం. నేటికీ ఆ ప్రత్యేకత ఏ పత్రికకూ లభించలేదు.

విభిన్న శీర్షికలు

2005 తర్వాత రాష్ట్రంలోని పలు టాబ్లాయిడ్లు రంగుల్లోకి వచ్చాయి. పేజీ మేకర్ నుంచి క్వార్క్‌లోకి మారింది. మెయిన్ 8 నుంచి 10 పేజీలకు, నేడు 12 పేజీలకు పెరిగింది. అందరు పాఠకులను ఆకట్టుకోవడానికి, ఇంటిల్లిపాదీ చదువుకోవడానికి 'జీవన' శీర్షికతో నాలుగు పేజీలు వస్తున్నాయి. జోష్, రూపాయి, డాక్టర్ స్పెషలిస్ట్, నివాసం, దీపిక, సైటెక్, అగ్రిప్లస్, జర్నీ, ఫోకస్ వంటి ప్రత్యేక శీర్షికలతో అన్ని వర్గాల పాఠకులనూ అమితంగా ఆకట్టుకుంటోంది. పత్రికను మరింత నాణ్యతగా తీసుకొచ్చేందుకు సిటిపి మిషన్లను వినియోగిస్తోంది. ఇలా అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని వాడుకొని ప్రజాశక్తి ముందుకుపోతోంది.

ప్రజా జర్నలిజానికే ప్రతీక

పత్రిక అభిమానులు, శ్రేయోభిలాషులు ఉద్యమ బాధ్యతను ప్రత్యేక క్యాంపెయిన్లతో దాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఉన్న పరిమితులు నేరుగా చెప్పుతూనే నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవడానికి సదా కృషి చేస్తూ ప్రజాశక్తి ప్రస్థానం సాగిస్తోంది. ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీకగా వెలుగొందుతోంది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అని చాటుతోంది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఊపిరి

ఇంతలో నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటుతో ఎన్‌టిఆర్ ప్రభుత్వం కూలిపోయింది. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఉద్యమం మొదలైంది. ప్రజాశక్తి ఆ ఘట్టంలో ఒక ముఖ్య భాగస్వామి అయింది. ప్రజాస్వామ్య ఉద్యమం విజయవాడ నుంచి ప్రారంభమైన రోజునే ప్రత్యేక సంచిక విడుదల చేయడంతో ప్రతివారి చేతిలోనూ అదే కనిపించింది. అప్పట్నుంచి నెల రోజుల పాటు మోటూరు హనుమంతరావు, ప్రతిరోజూ ఇదే విషయమై సంపాదకీయాలు రాశారు. దానికితోడు కదం తొక్కించే శీర్షికలు, నాదెండ్ల మంత్రివర్గాన్ని విస్తరించినప్పుడు 'కీలుబొమ్మ మంత్రివర్గంలో తోలుబొమ్మలు' అని పెట్టిన హెడ్డింగ్ ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే ఆ నెల రోజులూ ప్రజాశక్తి ప్రజాస్వామ్య ఉద్యమాభిమానుల ఆదరణకు పాత్రమైంది. ఎన్‌టిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించిన తరుణంలో అన్నిటికన్నా ముందు ప్రజాశక్తి మార్కెట్లో విడుదలై సంచలనం సృష్టించింది. అలాగే ముఖ్యమైన పరీక్షా ఫలితాలు వంటివి కూడా పోటీ పడి విడుదల చేయడానికి కృషి జరగడంతో పత్రికను సీరియస్‌గా తీసుకోవడం పెరిగింది. పలు ప్రాంతాల్లో ఉత్సాహవంతులైన కార్యకర్తలు విలేకరులుగా వార్తలు పంపించడంతో, కవరేజీ కూడా మెరుగైంది.

సహజ వనరులు అపారం

అభివృద్ధి అంతంతమాత్రం

అర్ధాంతరంగా నిలిచిన ఆఫ్‌షోర్ ప్రాజెక్టు (ఫైల్)

- సాగునీటి పాజెక్టుల పూర్తితో అదనంగా వేలాది ఎకరాలకు సాగునీరు
- వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి
- పర్యాటకరంగ ఆదాయం పెంపునకు పుష్కల అవకాశాలు
- ఓడరేవుల అభివృద్ధితో ఆర్థికాభివృద్ధికి దోహదం

జిల్లాలో సహజ వనరులకు కొదవ లేదు. జిల్లాలో మాంగనీస్, మైకా, గ్రానైట్, ఇలిమినైట్, జిర్కాన్, మోనజైట్ తదితర విలువైన ఖనిజాలు లభ్యమవుతున్నాయి. వంశధార, నాగావళి, బహుదా, మహేంద్ర తనయా, సువర్ణముఖి, గోముఖి, వేగావతి, చంపావతి తదితర తొమ్మిది నదులు జిల్లాలో ప్రవహిస్తున్నాయి. జిల్లాలో 193 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సముద్రతీరం, విస్తారమైన ఏజెన్సీ ప్రాంతంతో వైవిధ్యమైన బౌగోళిక ప్రాంతం జిల్లా సొంతం. సహజవనరులను సద్వినియోగానికి చక్కని ప్రణాళికలు రూపొందిస్తే అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి చెందటానికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకనుగుణంగా పని చేయాల్సిన ప్రభుత్వాలు, పాలకులు సహజ వనరులను పూర్తిగా వినియోగించడంపై దృష్టి సారించకపోవడంతో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో 70 శాతానికి పైగా జనాభా వ్యవసాయరంగంపై ఆధారపడుతున్నారు. వ్యవసాయకంగా జిల్లాను అభివృద్ధి చేయాలంటే పుష్కలంగా ఉన్న సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరముంది. జిల్లాల విభజన తర్వాత 30 మండలాలతో కూడిన శ్రీకాకుళం జిల్లా 11,48,217 ఎకరాల్లో విస్తరించి ఉంది. అటవీ భూములు 1,09,132 ఎకరాల్లో ఉంది. జిల్లాలో వ్యవసాయ యోగ్యమైన భూమి 8,45,713 ఎకరాల మేర ఉంది. అందులో నికరంగా పంటలు పండుతున్న భూమి 6,06,660 ఎకరాలుగా ఉంది. మిగిలిన 2.39 లక్షల ఎకరాలు భూమి వృథాగా పడి ఉంది. జిల్లాలో 5 లక్షల ఎకరాలపైన వరి సాగవుతోంది. జిల్లాలో ఉన్న మొత్తం భూమిలో వంశధార కుడి, ఎడమ కాలువల ద్వారా 2.11 లక్షల ఎకరాలకు నీరందుతోంది. తోటపల్లి కాలువ ద్వారా జిల్లాలో 68 వేల ఎకరాలకు నీరందుతోంది. నారాయణపురం కాలువ ద్వారా 39,179 ఎకరాలకు సాగునీరు అందుతోంది. నదీ జలాలు అందుబాటులో ఉన్న వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. వంశధార నదీ జలాల్లో జిల్లా వాటా 57.5 టిఎంసిల నీటి లభ్యత ఉన్నా 17.84 టిఎంసిల నీటిని మాత్రమే ఉపయోగించుకుంటున్నాం. నాగావళి ద్వారా 16 టిఎంసిల నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నా 4.5 టిఎంసిల నీటినే వాడుకుంటున్నాం. వీటితో పాటు మహేంద్రతనయ నీటిని, మడ్డువలస రిజర్వాయర్ ద్వారా లభ్యమవుతున్న జలాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేయా లంటే రూ.1000 కోట్లు అసరమని జలవనరులశాఖ అధికారులు చెప్తున్నారు. అందులో వంశధార ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, ఆఫ్‌షోర్‌కు రూ.250 కోట్లు అవసరమని అధికారులు గుర్తించారు. తోటపల్లి ఆధునీకరణకు రూ.150 కోట్లు, నారాయణపురానికి రూ.150 కోట్లు, మడ్డువలస రెండో దశకు రూ.40 కోట్లు కేటాయిస్తే అవి పూర్తవుతాయని అధికారులు చెప్తున్నారు. ఇతర మినీ రిజర్వాయర్లకు మరో రూ.200 కోట్లు కేటాయిస్తే జిల్లా సస్యశ్యామలమవుతుందని అధికారులు భావిస్తున్నారు. వంశధార నీటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటే నేరడి బ్యారేజీని పూర్తి చే యాల్సి ఉంది. అధికారులు ఇప్పటికే ఇందుకు సంబంధించి రూ.668 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఒడిశాతో చర్చలు జరిపి సకాలంలో నిధులు కేటాయిస్తే నేరడి కల నెరవేరుతుంది.

ఐటిడిఎ ఏర్పాటుతో గిరిజన ప్రాంతాల అభివృద్ధి

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలి. జిల్లాల పునర్విభజన తర్వాత జిల్లాకు ఐటిడిఎ లేకుండా పోయింది. జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి గల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం, గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా గిరిజనులకు మేలు చేకూరనుంది. అన్ని రకాల ఉత్పత్తులకు సరియైన మద్దతుధర నిర్ణయించి జిసిసి ద్వారా కొనుగోలు చేయాలి. జిసిసిని బలోపేతం చేసి తగినంత మేర నిధులు కేటాయించాల్సి ఉంది. పంట ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడకుండా గిరిజనులకు పరపతి సౌకర్యం కల్పించాలి. ఏజెన్సీ ప్రాంతంలో లభ్యమవుతున్న చింతపండుకు మంచి గిరాకీ

ఉంది. దీంతో పాటు పైనాపిల్ పంట బాగా పండుతోంది. వీటి నిల్వ, ప్యాకింగ్ కోసం ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పడం ద్వారా గిరిజనులకు గిట్టుబాటు ధర దక్కడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి.

పర్యాటకరంగ ప్రగతికి పుష్కల వనరులు

జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయి. టెంపుల్ టూరిజం, బీచ్, ఎకో, రిజర్వాయర్ టూరిజం, జలపాతాలు, ప్రాచీన బౌద్ధ మాన్యుమెంట్స్ తదితర టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేయాల్సి ఉంది. అరసవల్లి, శాలిహుండం శ్రీకూర్మం, శ్రీముఖలింగం, కళింగపట్నం, బారువా, తేలినీలాపురం తదితర ప్రాంతాలను పర్యాటంకగా అభివృద్ధి చేయొచ్చు. వీటితో పాటు వంశధార, నాగావళి, బహుదా, మహేంద్రతనయ నదీతీర ప్రాంతాలను పర్యాటకంగా ఆకర్షనీయంగా తీర్చిదిద్దితే పర్యాటకుల సందర్శన పెరుగుతుంది. జిల్లాలో ఇప్పటివరకు 60లక్షల మంది స్వదేశీ సందర్శనలు, 577 మంది విదేశీ సందర్శకులు వస్తున్నట్లు అంచనాగా ఉంది. ఇప్పటివరకు 1850 మంది వరకు ఉపాధి కలుగుతోంది. పర్యటకరంగ అభివృద్ధికి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తే ప్రత్యక్షంగా 4వేల మందికి, పరోక్షంగా 10వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించొచ్చు.

వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు

వ్యవసాయాధిరిత పరిశ్రమలు నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉద్దానం ప్రాంతంతో పాటు ఏజెన్సీ, మైదాన ప్రాంతంలో జీడి, కొబ్బరి విస్తీర్ణం సాగుతోంది. జిల్లాలో 1.56 లక్షల ఎకరాల్లో జీడి, 36,920 ఎకరాల్లో కొబ్బరి పంట సాగవుతోంది. జిల్లాలో కొబ్బరి పరిశోధన కేంద్రం, ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసి దశాబ్దాలు గడుస్తున్నా, అమల్లోకి రాలేదు. అధిక దిగుబడినిచ్చి తపాన్లు తట్టుకునే తోటల కోసం పరిశోధనలు అత్యంత అవసరం. ఉద్దాన ప్రాంతంలో కొబ్బరి పీచు పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలున్నా, ప్రభుత్వం వైపు నుంచి ప్రోత్సాహం కరవవుతోంది. జీడి పరిశ్రమ అభివృద్ధికి బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంది.

ఓడరేవులతో ఆర్థికాభివృద్ధికి దోహదం

జిల్లాలో 193 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సముద్రతీరం ఉంది. భావనపాడు, కళింగపట్నం ఓడరేవులను అభివృద్ధి చేయడం ద్వారా మత్స్యకారులకు ప్రయోజనం కలగడంతో పాటు జిల్లా అభివృద్ధికి, ఉపాధి అవకాశాలకు పెరగడానికి దోహదపడుతుంది. ఓడరేవుల నిర్మాణం, కోల్ట్ స్టోరేజీలు నిర్మించి మత్స్యకారులకు మరిన్ని మరబోట్లను అందించగలిగితే ఆదాయం రెండు, మూడు రెట్లు పెరిగి వారి జీవితాలు మెరుగుపడే అవకాశముంది. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ప్రతిపాదిత ఫిషింగ్ హార్బన్, వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. కళింగపట్నం ఓడరేవులతో శ్రీకాకుళం రోడ్డు నుంచి ప్రత్యేక రైలు మార్గం వేయాలన్న ప్రతిపాదన ఇరవై ఏళ్ల కిందట ప్రతిపాదన వచ్చినా అమలు నోచుకోలేదు. ఓడరేవును శ్రీకాకుళం రోడ్ రైల్వే లైన్‌తో అనుసంధానిస్తే రవాణా వ్యవస్థ మెరుగుపడి, వ్యవసాయం, పరిశ్రమలకు ఊతం వస్తుంది. తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశముంది. ప్రజలు, ప్రభుత్వ ఆదాయం పెరిగి అంతిమంగా అది జిల్లా అర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

మౌలిక రంగాల అభివృద్ధికి చర్యలు

- వ్యవసాయానికి ప్రాధాన్యం
- పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం
- సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేస్తాం
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. జిల్లాలో 70శాతం మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నేపథ్యంలో ఆ రంగానికి తగినంత ప్రాధాన్యమిస్తామన్నారు. జిల్లాలో కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ పరంగా అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు నిర్మించి మత్స్యకారుల్లో వలసలను నివారిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న వంశధార, ఆఫ్‌షోర్, వంశధార-నాగావళి అనుసంధాన పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ చట్టం ద్వారా జిల్లాలో గరిష్టంగా పని దినాలు కల్పించి వలసలను నివారిస్తామన్నారు. జిల్లాలో పలు ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు, సేవలను ఆయన వివరించారు.

వ్యవ'సాయం'

జిల్లాలో సాధారణ పంటల సాగు 4,21,655 ఎకరాలుగా ఉంది. ప్రస్తుతం 2,47,783 ఎకరాల్లో రైతులు పంటలు వేశారు. ఇందులో వరి 2,25,778 ఎకరాల్లో సాగవుతోంది. పలు సాగునీటి ప్రాజెక్టుల కింద 1,64,263 ఎకరాల్లో (73 శాతం), చెరువుల కింద 20,250 ఎకరాల్లో (9 శాతం) సాగవుతోంది. బోర్‌వెల్స్ కింద 6,275 ఎకరాల్లో (3 శాతం) సాగవుతోంది. మొత్తమ్మీద సాగునీటి వనరుల ద్వారా 1,90,788 ఎకరాల మేర పంటలు సాగవుతున్నాయి. వర్షాధారంపై 34,990 ఎకరాల్లో (15 శాతం) పంటలు సాగవుతున్నాయి. ఖరీఫ్‌లో రైతులకు ఎరువులు అందించేందుకు 61,104 మెట్రిక్ టన్నులతో ప్రణాళికలు తయారు చేశారు. వాటిలో 18,354 మెట్రిక్ టన్నుల అమ్మకం కాగా 33,541 టన్నులు నిల్వలు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలో ఈ ఏడాది 9,450 మందికి పంట సాగుహక్కు పత్రాలు (సిసిఆర్‌సి) జారీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకోగా 8,688 మందికి ఇవ్వడమైంది.

ప్రతి ఎకరాకూ సాగునీరు

జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ప్రధాన వంశధార ప్రాజెక్టు ఫేజ్-2 స్టేజ్-2 దాదాపు పూర్తి కావచ్చింది. ఇప్పటివరకు 92శాతం మేర పనులు పూర్తయ్యాయి. ప్రాజెక్టుకు మరో రూ.134.12 కోట్లు కేటాయిస్తే, 2.30 లక్షల ఎకరాల ఆయుకట్టు స్థిరీకరణతో పాటు మరో 40వేల ఎకరాల కొత్త ఆయుకట్టుకు సాగునీరందనుంది. దీంతోపాటు ఉద్దానం ప్రాంతానికి తాగునీటి సౌకర్యం లభించనుంది.

పారిశ్రామిక ప్రోత్సాహం

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించి యువతకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. జిల్లాలో రూ.7,010.69 కోట్లతో 23 భారీ, అతి భారీ కొత్త పరిశ్రమల ఏర్పాటు చేసి 14,912 మందికి ఉపాధి కల్పిస్తోంది. రూ.1975.12 కోట్లతో ఎంఎస్ఎంఇ, ఇతర కంపెనీలు ఏర్పాటు చేసి 55,478 మందికి ఉపాధి అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఎపిఐఐసి) 5,286.09 ఎకరాలను సేకరించింది. ఇందులో ఇండస్ట్రియల్ పార్కులు, ఎంఎస్ఎంఇలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. ఎపిఐఐసి మరో 530.68 ఎకరాలను సేకరించి కొత్తగా ఆరుచోట్ల పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతోంది.

'ఉపాధి'తో వలసల నివారణ

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) ద్వారా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో లక్షలాది మందికి పనులు కల్పించారు. జిల్లాలో 3.79 లక్షల కుటుంబాలకు జాబ్‌కార్డులు ఉండగా, వారిలో 6.03 లక్షల మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో ఈ ఏడాది 2.27 కోట్ల పని దినాలను కల్పించాల్సి ఉండగా, ఇప్పటివరకు 1.56 కోట్ల పని దినాలను కల్పించారు. కూలీలకు వేతనాల రూపంలో రూ.395.68 కోట్లను చెల్లించగా, మెటీరియల్ కాంపొనెంట్ రూపంలో 39.08 కోట్లను చెల్లించారు. ఒక్కో కుటుంబానికి సగటున 48 రోజుల పాటు పని ఇచ్చారు. సరాసరి వేతనం రూ.253.21 చెల్లించారు. జిల్లాలో ఇప్పటివరకు 7,419 కుటుంబాలకు వంద రోజుల పని ఇచ్చారు.

పర్యాటక రంగం అభివృద్ధితో ఆదాయం

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలను వినియోగించుకునే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. టెంపుల్, బీచ్, ఎకో టూరిజం, రిజర్వాయర్ టూరిజం అభివృద్ధికి చర్యలు మొదలుపెట్టారు. అరసవల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం తదితర ప్రసిద్ధ ప్రాచీన ఆలయాలను టెంపుల్ టూరిజం కింద అభివృద్ధి చేయాలని గతంలో టిడిపి ప్రభుత్వ హయంలోనే ప్రతిపాదనలు జరిగాయి. వాటికి కార్యాచరణ రూపొందించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వజ్రపుకొత్తూరు వద్ద టూరిజం ప్రాజెక్టు అభివృద్ధితో పాటు పలాసలోని అమృత పార్కును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. హిరమండలం మండలం గొట్టాబ్యారేజీ వద్ద బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సంతబొమ్మాళి మండలం భావనపాడు, శ్రీకాకుళం మండలం ఇప్పిలి సముద్రతీర ప్రాంతాలను సందర్శనీయ స్థలాలుగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. పర్యాటక ప్రదేశాల అభివృద్ధి ప్రతిపాదనలు రూపుదాల్చితే జిల్లాకు ఆదాయం సమకూరడంతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

'పద్మావతి' ర్యాంకుల్లో ఫస్ట్... ప్లేస్‌మెంట్లలో బెస్ట్

ప్రజాశక్తి- నరసన్నపేట

స్థానిక పద్మావతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాల అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయి. 2007లో ప్రారంభమైన ఈ కాలేజీ దినాదినాభివృద్ధి చెందుతూ ఎంతో మందికి ఉన్నత చదువులు అందిస్తుంది. వేలాది మంది విద్యార్థుల భవితకు బాటలు వేస్తుంది. డిగ్రీ పూర్తి కాగానే విద్యార్థులకు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు ఈ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యాన నిర్వహించే స్కిల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ స్కిల్ సెంటర్‌లో విద్యార్థులకు మొదటి ఏడాది నుంచే సాఫ్ట్‌వేర్ రంగానికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత అవసరానికి తగ్గట్టు కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర కోర్సులను సిలబస్‌లో జోడించి వాటిపై అవగాహన కలిగిస్తున్నారు. యూనివర్సిటీ రూపొందించిన సిలబస్‌కు అదనంగా ప్రతి విద్యార్థీ కోర్సురే, ఎడెక్స్, స్వయం తదితర ఆన్‌లైన్ వేదికల ద్వారా బహుళ జాతి కంపెనీలకు అవసరమైన అనేక కోర్సులను ఈ కళాశాలలో విద్యార్థులకు పరిచయం చేస్తున్నారు. మూడేళ్లలో కనీసం పది సర్టిఫికెట్ కోర్సులు పూర్తి చేసేలా చూసి చివరి సంవత్సరంలో ఉద్యోగ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే సమయానికి వారి ప్రొఫైల్ చక్కగా ఉండేలా చూస్తున్నారు. రోజూ వివిధ ఇంగ్లీష్ పత్రికలు చదివించి విద్యార్థులల్లో ఇంగ్లీష్ బాష నైపుణ్యం పెరిగేలా కృషి చేస్తున్నారు. రెండేళ్లుగా ఈ కాలేజీనుంచి సుమారు ముప్పైకి పైగా విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. వీరిలో అధిక శాతం గ్రామీణ ప్రాంతం విద్యార్థులే కావడం విశేషం. ఇక బిఏ, బికాం విద్యార్థులకు సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షలకు నిష్ణాతులైన అధ్యాపకులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిగ్రీ పూర్తయ్యాక దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ యూనివర్సిటీల్లో చేరే విధంగా పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. ఈ కళాశాలలో ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులను విప్రో వారి సంతూర్ స్కాలర్ షిప్‌కు ఎంపిక అవుతారు. వీరికి ఏడాదికి రూ.25 వేలు ఆర్థికసాయం అందుతుంది. వారి పుస్తకాలకు, పరీక్ష ఫీజులకు, రవాణ ఖర్చులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇక పద్మావతి జూనియర్ కాలేజ్‌లో చదవడం ఒక వరంగా విద్యార్థులు భావిస్తారు. ఈ రెండేళ్లు ఐఐటి, నీట్ పరీక్షలతో పాటు అన్ని పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తారు. ఇంటర్ తర్వాత ఉన్న ఇంటిగ్రేటెడ్ కోర్సులు పరిచయం చేసి వాటి ప్రవేశ పరీక్షలకు తగిన శిక్షణ అందిస్తున్నారు. ఈ ఏడాది పద్మావతి జూనియర్ కళాశాల నుంచి సుమారు ఏడు మంది విద్యార్థులు సత్యసాయి విశ్వ విద్యాలయానికి ఎంపికయ్యారు. వీరితో పాటు రాష్ట్రంలోని ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్లు పొందారు. బాల బాలికలకు వేరుగా చక్కటి హాస్టల్ సౌకర్యం ఉండటంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ చేరుతున్నారు.

అత్యుత్తమ బోధనకు పెట్టింది పేరు

లెక్చరర్లు అద్భుతంగా బోధిస్తున్నారు. కాలేజీలో లెక్చరర్లు అంకిత భావంతో పాఠాలు చెప్తున్నారు. ప్రతి విషయంలోనూ మార్గదర్శనం చేస్తున్నారు. ఉన్నత చదువులకు, పరిశోధనలపై మాకు ఆసక్తిని కల్పించేలా వారి బోధన ఉంది.

– పెసల రాజేశ్వరి, ఇంటర్ విద్యార్థిని

అన్ని విద్యా సౌకర్యాలు ఉన్నాయి

విశాలమైన తరగతి గదులతోపాటు అధునాతన ప్రయోగశాలలు, గ్రంథాలయం, వంటి వసతులున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పూర్తి రక్షణతో కాలేజీ ఆవరణ కలిగి ఉంది. నిపుణులైన అధ్యాపకులు ఉన్నారు. పిల్లల మేలు కోసం పలు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని ప్రత్యేక శిక్షణ ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్లేస్‌మెంట్ సెల్ ఉండడం వల్ల మాకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. తగిన శిక్షణ అందిస్తున్నారు.

– సుగ్గు లిఖిత, డిగ్రీ విద్యార్థిని

ఉద్యోగావకాశాలు పెంపొందించేలా కృషి

అన్నివర్గాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెంపొందించేలా కృషి చేస్తున్నాం. ట్రైనింగ్ అండ్ ప్లేసిమెంట్ సెల్ ఆధ్వర్యాన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. కాలేజీలోని ప్రతి విద్యార్థీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి ఉత్తమ భవిష్యత్‌కు ప్రయత్నాలు చేస్తున్నాం. నాణ్యమైన బోధనతోపాటు పిల్లలకు లైఫ్‌స్కిల్స్ నేర్పుతున్నాం.

– సిహెచ్.దుర్గాప్రసాద్, డైరెక్టర్

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

SRI VENKATESWARA
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
ISO 9001:2015 Certified
(Approved by AICTE, New Delhi, Affiliated to JNTUK, Kakinada)
Office: +91 9705576693, email: principal_svcet@yahoo.com,
website: www.svcet.info

S.No	Course	Branch	Intake
1.	B. Tech	Civil Engineering	60
2.		Electrical and Electronics Engineering	30
3.		Mechanical Engineering	60
4.		Electronics and Communication Engineering	60
5.		Computer Science and Engineering	120
6.		Artificial Intelligence and Machine Learning	60
7		CSE (Artificial Intelligence and Machine Learning)	30

S.No	Course	Branch	Specialization	Intake
1.	M.Teach	Electrical and Electronics Engineering	Power Electronics	18
2.		Electrical and Electronics Engineering	Control Systems	09
3.		Mechanical Engineering	Thermal Engineering	18
4.		Electronics and Communication Engineering	VLSID	18
5.		Computer Scince and Engineering	CSE	18
6.	MBA	MBA	HR, FInance	120

Counselling Code: VETS Courses Offered B.tech, M.Tech & MBA

ప్రాచీన శ్రీకాకుళం

ప్రజాశక్తి - శ్రీకాకుళం కల్చరల్

భారతదేశ చరిత్రకు తొలి సాహిత్య ఆధారాలు నాలుగు వేదాలు. శిలాశాసనాలు స్పష్టమైన ఆధారాలు. సైన్స్ అభివృద్ధి చెందిన తర్వాత మట్టి, రాళ్లు కూడా చారిత్రక ఆధారాలుగా మారాయి. 1950 నాటికి కాలాన్ని నిర్ణయించే 'రేడియో కార్బన్' పద్ధతి వచ్చింది. ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా తూర్పు కనుమలను ఆనుకుని ఉన్న ప్రాంతం. తూర్పు కనుమల్లోని శిలలకు 'ఖోండ్ లైట్స్ అని శాస్త్రవేత్తలు నామకరణం చేశారు. ఇవి మన రాష్ట్రంలోకెల్లా పురాతనమైనవి. ఆదిమానవుల సంచారం, కొన్ని లక్షల ఏళ్ల నాటి మానవ సమూహాలు, తెగలు ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలోనూ సంచరించేవి. బృహత్ శిలాయుగం నాటి సమాధులుగా ప్రస్తుత ఆమదాలవలస మండలంలోని 'దన్నానపేట' దగ్గర కన్పిస్తున్న శిలారూపాలను తాజాగా గుర్తించింది. మానవ సమాజంలో 'తెగల వ్యవస్థ క్రీస్తుకు పూర్వం కొన్ని వేల సంవత్సరాల నాటిది. ఇటువంటి తెగల్లో ప్రస్తుతం మనం చూస్తున్న 'సవర' తెగ ఒకటి. రుగ్వేదానికి అనుబంధంగా సృష్టించిన ఐతరేయ బ్రాహ్మణాం క్రీ.పూ 1500 నాటిది. ఇది ఆంధ్రులతో పాటు సవరలను కూడా ప్రస్తావించింది. వీరిని విశ్వామిత్రుని సంతానంగా వివరించింది. రామాయణంలోని 'శబరి', సవరుల ఆడపడుచే. 'శబర' అనే మాటకు అర్థం 'సవర' అని చరిత్రకారులు నిర్ధారించారు. ఐతరేయ బ్రాహ్మణంలో సవరలతో పాటు 'పుండ్ర' తెగ పేరు ప్రస్తావించింది. మహాభారతంలో పుండ్రతో పాటు 'కళింగ పేరు కన్పిస్తుంది. వేదాల్లో 'కళింగ' ప్రస్తావన లేకపోయినా, వీరి మూలపురుషుల్లో దీర్ఘతమసుడి పేరు కన్పిస్తుంది. మహాభారత యుద్ధంలో కళింగులు, కౌరవులకు మిత్రులు. ఈ యుద్ధం క్రీ.పూ.1400-1200 మధ్య జరిగిందని పరిశోధకుల అభిప్రాయం . నేటికీ, శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి డివిజన్‌లో 'దుర్యోధన' పేరు గల వారు కనిపిస్తారు.భారతదేశ చరిత్రకు స్పష్టమైన ఆధారాలు 'మహాజన పదాలతో కన్పిస్తాయి. క్రీ.పూ.600 నాటికి దేశంలో 16 మహాజనపదాలు ఏర్పడ్డాయి. 'మహాజనపదం' అంటే మహా సామ్రాజ్యం. వీటిలో చివరికి మిగిలింది కాశీ, కోసల, మగధ, వజ్జియా, ఈ నాలుగింటి మధ్య నూరేళ్ల యుద్ధాలు జరిగాయి. చివరికి, విజేతగా నిలబడింది మగధ. మగధ సరిహద్దు రాజ్యమే కళింగ. మగధను పాలించిన మౌర్య బింబిసారుని కాలానికి (క్రీ.పూ.297), దేశమంతా వారి వారి ఆధీనంలోకి వచ్చింది. ఒక్క కళింగనే జయించలేకపోయారు. అశోకుని కాలంలో ఇది సాధ్యమైంది. కళింగ దండయాత్ర (క్రీపూ.260) చరిత్ర గతినే మార్చిన మహా విషాదకర పరిణామం. ఈ పరిణామం తరువాత అశోకుడు వేయించిన శాసనాల్లో 'జాగఢ' ఒకటి. ఇది బరంపురానికి దాదాపు 40 కి.మీ దూరంలో ఉంది. ఈ శాసనంలో 'దేవానాంప్రియుడు' (అశోకుడు) శివ ఆటవిక జాతులతో సమాధానపడుతున్నాడు' అని ప్రకటించుకున్నాడు. అంటే, ఆనాటికి కళింగ ప్రాంతాన్ని కొన్ని ఆట జాతులు పరిపాలిస్తున్నట్లు అర్థమవుతోంది.

గంగులు కర్ణాటకలోని కోలాహలపురానికి (కోలార్) చెందిన వారు. ఈ వంశానికి చెందిన వీరసింహుడనే రాజుకు ఐదుగురు కుమారులు. వారు తమ తల్లిని తీసుకుని నేరుగా మహేంద్రగిరి వెళ్లి, గోకరేశ్వరుని ప్రతిష్ఠించారు. అతడి ఆదేశం మేరకు రాజ్యం స్థాపిస్తున్నామని చెప్పుకున్నారు. వీరి తొలి రాజధాని దంతపురం. రాజ్యం విస్తరించడంతో నగరికటకాన్ని నిర్మించి రాజధానిని తరలించారు. సంస్కృతాన్ని ప్రోత్సహించారు. శ్రీముఖలింగం, శ్రీకూర్మం, అరసవిల్లి, సింహాచలం వంటి చోట్ల ఆలయాలను నిర్మించారు. ఒక దశలో గంగా-కావేరి నదుల వరకూ వీరి రాజ్యం విస్తరించింది. దాదాపు వెయ్యి సంవత్సరాలు ఈ వంశం రాజ్యపాలన చేసింది. భారతదేశ చరిత్రలో ఇంత సుదీర్ఘంగా పాలించిన రాజవంశం మరొకటి లేదు. క్రీ.పూ.1014 నాటికి రాజ్యం బాగా విస్తరించడంతో రాజధానిని నగరికటకం నుంచి కటకానికి(కటక్) మార్చారు. ప్రస్తుత ఒడిశాలో వీరు నిర్మించినవే కోణార్క్, పూరీ, భువనేశ్వర్ ఆలయాలు. ఈ వంశంలో మితవర్మ తొలిపాలకుడు కాగా, చివరివాడు నాల్గవ వీరభానుదేవుడు. గంగ వంశపాలన ముగిసిన తరువాత కపిలేంద్ర గజపతి అధికారం చేపట్టారు. గజపతుల పాలన క్రీశ.1439 నుంచి 1538 వరకూ సాగింది. ఈ వంశానికి చెందిన ప్రతాపరుద్రుని కాలంలోనే శ్రీకృష్ణదేవరాయలు శ్రీకాకుళం జిల్లా మీదుగా కటక్‌పై మూడు సార్లు దండయాత్రలు చేశాడు. ప్రతాపరుద్రుని మరణం తరువాత, అతని మంత్రి గోవిందవిద్యాధరుడు కొన్నాళ్లు పాలించాడు. 1572 నాటికి గోల్కొండ నవాబుల పాలన మొదలైంది.

శిరసెత్తిన శ్రీకాకుళం

మాఠర, గంగ వంశాలు స్థానికమైనవి కాకున్నా ప్రస్తుత శ్రీకాకుళం మట్టిపై స్థిరపడి గంగా-కావేరి నదుల మధ్య ప్రాంతాల్లో తమ శక్తి యుక్తులను ప్రదర్శించడం, శ్రీకాకుళం చరిత్ర, సంస్కృతిలో ఒక గర్వకారణమైన పరిణామం. క్రీశ.350 నాటికే పిఠాపురం నుంచి దక్షిణ కళింగను పాలిస్తున్న వాశిష్ఠీపుత్ర శక్తివర్మ మనుమడు రెండో శక్తివర్మ సింహపురం కేంద్రంగా రాజ్యాన్ని స్థాపించాడు. ఇతని (కటక్) వారసులు క్రీ.శ.440 వరకూ పాలించారు. నేటి శ్రీలంక, సింగపూర్, మలేషియా, థాయ్‌లాండ్ దేశాలతో సంబంధ, బాంధవ్యాలు ఏర్పాటు చేసుకున్నారు. సింహపురం-సింహాళం (శ్రీలంక), సింగుపురం - సింగపూర్ పేర్ల మధ్య సామీప్యాన్ని గమనించవచ్చు. వీరి పాలన అంతరించిన తరువాత ఈ ప్రాంతంపై విష్ణుకుండినులు దాడులు జరిపారు. ఈ నేపథ్యంలోనే క్రీ.శ.496లో గంగ వంశరాజ్యం ఏర్పడింది.

సిక్కోలు పునాది చికాకోల్

గోల్కొండ నవాబు కులీకుతుబ్ షా కాలంలో పాలనా కేంద్రీకరణలో 'సుబా'లు లేదా 'పరగణా'లు ఏర్పడ్డాయి. వాటిలో 'చికా కోల్' ఒకటి. చికాకోల్ పాలకుడిని 'ఫౌజ్‌ధార్' అనే వారు. నవాబు నియమించిన తొలి ఫౌజ్ ధార్ షేర్ మహ్మద్ ఖాన్ (1562-1684). అతని పేరుతో నిర్మించిందే షేర్ మహ్మద్ పురం. ఫౌజుదారుల్లో చివరివాడు అన్వరుద్దీన్ ఖాన్(1925-40). షేర్ మహ్మద్ ఖాన్ సైన్యంలో పని చేసిన వారిలో ఇద్దరినీ, గ్రామాల గుత్త దారులగా ఖాన్ నియమించి, వారికి కొన్ని గ్రామాలను కేటాయించారు. వారే విజయనగరం, బొబ్బిలి జమిందార్లుగా ఎది గారు. షేర్ మహ్మద్ కాలంలోనే శ్రీకాకుళంలో జామియా మసీదు, మరో 364 మసీదుల నిర్మాణం జరిగాయి. గోల్కొండ నవాబుగా సలాబత్ జంగ్ ఉన్నప్పుడు, 1753లో ఫ్రెంచి సేనాని బుసీతో ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం చికాకోల్ ఫ్రెంచివారి పరమై 1759లో ఫౌజ్‌దార్ల పాలన అంతమైంది. విజయనగరం, బొబ్బిలి ప్రధాన జమిందారీలు కాగా, చిన్న జమిందారీలతో వార శత్రువులై రెండు శిబిరాలను నడిపారు. ఫ్రెంచ్, ఇంగ్లీష్ వారికి వాడుకోబోయి, చివరకు వారి చేతిలోనే కీలుబొమ్మలయ్యారు. 1766లో బ్రిటిష్ వారి తూర్పు ఇండియా కంపెనీ పాలన ప్రారంభమైంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయులు పోరాడితే 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. 1936లో ఒడిశా ఏర్పడిన తరువాత, 1950లో శ్రీకాకుళం జిల్లా ఏర్పడింది. ముస్లిం ప్రభావం గల 'చికాకోల్'ను 1947 తరువాత శ్రీకాకుళంగా మార్చారు. భారతదేశాన్ని గణతంత్ర రాజ్యంగా ప్రకటించిన సంవత్సరమే శ్రీకాకుళం జిల్లా ఏర్పాటు ఖరారు కాగా, ఆ ఏడాది ఆగస్టు 15న ప్రత్యేకంగా జిల్లాగా ప్రకటన వెలువడింది. 'చికాకోల్'ను గ్రామీణులు సరిగ్గా పలకలేక 'చిక్కోల్' అనేవారు. శ్రీకాకుళమైన తరువాత 'చిక్కోలు' 'సిక్కోలు' అయింది.

కటక్ నుంచి పిఠాపురం వరకు

ప్రసుత కటక్ (ఒడిశా) నుంచి పిఠాపురం (ఆంధ్రప్రదేశ్) వరకూ విస్తరించిన ప్రాంతాన్నే 'కళింగ'గా చరిత్రకారులు నిర్ధారించారు. జాగడ శాసనం తరువాత, కళింగ చరిత్రకు రెండో శాసనాధారం ఖారవేలుని ఖండగిరి-ఉదయగిరి శాసనం (హాతిగుంప). మగధ పాలకులైన మౌర్యులను ధిక్కరించి ఖారవేలుడు స్వతంత్ర కళింగ రాజ్యాన్ని ప్రకటించుకున్నాడు. 'ఛేది' వంశానికి చెందిన ఇతడు క్రీ.పూ.183లో తన 24వ ఏట పట్టాభిషిక్తుడయ్యాడు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా వరకు ఇతని ఆధీనంలోకి వచ్చింది. అశోకుని కాలంలో బౌద్ధ మతం వ్యాపించగా, ఖారవేలుని కాలంలో జైన మతం అభివృద్ధి చెందింది. శ్రీకాకుళం జిల్లాలోని దంతపురం, శాలిహుండం, జగతిమెట్ట, కళింగపట్నం అశోకుని కాలంలో వెలసిన బౌద్ధ కేంద్రాలు. ఖారవేలుని కాలంలో జైనమతం వ్యాపించిందని చెప్పడానికి సంగమయ్యకొండ, ముఖలింగం, విష్ణుకొండ వంటి చోట్ల ఆధారాలు కన్పిస్తాయి. ఖారవేలుడి తరువాత దాదాపు నాలుగు శతాబ్దాల కళింగ చరిత్రకు బలమైన ఆధారాలు వెలుగుచూడలేదు. అయితే క్రీ.శ. 1-3 శతాబ్దాల మధ్య శాతవాహనుల ఆధీనంలో ప్రస్తుత శ్రీకాకుళం జిల్లా ఉందనడానికి కొన్ని ఆధారాలు ఉన్నాయి. క్రీ.శ.340లో సముద్రగుప్తుని దండయాత్ర ఈ ప్రాంతం వరకూ జరిగింది. దీనికి రుజువుగా అలహాబాద్‌లో ఆయన వేసిన ఒక స్తంభ శాసనం కనిపిస్తోంది. ఈ శాసనంలో అతడు జయించిన రాజ్యాల జాబితాలో 'గిరి కొత్తూరు'ను మహేంద్రగిరి ప్రాంతంగా, 'ఎరండపల్లిని ఆమదాలవలస ప్రాంతంగా చరిత్రకారులు నిర్ధారించారు. జయించిన రాజ్యాలను, ఓడిపోయిన రాజులకే ఇచ్చి, సముద్రగుప్తుడు మగధకు వెళ్లిపోయాడు. ఈ పరిణామం వల్ల ప్రస్తుత శ్రీకాకుళం జిల్లాలోని మైదాన ప్రాంతాల రాజులు బలహీనులని తెలుస్తోంది. చిన్న చిన్న రాజుల మధ్య ఐక్యత లేదని కూడా అర్థమవుతోంది. ఈ దుస్థితిని మరోసారి గుర్తుచేశాయి. రెండు వలస రాజవంశాలు, ఒకటి-పిఠాపురం (పిష్టపుర) రాజ్యానికి చెందిన 'మాఠర' వంశం. రెండోది, కర్నాటక నుంచి వచ్చిన గంగ వంశం, మాఠరులు సింహపురాని, గంగులు దంతపురాన్ని ఆక్రమించి రాజ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. శ్రీకాకుళానికి దగ్గరలో ఉన్న సింగమే సింహపురం. దంతపురమంటే, సరుబుజ్జిలి - హిరమండలం రోడ్డు పక్కన ప్రస్తుతం కన్పించే దాదాపు 400 ఎకరాల పాటిదిబ్బ.

- కొత్త ప్రభుత్వానికి పాత సవాళ్లు
- పోర్టు నిర్మాణంపై ప్రభుత్వం వ్యూహాత్మక మౌనం
- తెర పైకి ఎయిర్‌పోర్టు నిర్మాణం

'మూలపేట' ముడులు వీడేనా?

ప్రజాశక్తి- నౌపడ

మండలంలోని మూలపేట పోర్టుతో జిల్లా రూపురేఖలే మారిపోతాయని, మూలపేట అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచిపోతుందని గత ప్రభుత్వం సంతబొమ్మాళి మండలం మూలపేట తీరం వద్ద పోర్టు నిర్మాణానికి పునాది రాయివేసింది. మొదటి దశలో 1010 పది ఎకరాల్లో రూ.4,362 కోట్లతో పోర్టు నిర్మించేందేకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఇందుకోసం ప్రభుత్వం ఉప్పు భూములు 235, అటవీ భూమి 3, రెవెన్యూ భూమి 267, జిరాయితీ 320, ఇతరత్రా భూములు 185 ఎకరాలను అధికారుల సేకరించారు. సముద్రంలో బ్రేక్ వాటర్ నిర్మాణం పనులు మొదలుకొని, ఎర్త్ లెవెలింగ్, కాంక్రీట్, సివిల్, అడ్మినిస్ట్రేషన్ భవనాలు, రహదారులు, భారీ యంత్రాలు క్రేన్ల సహాయంతో పైలింగ్ వర్క్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటివరకు నార్త్ బ్రేక్ వాటర్ పనులు 1900 మీటర్లు, సౌత్ బ్రేక్ వాటర్ పనులు 1100 మీటర్లు వరకు నిర్మించారు. దీనికి రెండింతలు పనులు చేపట్టాల్సి ఉంది. మొదటి దశలో రెండు బెర్తులను సిద్ధం చేసి పోర్టు కార్యకలాపాలను నిర్వహించాలని అప్పటి ప్రభుత్వం ఆలోచన చేసింది. ఇంతలోనే రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పోర్టు నిర్మాణంపై కొంత సందిగ్ధత నెలకొంది.

594 మందికి పిడిఎఫ్‌లుగా గుర్తింపు

గత వైసిపి ప్రభుత్వంలో పోర్టు నిర్మాణ ప్రాంతాలు మూలపేట, విష్ణుచక్రం గ్రామాల్లో మొత్తం 594 మందికి పిడిఎఫ్‌లుగా గుర్తించా రు. వీటిలో దాదాపు 95 శాతం వరకు చెల్లింపులు జరిగాయి. అయితే అధికారులు హడావిడిగా రికార్డులు నమోదు చేయడంతో 15 మందికి ఇప్పటికీ పిడిఎఫ్‌లు అందలేదు. మరో 18 మందికి వలసలు, మరికొందరికి రికార్డు ప్రకారం వయస్సు తక్కువై పిడిఎఫ్ ప్యాకేజీ అందలేదు. వ్యవసాయ భూములకు ఎకరాకు రూ.25 లక్షలు చొప్పున అందజేసి 320 ఎకరాల వరకు సేకరించారు. దీనిలో 30 మందికి పైగా భూముల ఇవ్వకపోవడం తో బలవంతంగా తీసుకొని వారి అకౌంట్లకు జమ చేస్తామని అధికారులు చెప్పారు. దానిపై కూడా వారికి అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. ఇందులో కొంత మందికి నష్టపరిహారం అందించేందుకు అవార్డులు సిద్ధమైనా అకౌంట్‌లో డబ్బులు జమ కాలేదు. పశువుల శాలలకు రూ.25,000 నష్ట పరిహారం ఇంకా అందలేదు.

మూలపేట సముద్ర తీరంలో చేపడుతున్న పోర్టు నిర్మాణ పనులు

అయోమయంలో నిర్వాసితులు

గతంలో ఒక్కో పిడిఎఫ్ కుటుంబానికి చెల్లించిన రూ.10 లక్షలలోనే పశువులశాల పరిహారం ఉందని అధికారులు చెప్పడంతో నిర్వాసితులు అయోమయానికి గురవుతున్నారు. ఉద్యాన పంటలైన ఒక్కో జీడి, మామిడి చెట్లకు రూ.5 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కొంత మందికి మాత్రమే రూ.2,150 చెల్లించారు. ఆరండార్ కాలనీ సిద్ధం చేసి రెండు గ్రామాలు ఖాళీ చేయించాలని ప్రభుత్వం సిద్ధమవుతోంది. వారి ప్రస్తుత ఇళ్ల నిర్మాణం బట్టి నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా, ఇళ్ల విలువ కట్టే విషయంలో పలువురు నిర్వాసితులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు గట్టిగా స్పందించిన సందర్భం లేదు. అధికారంలోకి వస్తే మెరుగైన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం దీనిపై స్పందించడం లేదు. మూలపేట ప్రాంతంలో త్వరలోనే పర్యటిస్తానని చెప్పిన మంత్రి ఇప్పటికీ అటు వైపే రావడం లేదు. దీంతో తమ సమస్యలు ఎలా చెప్పుకోవాలో ఏవిధంగా ముందుకెళ్లాలో అర్థం కావడం లేదని పలువురు నిర్వాసితులు చెప్తున్నారు. అధికారులను అడిగితే ప్రభుత్వ నిర్ణయంపై నెపం పెడుతున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ కావాలని నిర్వాసితులు కోరుతున్నారు.

మండలంలోని మూలపేట పోర్టుతో జిల్లా రూపురేఖలే మారిపోతాయని, మూలపేట అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచిపోతుందని గత ప్రభుత్వం సంతబొమ్మాళి మండలం మూలపేట తీరం వద్ద పోర్టు నిర్మాణానికి పునాది రాయివేసింది. ఎపి తీర ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా ఎపి మారిటైమ్ బోర్డు ఆధ్వర్యాన 2023 ఏప్రిల్ 19న అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.

భూసేకరణపై స్పష్టత కరువు

జిల్లాలోని తీర ప్రాంతం అభివద్ధికి ప్రస్తుత కూటమి ప్రభుత్వం మూలపేట పోర్టు సమీపంలో మినీ ఎయిర్‌పోస్టు నిర్మిస్తామని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంది. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యవహరిస్తుండడంతో ఆ ప్రతిపాదనకు సులభంగా ఆమోదం లభిస్తుంది. దీనికై భూసేకరణ ప్రభుత్వం చేయాల్సి ఉంది. ఉప్పు భూములు, తంపర భూములు పుష్కలంగా ఉండడంతో వాటినే వినియోగించుకుంటారా? లేదంటే మరో ప్రాంతాన్ని ఎంచుకుంటారా? అనే చర్చలు ఈ ప్రాంతంలో అప్పుడే మొదలయ్యాయి. అంతేకాకుండా దశలవారీగా మూలపేట పోర్టు వరకు కోస్టల్ కారిడార్‌ను పొడిగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీంతోపాటు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కసరత్తు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటన్నిటిపై స్పష్టత రావాలంటే ప్రభుత్వం నిర్ణయాలను జాప్యం చేయకుండా అమలు చేయాలి.

హామీలు నెరవేరుస్తారా?

గత ప్రభుత్వం భూసేకరణ సమయంలో టిడిపికి చెందిన పలువురు రైతులు నిర్వాసితులు భూసేకరణను పూర్తిగా వ్యతిరేకించారు. అంతేకాదు అప్పటి ప్రభుత్వం అందజేసే పరిహారం తీసుకునేందుకు అంగీకరించలేదు. గత ప్రభుత్వం అనుకున్న పనులు అనుకున్నట్టే నిర్వహిచినా పోర్టు నిర్వాసితులకు మాత్రం పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయలేకపోయింది. పోర్టు నిర్మాణ ప్రాంతంలో 30 మంది రైతులకు పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ భూ సేకరణలో ఐదారుగురు రైతులకు, ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో 70 శాతం మందికి మాత్రమే పరిహారం చెల్లింపులు జరిగాయి. పోర్టు ప్రాంతం నుంచి దండుగోపాలపురం వరకు రైల్వేలైన్ నిర్మాణం చేసి మెయిన్ లైన్‌కు కనెక్టివిటీ చేసేందుకు భూ సేకరణ చేయాల్సి ఉంది. దీని కోసం అప్పటి ప్రభుత్వంలో అధికారులు ఆయా భూముల రైతులతో గ్రామసభలు నిర్వహించి ఒప్పించే ప్రయత్నం చేశారు.

నిర్వాసితులకు హామీలు ఇచ్చిన కలెక్టర్లు, అధికారులు కూడా బదిలీపై వెళ్లిపోయారు. అయితే ఇదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిర్వాసితులకు మెరుగైన పరిహారం అందించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని ఎన్నికల హామీఇచ్చారు. ఈ దశలో తమ పార్టీ అధికార చేపట్టడంతో ఇంకా పరిహారం అందవలసిన, రైతులు నిర్వాసితులు పరిహార నగదును భారీ స్థాయిలో ఆశిస్తున్నారు. వ్యవసాయ భూమికి రూ.40 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారు. పిడిఎఫ్ ప్యాకేజీ పెంచాలని కోరుతున్నారు. అంతేకాకుండా పోర్టు అప్రోచ్ రోడ్డు, రైల్వే మార్గాల్లో భూసేకరణకు రైతుల నుంచి భారీగా డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. నివాసం ఉంటున్న ఇల్లు రీవాల్యుయేషన్ చేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణం ప్రాంతం ఉప్పునీరు పడుతోందని దాన్ని వేరొక ప్రాంతానికి తరలించాలని ప్రస్తుత టిడిపి అనుకూల నిర్వాసితుల నుంచి డిమాండ్లు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వానికి పాత సవాళ్లు ఎదురవుతున్నాయి.

పారిశ్రామిక ప్రగతి వెనుకబాటేనా..?

ఒకవైపు 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' పేరిట స్వాతంత్ర్య వజ్రోత్సవాన్ని నిర్వహించుకున్నా, శ్రీకాకుళం జిల్లా వెనక్కి నెట్టబడుతూనే ఉంది. వనరులన్నీ ఉన్నా, అవి ఉన్నాయని పాలకులే పదేపదే చెప్తున్నా, వాటిని సద్వినియోగించి జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడంలో సంకల్ప శుద్ధి కొరవడుతోంది.

రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క ప్రాజెక్టు లేదా, విద్యా సంస్థ పెట్టడానికి ఈ జిల్లా నోచుకోలేదు. పోనీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామన్న హామీ అయినా వచ్చిందని జిల్లా ప్రజలు కొండంత ఆశగా అందులో భాగమై దక్కుతుందని భావించారు. గడిచిన 8ఏళ్లలో మూడు సంవత్సరాల పాటు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున రూ.150 కోట్లు ముష్టి వేసింది. కేంద్ర ప్రభుత్వం బుందేల్‌ఖండ్ ప్యాకేజీ రూ.2400 కోట్లు ఇచ్చింది. ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఇచ్చేదిలేదని కేంద్ర ప్రభుత్వం మొండిగా నిరాకరించడంతో రాష్ట్ర ప్రజలు హతాశులయ్యారు. పాలక వైసిపి, ప్రతిపక్ష టిడిపి రాష్ట్రానికి దగా చేస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై మెతకవైఖరే ఈదుస్థితికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో జిల్లా అన్ని రంగాల్లోనూ నిర్లక్ష్యానికి గురవుతోంది. అందులో పారిశ్రామికరంగం మరింత కృశించిపోతోంది.

జిల్లా జిడిపిలో పారిశ్రామికరంగం వాటా 20.62శాతంగా ఉంది. వ్యవసాయం 24.32 శాతం, సేవారంగం 55.02 శాతం కన్నా అట్టడుగున పరిశ్రమల వాటా ఉంది. కోవిడ్-19 వచ్చిన తరువాత పారిశ్రామికోత్పత్తి మరింత తగ్గిపోయింది. ఉన్న పరిశ్రమలే ఉత్పత్తులు తగ్గించడం, ఉపాధిని తగ్గించడంతో పాటు కొత్తగా ఔత్సాహికులెవరూ పరిశ్రమల స్థాపనకు చొరవ చూపలేదు. దీంతో ఉపాధి కల్పన మరింత అడుగంటిపోయింది. జిల్లాలో మొత్తం 5893 పారిశ్రామిక యూనిట్లు ఉన్నాయి. వాటిలో 31 మాత్రమే భారీ పరిశ్రమలు. వాటిలో రూ.5821.62 కోట్లు పెట్టుబడితో 19,348 మందికి ఉపాధి దక్కుతోంది. మిగతా 5862 యూనిట్లు రూ.920 కోట్ల పెట్టుబడితో 44327 మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఇవన్నీ ఎంఎస్‌ఎంఇ (మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజస్) పరిధిలో ఉన్నాయి. అంటే భారీ పెట్టుబడితో పెట్టిన పరిశ్రమల కన్నా ఈ ఎంఎస్‌ఎంఇలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉపాధిని కల్పిస్తున్నాయని అర్థమవుతోంది. భారీ పరిశ్రమలుగా ఉన్న ఫార్మా, బెవరైజేస్, పిస్టన్స్, తదితర పరిశ్రమలు కోవిడ్ సాకుతో ఉత్పత్తులను తగ్గించి, ఉపాధికి కోతలు పెట్టాయి. కార్మికుల తొలగింపు, పని దినాల తగ్గింపు, వేతనాల్లో కోత విధించడం వంటి చర్యలతో కార్మికుల ఆదాయాలు దారుణంగా తగ్గిపోయాయి. ఒక్క పక్క కోవిడ్-19 లాక్‌డౌన్ కాలంలో శ్రీకాకుళం జిల్లాకు 'రివర్స్ వలసలు' పెద్ద ఎత్తున జరిగి, వేలాది మంది ముంబాయి, హైదరాబాద్, సూరత్, చెన్నైల నుంచి వలస కార్మికులు తిరిగి రావడంతో ఉపాధికి పోటీ పెరిగిపోయింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (సులభతర వాణిజ్యం) పేరుతో సత్వర అనుమతులు, పరిశ్రమలు పెట్టే వారికి రాయితీలు ఇచ్చింది. కాని జిల్లాలో కొత్తగా పరిశ్రమలు చెప్పుకోదగట్లు రాలేదు. జిల్లా పారిశ్రామికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు తక్కువ పెట్టుబడి అవసరమయ్యే ఎంఎస్‌ఎంఇలే కీలకం అని ఈ వ్యాసం మొదట్లోనే గమనించాం. వ్యవసాయ అనుసంధాన పరిశ్రమలను మరింతగా ప్రోత్సహించడం అవసరం. దానికి తగిన శిక్షణ, నైపుణ్యాలు ప్రభుత్వాలు నిరుద్యోగ, ఔత్సాహిక యువతలో కల్పించడం ప్రథమ కర్తవ్యంగా ఉండాలి. దీనితో సరిపెట్టకుండా ఆ ఉత్పత్తుల మార్కెటింగ్, ప్రమోషన్, గిట్టుబాటు వంటి అంశాలకు ప్రభుత్వం తోడ్పాటు ఉండాలి. యజమానులతో పాటు, కార్మికుల హక్కులకు రక్షణ కల్పించే చర్యలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం కొరవడే ముందు కొనుగోలుశక్తి పెరిగితేనే పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెటింగ్ ఉంటుందన్న వాస్తవం గుర్తెరగాలి. మార్కెట్‌లో అడుగు వేయలేకపో తున్నారన్నది వాస్తవం. ఆ నమ్మకం కల్పించాల్సింది ప్రభుత్వం. భారీ పరిశ్రమలు జిల్లాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో ఏర్పడాలి. అందుకు జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయంతో సాగాలి. ఈ దశలో ఎంఎస్ ఎంఇలపైనే దృష్టి సారించాడం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం ప్రథమ ప్రాధాన్యంగా ఉండాలి. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ఈ జిల్లాలో గొప్ప వనరులున్నాయని, పారిశ్రామికాభివృద్ధికి అవకాశం ఉందని చెప్తున్నారు. ఆ మాటలు ఆచరణలోకి వస్తేనే జిల్లా పారిశ్రామిక మరో చిత్రం మారుతుంది.

- కె.శ్రీనివాసు,
సిఐటియు సీనియర్ నాయకులు

సారవకోట.. చక్కిలాలు

ప్రజాశక్తి - సారవకోట

ఆంధ్రాలోనే కాదు... ఇతర రాష్ట్రాలు, దేశాలలో ప్రఖ్యాతి గాంచిన సారవకోట చక్కిలాలు(చుప్పులు)కు సుమారు 40 ఏళ్ళ చరిత్ర ఉంది. నోరూరించే చుప్పులు ఇటీవల విదేశాలకు సైతం ఎగుమతి చేస్తున్నారు. అయితే నూనె ధరలు, నూకలు, కూలీల ఖర్చు పెరగడంతో పెట్టుబడులు లేక అనేక కుటుంబాలు చుప్పులు తయారీకి దూరమవుతున్నాయి. బ్యాంక్ నుంచి రుణాలు గానీ, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం గానీ అందకపోవడంతో వారి జీవనం అంతంతమాత్రమే. 1960లో జలుమూరు మండలం నుంచి సారవకోట మండలానికి వలస వచ్చిన తంగుడు, సలక భక్తులు వంశీయులు బతుకు తెరువుకోసం చుప్పులు తయారీని ప్రారంభించారు. ఆనాటి ఉంచి సారవకోట చుప్పుల తయారు కుటీర పరిశ్రమ ఇంటింటా వెలిసింది. తంగుడు వంశీయులు చుప్పుల తయారీలో తమకు తెలిసిన మెళకువలను గ్రామంలోని మరికొన్ని వైశ్య కుటుంబాలకు నేర్పించారు. సారవకోటకు ఈ చుప్పులే ప్రత్యేక గుర్తింపుతెచ్చాయి. ఇది సారవకోటను చుప్పులకోటగా మార్చింది.

కాలానుగుణంగా వ్యాపారాభివృద్ధి జరగడం, ఇతర రాష్ట్రాల నుంచి సారవకోట చుప్పులకు గిరాకీ ఏర్పడింది. నాణ్యత, మంచి రుచి కలిగి ఉండటంతో ఈ ఘనత - దక్కిందని తయారుదారులు చెబుతున్నారు. చుప్పుల తయారీలో పలు జాగ్రత్తలు అనివార్యం. వీటి తయారీలో ఏ మాత్రం అశ్రద్ధ వహించినా నాణ్యత, రుచి దెబ్బతినే ప్రమాద ముంది. వీటి తయారీలో సాంబమసూరి, సిఆర్ రకం బియ్యాన్నే వినియోగించాల్సి ఉంటుందని, ఇతర నాసిరకాల బియ్యంతో చేస్తే చుప్పుల నాణ్యత తగ్గి గట్టిదనం వస్తుందని వ్యాపారస్తులు, సకలభక్తులు శ్రీను, దాలయ్య చెప్తున్నారు. దీంతోపాటు దేశవాళీ నువ్వులను వాడుతారు. నువ్వులు కొనేటప్పుడు మోసపోతే తయారు చేసిన చుప్పులు పారేయడం తప్ప వ్యాపారానికి ఏ మాత్రమూ పనికిరావు. చుప్పుల తయారీలో మహిళల శ్రమ కీలకమైం ది. తొలుత బియ్యాన్ని కడిగి ఆరబెడతారు. ఆరిన బియ్యాన్ని మెత్తని పిండిగా తయారు చేస్తారు. ఒకప్పుడు ఇళ్ల వద్దనే బియ్యాన్ని దంచి పిండిచేసేవారు. ప్రస్తుతం మిల్లులు రావడంతో దీనిపై ఆధారపడుతున్నారు. ఇంకొక్క విషయ మేమిటంటే... శ్రీకాకుళం నుంచి పాతపట్నం, పర్లాకిమిడి వరకు వివిధ వాహనాలు ప్రయాణాల్లో ప్రయాణిస్తూ నిద్రపోతే సారవకోటలో మెళుకువ వస్తుంది. ఎందుకంటే చుప్పుల వాసన. అంతగా చుప్పులకు ప్రసిద్ధి చెందింది సారవకోట.

తీరం.. కార్పొరేట్ పరాధీనం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జిల్లాలో 193 కిలోమీటర్ల మేర సముద్రతీరం ఉంది. 11 తీర ప్రాంత మండలాల పరిధిలో 104 గ్రామాలున్నాయి. జిల్లాలో 1,46,192 మంది జనాభా, 46,580 కుటుంబాలు ఉన్నాయి. దాదాపు మూడు దశాబ్దాల కిందట వరకు ఇందులో 80శాతం కుటుంబాలు చేపలవేటపై బతకగా మిగిలిన 20శాతం కుటుంబాలు వ్యవసాయం, ఇతర వృత్తులు, కూలి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం మత్స్యకారుల జీవన స్థితిగతులన్నీ తారుమారయ్యాయి. ఇందులో చేపలవేటకు వెళ్తున వారి సంఖ్య 13 నుంచి 15 వేలు మాత్రమే. చేపలవేట సరిగ్గా సాగక వేలాది మంది మత్స్యకారులు గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, గోవా, కేరళ రాష్ట్రాలకు వలస వెళు_న్నారు. అక్కడ బోటు యజమానుల వద్ద కూలీలుగా పని చేస్తున్నారు. గుజరాత్‌లోని ఒక్క వీరావళి ప్రాంతంలోనే జిల్లాకు చెందిన మత్స్యకారులు సుమారు 3వేల మంది ఉన్నారు.

జిల్లాలోని తీర ప్రాంతంలో చేపలు దొరక్కపోవడంతో వేలాది మంది మత్స్యకారులు ఏకంగా చేపలవేట మానుకుని ఇతర వృత్తుల్లోకి వెళ్లిపోయారు. రోడ్డు వెంబడి టోపీలు, ఊయలలు అమ్ముకుని బతుకుతున్నారు. మరికొందరు పెయింటింగ్ పనులు చేస్తున్నారు. కొంతమంది గ్రామాల్లోనే ఉంటూ ఆటోలు, ప్రయివేట్ వాహనాలకు డ్రైవర్లుగా వెళ్తున్నారు. ఇలా వేలాది మంది మత్స్యకారులు చేపల వేటకు దూరమవుతున్నారు

కోల్డ్ స్టోరేజీకి దిక్కులేని వైనం

గ్రామాల్లో కాస్తాకూస్తో చేపల వేటకు వెళ్తున్న వారికీ ప్రభుత్వం కనీస సదుపాయాలు కల్పించడం లేదు. జిల్లాలో ఒక్క కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కూడా కల్పించలేదు. జెట్టీలు, హార్బర్లు నిర్మిస్తామంటూ ప్రభుత్వం మాటలు చెప్తోంది తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో రూ.332.09 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని ప్రభుత్వం ప్రకటించినా భూసేకరణకు ప్రభుత్వం నేటికీ అనుమతులు జారీ చేయలేదు. మరోవైపు మత్స్యకారులను వేటకు దూరంచేసే భావనపాడు పోర్టుకు మాత్రం ఆదరాబాదరాగా భూములను సేకరిస్తోంది. రైతులకు తెలియకుండానే వారి భూములను సర్వేచేసి నోటిఫికేషన్ వెలువరించింది. తమ బతుకు పోతుందని మత్స్యకారులు వ్యతిరేకిస్తున్నా, ప్రభుత్వం ముందుకే వెళ్తోంది. మరోవైపు అత్యంత ప్రమాదకరమైన కొవ్వాడ అణు విద్యుత్ పార్కును తీర ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో వేలాది మంది మత్స్యకారుల ఉపాధి దెబ్బతిననుంది. ట్రాన్స్‌వరల్డ్ గార్నెట్ కంపెనీ, ట్రైమెక్స్ కంపెనీలకు గతంలో తీర ప్రాంతంలో ఇసుక తవ్వకాలకు అనుమతులిచ్చి గార మండలంలోని పలు మత్స్యకార గ్రామాల ప్రజలకు చేపల వేటను దూరం చేసింది.

చేపల వేటను నిరుత్సాహ పరిచేలా నిర్ణయాలు

మత్స్యకారులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి కోత పెడుతున్నాయి. గతంలో ఫిషరీస్ డవలప్‌మెంట్ స్కీం ద్వారా ప్రభుత్వం 75శాతం రాయితీ ఇవ్వగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు దానిని 40 శాతానికి కుదించింది. గత రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళలకు 60 శాతం, ఇతరులకు 40 శాతం మాత్రమే సబ్సిడీ అందిస్తోంది. ఆ పథకం కూడా మత్స్యకారులకు ఎందుకూ ఉపయోగపడటం లేదు. గతంలో వల యూనిట్ ఖరీద్ రూ.2లక్షలు ఉండగా ప్రభుత్వం అందులో 1.50 లక్షలు చెల్లించేది. మిగిలిన 50వేలు మత్స్యకారులు భరించేవారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత యూనిట్ ధరను రూ.ఐదు లక్షలు చేసింది. ఇందులో లబ్ధిదారుని వాటాగా మత్స్యకారులు రూ.3లక్షలు చెల్లించాల్సి రావడంతో ఎవరూ ముందుకు రావడంలేదు. గతంలో బ్లూ రివెల్యూషన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, లబ్ధిదారుడు 20శాతం చెల్లించేలా మత్స్యకారులకు అమలు చేసిన పథకాన్ని ఆపేశాయి.



జిల్లా సమగ్రాభివృద్ధికి సమరశీల పోరాటాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు

జిల్లాలోని వంశధార, నాగావళి, మహేంద్రతనయ నదీ జలాలతో పాటు వాగులు, గెడ్డలపై నిర్మించిన మినీ రిజర్వాయర్లు పుష్కలంగా ఉన్నాయి. వంశధార నది నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణం చేసి రిజర్వాయర్‌కి నీరు ఇవ్వగలిగితే జిల్లాలో రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇవ్వవచ్చు. తద్వారా జిల్లాలో పంటలు పండడం ద్వారా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వచ్చి స్థానికులకు ఉపాధి లభిస్తుంది. ప్రజల ఆదాయం పెరిగి కొనుగోలు శక్తి పెరుగుతుంది. మరిన్ని చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు దోహదపడుతుంది. తద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు కలిగి వలసలు నివారించవచ్చు. కార్పొరేట్ సంస్థలు వస్తే సహజ సంపదని కొల్లగొడతాయి. కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుంది. చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు మూతపడతాయి. వ్యవసాయ ఆధార పరిశ్రమలు రావడం ద్వారా ఒకవైపు వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరతో పాటు మరోవైపు ఉపాధి అవకాశాలు స్థానికంగా దొరుకుతాయి. నదీ జలాలు ఉపయోగించుకోవడం ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుంది. కానీ, మన పాలకులు నదీ జలాలు వినియోగించడంలో పూర్తిగా విఫలమయ్యారు. వంశధార నిర్మించి 50 ఏళ్లు కావస్తోంది. వంశధార ఆధునికీకరణకు రూ.వెయ్యి కోట్లు అవసరమని నిపుణులు చెప్తున్నారు. ఆధునికీకరణ చేస్తే శివారు భూములకు సాగునీరు అందుతుంది. 2009 షట్టర్ల కుంభకోణం తర్వాత ఇప్పటివరకు వంశధార ఎడమ కాలువకు షట్టర్లు బిగించకపోవడంతో నీరు శివారు భూములకు వెళ్లే పరిస్థితి లేదు. వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పదేళ్లుగా వంశధార మరమ్మతులకు కనీస నిధులు కేటాయించకపోవడంతో కాలువలు పూర్తిగా పాడయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కాలువలు గండి పడి వేల ఎకరాలు నీటమునిగియాయి. మరోవైపు మహేంద్రతనయ, ఆఫ్‌షోర్ రిజర్వాయరు 2007లో ప్రారంభించినా ఇప్పటికీ 40 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. 17 ఏళ్ల నుంచి రిజర్వాయరుకు 13 కిలోమీటర్లు కాలువను తవ్వకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.కళింగదళ్, డబార్సింగి, పైడిగాం, బొమ్మిక రిజర్వాయర్లు, నారాయణపురం ఆనకట్టు మరమ్మతుల్లేక కునారిల్లుతున్నాయి. పాలకుల నిర్లక్ష్యమే జిల్లా అభివృద్ధికి శాపంగా మారింది. నదీ జలాలు వినియోగానికి పాలకులు నిధులు కేటాయించకపోవడంతో నీరు సముద్రంలో కలిసిపోతున్నాయి.

జిల్లాలో 190 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉంది. తీరప్రాంతంలో హార్బర్ల నిర్మాణం చేసి మత్స్య సంపదని పెంచవచ్చు. కానీ, పాలకులు తీరప్రాంతాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. సర్వం త్యాగం చేసిన వంశధార, ఆఫ్‌షోర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా పాలకులు మోసం చేశారు. నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు. ఉద్దానం గిరిజన ప్రాంతాల్లో జీడి విస్తారంగా పండుతుంది. వీరికి గిట్టుబాటు లేక రైతాంగం తీవ్ర దోపిడీ గురవుతుంది. జీడికి గిట్టుబాటు ధర ప్రకటిస్తే రైతాంగం విస్తారంగా పంటలు పండిస్తారు. దీని ద్వారా జీడి పరిశ్రమలు విస్తారంగా అభివృద్ధి చెందుతాయి. తద్వారా వేలాది మంది కార్మికులకు ఉపాధి దొరుకుతుంది. జీడికి గిట్టుబాటు ధర ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. జీడి రైతు సంఘం ఆధ్వర్యాన ఏడాది కాలంగా ఆందోళనలు, పోరాటాలు చేస్తున్నారు. జీడికి గిట్టుబాటు ధర కల్పించి రైతు సేవా కేంద్రాల ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆందోళనలు, పోరాటాలు చేస్తున్నా.. పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

విద్య, వైద్యరంగాలపై నిర్లక్ష్యం

జిల్లా అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్యరంగాలు అభివృద్ధి చెందాలి. విద్య, వైద్య రంగాలపైనా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా... ఇప్పటికీ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లేదు. వైద్య రంగానికి సంబంధించి ఏ సమస్య వచ్చినా విశాఖపట్నం కెజిహెచ్‌కి తరలించాల్సి వస్తోంది. వైద్య రంగంపైన పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. జిల్లాలో వంద పడకల ఇఎస్‌ఐ ఆస్పత్రి నిర్మించాలని గత 14 ఏళ్లుగా కార్మికుల పోరాటం చేస్తుంటే... పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కార్మికులకు వైద్య అవసరాల కోసం విశాఖపట్నం వెళ్లాల్సి వస్తోంది. సుదీర్ఘ పోరాటం చేసి అంబేద్కర్ యూనివర్సిటీ తెప్పించినా.. నిధులు కేటాయింపు లేవు. పూర్తిస్థాయి ప్రొఫెసర్లను నియమించలేదు. నిధులు లేక, పరిశోధన లేక యూనివర్సిటీ పేరుకు మాత్రమే ఉంది. జిల్లాలో ఐటిడిఎ లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరిజన భూములను గిరిజనేతరులు తప్పుడు పట్టాలు సృష్టించి ఆక్రమించుకుంటున్నారు.

అణుపార్కుతో జిల్లాలో అణుబాంబు

జిల్లాలో కొవ్వాడ అణుపార్కు నిర్మించడమంటే అణు బాంబు పెట్టడమే. ఏ చిన్న ప్రమాదం సంభవించినా, అటు కాకినాడ నుంచి ఇటు ఒడిశా రాష్ట్రం ఛత్రపూర్ వరకు సమస్త జీవకోటి సర్వ నాశనమైపోతుంది. రేడియోధార్మికత వల్ల భూమి, నీరు, గాలి విషతుల్యమవుతాయి. భయంకరమైన వ్యాధులు వ్యాపింపచేస్తాయి. అమెరికా, జర్మనీ, జపాన్ దేశాల్లో అణు విద్యుత్కేంద్రాలు మూసివేస్తుంటే... మన దేశంలో కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉత్తరాంధ్రకు మరణ శాసనం రాస్తున్నారు. బిజెపి ప్రభుత్వం గుజరాత్‌లో మితివిర్ధి వద్ద అణుపార్కును వ్యతిరేకిస్తే, దాన్ని తీసుకొచ్చి కొవ్వాడలో ఏర్పాటు చేస్తున్నారు. కొవ్వాడ అణు పార్కుకు వ్యతిరేకంగా 14 ఏళ్లుగా జిల్లా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. అయినా పాలకులు మొండిగా వ్యవహరిస్తున్నారు. వినాశకర కొవ్వాడ అణుపార్కును రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

టిడిపి, వైసిపి ప్రభుత్వాలు నిధులు కేటాయించకపోవడంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రీడాకారులు అందించిన కోడిరామ్మూర్తి స్టేడియం ప్రస్తుతం పందుల దిబ్బగా మారిపోయింది. స్విమ్మింగ్‌ఫూల్, బ్యాడ్మింటన్, క్రికెట్ ఇలా అన్నీ ప్రయివేటీకరణ చేయడంతో అధిక ఫీజుల వల్ల సామాన్య క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నారు. శ్రీకాకుళం నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ విధానం లేకపోవడంతో ఏ కొద్దిపాటి వర్షం కురిసినా నాగావళి ఉప నదిగా మారిపోతుంది. నగరం మొత్తం జలమయమై, తాగునీరు కలుషితమై ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. రకరకాల పన్నుల పేరిట కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా... అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించడం లేదు. నగరంలో మురుగునీరు, ఆస్పత్రుల వ్యర్థాలు శుద్ధి చేయకుండా నాగావళిలో విడిచిపెడుతున్నారు. దీంతో నాగావళి నది కాలుష్యమవుతోంది. సమస్యల పరిష్కారానికి, జిల్లా సమగ్రాభివృద్ధికి సమరశీల పోరాటాలే శరణ్యం.

వ్యవ'సాయం' ఎక్కడ?

ఏ ఫలితమూ ఆశించకుండా వ్యవ'సాయం' చేస్తున్న రైతన్నకు పాలకులు సాయం చేయకపోగా, వ్యవసాయం నుంచి వారిని బయటకు నెట్టేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా రైతు వ్యవసాయం నుంచి దూరమవుతున్నాడు. జిల్లాలో విస్తారంగా సాగునీటి వనరులున్నాయి. ఆ నీటిని ఒడిసిపట్టుకొని రైతులకు అందించడంలో నిర్లక్ష్యం కారణంగా ఏటా అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అలా నష్టపోయిన రైతుకు పరిహారం కూడా కంటితుడుపుగా చెల్లిస్తున్నారు. పెరిగిన పెట్టుబడులకు తోడు, సర్కారు రైతుకు ఎటువంటి చేయూత అందించకపోవడంతో అన్నదాత సాగునుంచి క్రమంగా దూరమవుతున్నాడు. చేసిన అప్పులు తీర్చేమార్గం లేక ఉరికొయ్యకు వేలాడుతున్నాడు. వలసబాట పడుతున్నాడు. జిల్లాలో పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా వ్యవ'సాయం' రైతుకు దొరకడం లేదు.

- **సాగునీటి వనరులున్నా వినియోగంలో విఫలం**
- **పాలకుల నిర్లక్ష్యంతో వ్యవసాయరంగం నిర్వీర్యం**
- **వలసబాట పడుతున్న అన్నదాతలు**

జిల్లా ప్రతి ఏటా 1160మి.మీ వర్షపాతం కలిగి ఉంది. నాగావళి, వంశధార, మహేంద్రతనయ, బాహుదా వంటి జీవనదుల్లో వందల టిఎంసిల నీరు అందుబాటులో ఉన్నా దాన్ని సాగుకు ఉపయోగించుకోలేకపోతోంది. నూతనంగా ఏర్పడిన జిల్లాలోని 30 మండలాల్లో భౌగోళిక విస్తీర్ణం 11,48,217.5 ఎకరాలు.. ఇందులో అటవీ భూమి 1,09,132.5 ఎకరాలు. వ్యవసాయానికి పనికిరాని భూమి 1,10,867.5 ఎకరాలు. నాన్ అగ్రికల్చర్ భూమి 2,13,510 ఎకరాలు. మొత్తం సాగుకు అనుకూలభూమి 8,45,712.5 ఎకరాలు. ఇందులో ప్రస్తుతం సాగులో ఉన్న భూమి 6,06,660 ఎకరాలు మాత్రమే. దీనిలో సగం భూమికి కూడా సాగునీటి వసతులులేవు. జిల్లాలో ప్రభుత్వ లెక్కలు ప్రకారం కాలువల ద్వారా 2,61,157.5 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు లెక్కలు చెప్తున్నప్పటికీ 2లక్షలకు మించి సాగునీరు అందడం లేదు. 1977లో నిర్మించిన గొట్టా బ్యారేజీ రెండు దశల్లో 2,55,510 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. 44ఏళ్లు అయినా ఈ లక్ష్యం నెరవేరడం లేదు. వంశధారలో మనవాటా 52.5 టిఎంసిల నీటిలో 17.5 టిఎంసిలను మాత్రమే వినియోగించుకుంటున్నాం. మిగతా 35 టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తోంది. నేరడి బ్యారేజీ నిర్మాణానికి ట్రిబ్యునల్ అనుమతించింది. దీని కోసం రూ.650 కోట్ల వ్యయం చేస్తే 45వేల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇచ్ఛాపురం వరకు అందించవచ్చు. నాగావళి నదిపై నిర్మించిన తోటపల్లి ప్రాజెక్టు వల్ల జిల్లాలో మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించాల్సి ఉన్నా... నేటికీ పూర్తికాలేదు. నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట వల్ల ఏడు మండలాల్లోని 37054 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు ఆధునికీకరణ 2015లో ప్రారంభించినా.. నేటికీ అసంపూర్తిగానే ఉంది. మహేంద్రతనయపై 2008లో రూ.120 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించిన ఆఫ్‌షోర్ రిజర్వాయరు నేటికి 10శాతం కూడా పూర్తికాలేదు. నాలుగు మండలాల్లోని 108 గ్రామాలకు చెందిన 24,600 ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు పలాస మన్సిపాలిటీకి తాగునీరు అందించవచ్చు. మడ్డువలస విస్తరణ ప్రాజెక్టు 2009లో రూ.47కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించి నేటికీ పూర్తి కాలేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 12,500 ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. సోంపేట మండలంలో పైడిగాం ప్రాజెక్టుకు లడ్డాగుడ్డి వద్ద రిజర్వాయరు నిర్మిస్తే 7వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. లంకపాడు వద్ద చిన్నకేడారి రిజర్వాయరు నిర్మిస్తే 13,65 ఎకరాలకు, గంగసాగరాన్ని మినీ రిజర్వాయరుగా మారిస్తే 10వేల ఎకరాలకు, పరియాపల్లి, చీపుర్లగెడ్డ, కుంకిలిసాగరం, గోపాలసాగరాలను మినీ రిజర్వాయర్లుగా నిర్మిస్తే వేలాది ఎకరాలను సాగులోకి తేవచ్చు. కళింగదల్, దబారిసింగి, కడగండి ప్రాజెక్టులు పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోతున్నాయి. జిల్లాలో సుమారు 100 టిఎంసిల నీరు అందుబాటులో ఉంది. నీటిని వినియోగించుకునేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి, పనులు పూర్తి చేస్తే. జిల్లాలోని ప్రతి ఎకరానికీ సాగునీరు అందించవచ్చు. జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ఎత్తిపోతల పథకాలు, చిన్ననీటి వనరులు, చెరువుల నిర్మాణం పూర్తిచేస్తే జిల్లాలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయవచ్చు.

అందని ప్రభుత్వ ప్రోత్సాహకాలు

జిల్లాలో ఆహార పంటలతో పాటు ఉద్యానవన పంటలు అధికంగా సాగవుతున్నాయి. జిల్లాలో కొబ్బరి 36,656.5 ఎకరాల్లో సాగవుతోంది. సుమారు లక్ష ఎకరాల్లో జీడి, సాగవుతున్నాయి. ఈ పంటలకు ప్రభుత్వం నుంచి ఏవిధమైన ప్రోత్సాహకాలు అందడంలేదు. తిత్లీ తుపానులో నష్టపోయిన పంటలకు రెట్టింపు నష్టపరిహారం ఇస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనలు గాలిలో కలిసిపోయాయి. అర్హులకు నష్టపరిహారం అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. అర్హులైన సుమారు 7వేల మంది పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. జీడి పంటకు ప్రభుత్వం మద్దతుధర ప్రకటించి, కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు దళారుల దోపిడీకి గురవుతున్నారు. కొబ్బరి కొనుగోలు కేంద్రం, ఉప ఉత్పత్తుల పరిశ్రమను ప్రోత్సహిస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుంది. సహకార రంగంలో ఉన్న జిల్లాలోని ఏకైక చక్కెర పరిశ్రమ మూసివేయడంతో ఇటు రైతులు, అటు కార్మికులతో పాటు వాణిజ్య, వ్యాపార వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. జిల్లాలో 70శాతం మంది వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. నిత్యం కరువుకుగురై ఉపాధి లేని కారణంగా నిత్యం వలసపోతున్నారు. వలసలను నివారించి మానవ వనరులను వినియోగించకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. అన్ని వనరులూ ఉండి అభివృద్ధికి నోచుకోని ఈ జిల్లాను అభివృద్ధి చేసేందుకు వ్యవసాయరంగంతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పాలకులు కృషి చేయాలి. **- కె.మోహనరావు**

జిల్లా కార్యదర్శి, ఎపి రైతుసంఘం

స్వాతంత్ర్య సమరంలో సిక్కోలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

బ్రిటీష్ వలస పాలన నుంచి భారతదేశం విముక్తి పొంది 65 ఏళ్ళు అయింది. నాటి త్యాగధనులంతా దాదాపుగా కీర్తిశేషులయ్యారు. తరం మారింది. తీరు మారింది. ఫలితంగా నాటి త్యాగాలతో సాధించుకున్న రాజకీయ స్వాతంత్ర్యానికి నేడు ముప్పు ముంచుకొచ్చింది. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల నుంచి బయట పడిన భారతదేశం మళ్ళీ ఇప్పుడు అమెరికా సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లోకి జారుకుంటోంది. నాటి వారసత్వ స్ఫూర్తితో దేశభక్తి, మతశక్తులు, మరో స్వాతంత్ర్యోద్యమానికి ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్న శక్తులకు సంపూర్ణ సహకారం అందించాల్సిన సమయం ముందుకొచ్చింది. అలాంటి తరుణంలో నాడు జిల్లాలో సాగిన ప్రధాన ఘట్టాలను పాత్రధారులు, సూత్రధారులను స్మరించుకోవడం, నిరంతర కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. జిల్లాకు సంబంధించి జాతీయోద్యమ చరిత్ర సమగ్ర గ్రంథరూపంలో ఇప్పటి వరకూ రాలేదు. ఇరవై ఏళ్ళ కిందట జిల్లాలోని స్వాతంత్ర్యోద్యమ నేతల చరిత్ర, జైలు జీవితాల గురించి, స్వాతంత్ర్యోద్యం మొదలు జిల్లా సంఘం రెండు భాగాలను ప్రచురణలను తీసుకొచ్చి మంచి ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రచురణలకు సమగ్రరూపాన్ని తీసుకురాలేకపోయింది. పింఛన్లు అందించేందుకు జాతీయోద్యమంలో కారాగార జీవితం అనుభవించిన వారి జాబితా మాత్రమే వెలుగుచూసింది. పోలీసుల నిర్బంధాలకు, చిత్రహింసలకు గురైన వారెందరో ఉన్నారు. ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి నేతల అజ్ఞాత జీవితాలకు సంపూర్ణ సహకారం అందించిన త్యాగధనుల కుటుంబాలు అనేకం ఉన్నాయి. జమిందారీ వ్యతిరేక పోరాటాలు రైతాంగ ఉద్యమాలు, జాతీయోద్యమంలో అంతర్భాగంగానే సాగాయి. సామాన్య ప్రజలను కదిలించాయి. తెలుగు ప్రజలు నివసించే జాతీయోద్యమ నాటి భౌగోళిక పరిస్థితులు జిల్లా ఆవిర్భావం నాటి భౌగోళిక పరిస్థితులకు స్వరూప స్వభావాలే మారిపోవడంతో సమాచార సేకరణలో నేటి జిల్లా భౌగోళిక పరిస్థితిని దాటాల్సి వచ్చింది.

నేటి శ్రీకాకుళం జిల్లాలో అత్యధిక భాగం ఒడిశాలోని గంజాం జిల్లాలో ఉండేది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని గంజాం జిల్లాలో ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి పాతపట్నం, నరసన్నపేట శ్రీకాకుళం తాలుకాలుండేవి. ఆ తర్వాత కొంతకాలం ఉత్తర విశాఖ జిల్లాలో చేరాయి. 1950 ఆగస్టు 15వ తేదీన ఉత్తర విశాఖ జిల్లా నుంచి వీడి శ్రీకాకుళం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పడింది. 1979లో విజయనగరం జిల్లా ఆవిర్భావంతో శ్రీకాకుళం జిల్లా భౌగోళిక స్వరూపం మరోసారి మారిపోయింది.

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత జాతీయోద్యమ స్వరూప, స్వభావాల్లో వచ్చిన మార్పు ఫలితంగానే 1885లో భారత జాతీయ కాంగ్రెస్ సంస్థ ఏర్పడింది. కాంగ్రెస్ సంస్థ శాఖలు దేశవ్యాప్తంగా విస్తరించాయి. అతివాదులు, మితవాదులకు తోడు వామపక్ష భావాలున్న వారూ ఆ సంస్థ రూపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడంతో శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. తొలి రోజుల్లో జాతీయోద్యమం కార్యక్రమాలు పట్టణాలకే పరిమితమయ్యాయి. 1905 విదేశీ వస్త్ర బహిష్కరణకు పిలుపు రావడంతో జిల్లాలోని పలు పట్టణాల్లో ప్రధానంగా నాటి తాలుకా కేంద్రాల్లో ప్రజలు తమ ఇళ్లల్లో ఉన్న విదేశీ బట్టలను రోడ్డుపై తగులబెట్టారు. ఆ పిలుపు దేశభక్తిని పెంచడంతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసింది. విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపు అమలు చేసిన వందలాది మందిపై బ్రిటీష్ పాలకులు కేసులు పెట్టి అరెస్టు చేశారు. జైళ్లలో పెట్టారు. ఆ కాలంలోనే స్వదేశీ వస్త్ర వినియోగం పిలుపుతోనే ఖాదీల బట్ట తయారీ ఒక ఉద్యమంలా సాగింది. పొందూరు, బొంతల కోడూరు, మెళియాపుట్టి, నరసన్నపేట, బుడితి, సోంపేట, తదితర ప్రాంతాల్లో ఖాదీ బట్ట ఉత్పత్తి, విశేష ఆదరణ కనిపించింది. నాటి కాంగ్రెస్ అగ్ర నాయకుల్లో ఒకరైన బిపిన్ చంద్రపాల్ బరంపురం నుంచి నేటి చెన్నై అయిన చెన్నపట్నం వరకూ జిల్లా మీదుగానే పర్యటించారు. దీంతో ఉత్తేజం చెందిన పలువురు చదువుకు స్వస్తి చెప్పి జాతీయోద్యమంలోకి వచ్చారు. స్వదేశీ వస్తువుల వ్యాపారాలు, స్వదేశీ విద్య ముఖ్యంగా తెలుగు బోధించే పాఠశాలలు మొదలయ్యాయి. బిపిన్ చంద్రపాల్ ప్రసంగంతోనే విజయనగరంలో విద్యనభ్యసిస్తున్న గరిమెళ్ళ సత్యన్నారాయణ ఉద్యమంలోకి వచ్చారు. సరుబుజ్జిలి మండలం గోనెపాడు అగ్రహారం ఆయన జన్మస్థలం. ఆయన రచించిన **మా కొద్దూ ఈ తెల్లదొరతనమూ దేవా...** గీతం ఆ రోజుల్లోనే ప్రాచుర్యం పొందింది. ప్రజల నోట వినిపించింది. నాడు విజయనగరం సంస్థానంలో ఉంటూ తెలుగుకు వెలుగు ప్రసాదించిన గురజాడ అప్పారావు 1910లోనే **దేశమును ప్రేమించుమన్న** అన్న గీతాన్ని అందించి జాతీయోద్యమానికి స్ఫూర్తినిచ్చారు. దక్షిణాఫ్రికాలో బారిష్టర్ చదువు పూర్తి చేసుకుని భారతదేశానికి గాంధీ తిరిగి వచ్చిన నాటికే దేశంలో జమీందారీ వ్యతిరేక పోరాటాలు రైతాంగ ఉద్యమాలు తీవ్రతరమయ్యాయి. 1917లో లెనిన్ నాయకత్వంలో జార్జ్ చక్రవర్తికి వ్యతిరేకంగా రష్యా సాధించిన విప్లవ ప్రభావం జాతీయోద్యమంపై పడింది. శ్రీకాకుళంలోనూ వందలాది మందికి స్ఫూర్తినిచ్చింది. ఆ తర్వాతనే కాంగ్రెస్ కోరుతున్నట్లు అణచివేసి ప్రతిపత్తి కాదు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కమ్యూనిస్టులు పిలుపునిచ్చారు. అప్పటికే జిల్లాలో వామపక్ష భావజాలం వ్యాపింపజేసి నేతలు ముందుకొచ్చారు. 1922లో మద్యపాన నిషేధం అమలు చేయాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది. కల్లు వ్యాపారాన్ని వేలం వేయాలని బ్రిటీష్ పాలకులు నిర్ణయించారు. వేలం పాటలు నిలిపివేయాలని జిల్లాలోనూ ఉద్యమం సాగింది. నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న కారణంతో పలుచోట్ల పోలీసులు లాఠీఛార్జి జరిపారు. అరెస్టులు చేసి వారాల తరబడి జైల్లో పెట్టారు. 1920 నుంచి బరంపురం, నరసన్నపేట కేంద్రాలుగా ఉద్యమం సాగేది. విద్యాసంస్థలను వదిలి ఉద్యమంలోకి రావాలని జాతీయోద్యమ నాయకత్వం పిలుపునకు జిల్లా నుంచి మంచి స్పందన వచ్చింది. చదువులే కాదు ఉద్యోగాలు వదిలి వచ్చిన వారూ ఉన్నారు. అటువంటి వారిలో ఇచ్ఛాపురం నుంచి పుల్లెల శ్యామసుందరరావు, టెక్కలి నుంచి అట్టాడ కృష్ణమూర్తి, శ్రీకాకుళం నుంచి పూడిపెద్ద వెంకటరావు, మెళియాపుట్టి నుంచి దుక్క రాజన్నరెడ్డి, నరసన్నపేట నుంచి గరిమెళ్ళ సత్యన్నారాయణ, తదితరులున్నారు. మల్లా కృష్ణమూర్తి పంతులు, వరాహగిరి వెంకటగిరి (మాజీ రాష్ట్రపతి) నిష్టల సుబ్రహ్మణ్యం, సోమయాజులు, మరికొందరు న్యాయవాద వృత్తిని వదిలి జాతీయోద్యమ స్రవంతిలో కలిశారు. 1921 అక్టోబరులో ఆంధ్రా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బరంపురంలో సభ జరిగింది. ఆ సభలో నేతలను జనం మధ్యన అరెస్టు చేయడానికి బ్రిటీష్ పాలకులు సాహసించలేకపోయారు. తిరిగి రైల్లో వస్తున్న సమయంలో ఆ సభకు అధ్యక్షత వహించిన గుంపల గూడెం జమీందార్‌ను దూసి రైల్వేస్టేషన్ చేరుకునే ముందుగా పోలీసులు అరెస్టు చేశారు. 1923 కళింగపట్నంలో జిల్లా రాజకీయ సభ జరిగింది.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు కప్పగంతుల రామయ్య, బొలుసు సాంబమూర్తి, చెరకువాడ వెంకటనరసింహం వంటి వారు ఆ సభకు హాజరయ్యారు. అప్పట్లోనే బిపిన్ చంద్రపాల్ వందేమాతర ఉద్యమం జిల్లాను తాకింది. 1927లో జిల్లాలో గాంధీజీ పర్యటించారు. ఆనాడు ప్రధానంగా హరిజనోద్ధరణ పిలుపుతో వచ్చారు. అందుకోసం ధనం, బంగారాన్ని విరాళాలివ్వాలని గాంధీ పిలుపునిచ్చారు. విరాళాలు సేకరించారు. బొంతలకోడూరులో తయారవుతున్న సన్నఖాదీ బట్టను గాంధీ పరిశీలించారు. తిలారు, సారవకోట, పర్లాకిమిడి, మెళియాపుట్టి, పూండీ, పలాస, ఇచ్ఛాపురంలో పర్యటించారు. ఆ పర్యటనలో హజరిజనోద్ధరణకు వేల రూపాయలు అందించే వారి ఇళ్లకు వస్తానని ప్రకటించిన గాంధీ అలానే వెళ్లారు.

ఉప్పు సత్యాగ్రహం

గాంధీ పిలుపుతో జిల్లాలో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని వందలాది మంది పోలీసుల నిర్బంధానికి గురయ్యారు. శిక్షలు వేయించి కడలూరు, తిరువేలు, బరంపురం జైళ్లలో పెట్టారు. 1930లో దండి సత్యాగ్రహంగా పేరుగాంచిన ఉప్పు సత్యాగ్రహంలో కోటబొమ్మాళి రైల్వేస్టేషన్ వద్ద టంకాల రంగన్న ఇంటి ముందు ఉప్పు తయారు చేసి, శాసనోల్లంఘనకు సిద్ధపడ్డారు. న్యాయవాది నిష్టల సోమయాజీ పంతులు, టంకాల వెంకటరాజు, అంధవరపు లక్ష్మణమూర్తి తదితరులు వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ ప్రజలతో సముద్రానికి ఊరేగింపుగా వెళ్ళారు. సముద్రపు నీటిని తెచ్చి ఉప్పును పండించేందుకు ఉపక్రమించారు. 1930 ఏప్రిల్ 19న ఉన్నం రామలింగం మాస్టారి ఆధ్వర్యంలో నౌపడలో ఉప్పు కుప్పల లూటీకి సిద్ధమయ్యారు. ఆ లూటీ విషయాన్ని రామలింగం మాష్టారు, పుల్లెల శ్యామసుందరరావు, టిఎన్ గుప్త నరసన్నపేటలో బస చేసి ఉన్న గంజాం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయడం జాతీయోద్యమ ప్రత్యేకత. దాంతో మరునాడు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో పెద్ద సంఖ్యలో ప్రజలు నౌపడ చేరుకున్నారు. బ్రిటీష్ పాలకుల వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. రామలింగం మాష్టారు, న్యాయపతి నారాయణమూర్తి, పుల్లెల శ్యామసుందరరావు, అంధవరపు లక్ష్మణమూర్తి, ఊణ్ణ రామ్మూర్తి, టంకాల వెంకటరాజు, నిష్టల సోమయాజులు తదితరుల న్యాయకత్వాన ఉప్పు కుప్పలను కొల్లగొట్టడానికి ప్రజలు దేశభక్తి నినాదాలు చేసుకుంటూ బయలుదేరారు. మధ్యలో పోలీసులు అడ్డుపడి తుపాకులను ఎక్కిపెట్టినా ఎవరూ బెదరలేదు. అక్కడున్న పురాణం వేణమ్మ హాలులో చాలా మంది భోజనాలు చేశారు. పోలీసులకు భోజనం పెట్టడానికి నిరాకరించారు. దాంతో పోలీసులు రాయబారాలు నడిపారు. వారూ భారతీయులే గనుక సివిల్ డ్రెస్సుల్లో భోజనాలకు రావడానికి ప్రజలు అంగీకరించారు. అక్కడే సత్యాగ్రహం శిబిరం మొదలైంది. శిబిరంలో ఉన్న వారిని ప్రతిరోజూ పోలీసులు తమ వాహనాల్లో తీసుకుపోయి అప్పట్లో మెళియాపుట్టి అడవుల్లో విడిచిపెట్టి వచ్చేవారు. శిబిరం ఎక్కువ రోజులు సాగడంతో రాష్ట్రస్థాయి నేతలు వచ్చి అభినందిస్తూ ప్రసంగాలు చేసి వెళ్ళేవారు. కాకినాడ నుంచి వచ్చిన కమలాదేవి ప్రసంగిస్తూ పోలీసుల చర్యలపై విరుచుకుపడ్డారు. దాంతో ఆగ్రహించిన పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జి చేశారు. అయినా శిబిరాన్ని కొనసాగించి పండించిన ఉప్పును వేలం వేశారు. శిబిరం నిర్వహించినప్పుడు ప్రజలు బియ్యం, కూరగాయాలు ఇతర వంటసామాగ్రి అందించారు. ఆ శిబిరంలో గరిమెళ్ల సత్యన్నారాయణ పాల్గొని 'మాకొద్దీ తెల్లదొరతనమూ' అంటూ గేయాన్ని ఆలపించి ప్రజలను ఉత్తేజపరిచారు. 1930-34 మధ్యలో శాసనోల్లంఘన ఉద్యమం సాగింది. వందలాది మంది నిర్బంధాలకు గురయ్యారు. 1935లో బాబూ రాజేంద్రప్రసాద్, 1936లో జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాంతానికి రావడం జాతీయోద్యమానికి ఊపునిచ్చింది

జమిందారీ వ్యతిరేక పోరాటం

40వ దశకంలో జాతీయోద్యమంతోపాటు జమిందారీ వ్యతిరేక పోరాటం తీవ్రతరమైంది. 1937లో చారిత్రాత్మకమైన రైతు రక్షణయాత్ర ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకూ సాగింది. కామారెడ్డి సత్యనారాయణ, చలసాని ప్రసాదరావు, పుల్లెల శ్యామసుందరరావు, పుండరీకాక్షాచారి, గౌతు లచ్చన్న తదితరులు యాత్రకు నాయకత్వం వహించారు. జాతీయోద్యమం జరుగతున్న సమయంలో 1940 మార్చి 26, 27 తేదీల్లో తీవ్ర నిర్బంధాల మధ్య పలాసలో ఐదో అఖిలభారత కిసాన్‌సభలు జరిగాయి. సభకు రావాల్సిన నాయకులు, ప్రతినిధులు అజ్ఞాతవాసానికి వెళ్లారు. మహాసభ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనకు ప్రభుత్వం అనుమతివ్వలేదు. కిసాన్‌సభకు అధ్యక్షులుగా ఎన్నికైన రాహుల్‌సాంకృత్యాయన్‌ను అప్పటికే అరెస్టు చేశారు. ఆయన స్థానంలో గదర్ పార్టీ వ్యవస్థాపకుడు బాబాసాహెబ్ సింగ్ బక్నాన్‌ను ఎన్నుకున్నారు. ఆ సభలను నిర్బంధాల మధ్య పుల్లెల శ్యామసుందరరావు, గౌతు లచ్చన్న, మార్పు పద్మనాభం, చెంబాళం గవరయ్య, గానుగుల తరుణాచారి తదితరుల నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించగలిగారు. కిసాన్‌సభ స్ఫూర్తితో మందస జమిందారీ పోరాటం తీవ్రతరమైంది. ఆ పోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన మార్పు పద్మనాభం, గానుగుల తరుణాచారి, చెంబాళం గవరయ్యను పోలీసులు అరెస్ట్ చేసి కడలూరు జైల్లో పెట్టారు. అక్కడే వారు ఎ.కె గోపాలన్ సహచరులతో మార్క్సిజం ప్రాథమిక పాఠాలను వంటపట్టించుకున్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత మరింత ఉత్సాహంతో పోరాటాల్లో పాల్గొన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ ఆజ్ఞలు పాటించరాదని, జమిందారుకు పన్నులు చెల్లించరాదని ప్రజలు నిర్ణయించుకున్నారు. పోలీసులు ఏడుగురుని అరెస్టు చేశారు. ఒకొక్కరికీ ఇద్దరు జామీనుగా రావాలని కోరినా గ్రామస్తులు తిరస్కరించారు. బేషరతుగా విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించిన పోలీసులు వారిని తీసుకుపోవడానికి సిద్ధం కాగా ప్రజలు అడ్డుకున్నారు. ఆగ్రహించిన పోలీసులు 1940 ఏప్రిల్ 1న కాల్పులు జరపడంతో వీరనారిగా పిలువబడుతున్న సాసుమాను గున్నమ్మతోపాటు గుంటబుడి మూడు, గొర్లె జగ్గయ్య, కర్రి కలిమాడు, గుంట చిననారాయణ మరణించారు. ఆ ఘటన తర్వాత పోలీసులు వందలాది మందిని అరెస్టు చేశారు. ఆ కేసులో 32 మంది ఏడాది జైలుశిక్ష అనుభవించారు. ఆ సమయంలోనే గౌతు లచ్చన్న అజ్ఞాతవాసంలోకిపోయి తోటాడలోని బెండి శ్రీరామ్మూర్తి ఇంటిలో ఉన్నారు. మందస కాల్పుల తర్వాతనే ఇచ్ఛాపురంలో పుల్లెల శ్యామసుందరరావును గృహనిర్బంధం చేశారు. 1940 జూన్ 16న గృహ నిర్బంధలోనే ఆయన మరణించారు.

క్విట్ ఇండియా ఉద్యమం

1942 ఆగష్టులో బొంబాయి జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సభ క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చింది. అప్పటికే అజ్ఞాతంలో ఉన్న గౌతు లచ్చన్న జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లోనూ పర్యటించి ఉద్యమంలో పనిచేశారు. కిల్లి అప్పలనాయుడును కలిసి పోలీసులకు పట్టుబడిన తర్వాత 1945 వరకూ జైల్లోనే ఉన్నారు. 1942 సెప్టెంబరులో జిల్లాలో లుకలాపు లక్ష్మణదాసు, కొమ్మసరియాపల్లి కొండల్లో రహస్య సమావేశం జరిగింది. బొంబాయి సభ నిర్ణయాన్ని అమలు చేసేందుకు ఏర్పాటైన సమావేశానికి అప్పటికే అజ్ఞాతంలో ఉన్న గౌతు లచ్చన్న, కిల్లి అప్పలనాయుడు హాజరయ్యారు. పొట్నూరి సోంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్‌లోని అతివాదులు కీలక నిర్ణయాలు తీసుకునేలా చేశారు. ఒకే రోజున ఏకకాలంలో జిల్లాలోని వంతెనలను కూల్చాలని, ట్రెజరీలను కొల్లగొట్టాలని, తాలుకా ఆఫీసులు, పోలీస్‌స్టేషన్ల స్వాధీనం, పోస్టాఫీసుల లూటీ చేయడం వంటి విధ్వంసకర కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆయుధాలు సమకూర్చుకోవడానికి ప్లాన్ చేశారు. నిర్ణయాల అమలుకు సిద్ధమయ్యారు. శిల్లా రాజులరెడ్డి నాయకత్వాన వంద మంది యువకులు కళింగపట్నం పోస్టాఫీసుపై దాడి చేశారు. ఆ ఘటనలో 70 మందిపై పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపారు. బారువ వద్ద మిలటరీ ఉన్న రైలుపట్టాలను తప్పించారు. పలుచోట్ల ప్రభుత్వాస్తులను తగులబెట్టారు. ఆ పరిస్థితుల్లోనే లచ్చన్న, అప్పలనాయుడు పట్టుబడడంతో రాజమండ్రి కోర్టులో శిక్ష వేసి బళ్లారి జైలుకు తరలించారు. ఆ సమయంలోనే రెహమాన్, మల్లబెట్టి కృష్ణమూర్తిని ప్రభుత్వం అరెస్టు చేసి జైలుకు పంపింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలోనే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జర్మనీ చేరుకుని హిందూఫౌజ్‌ను ప్రారంభించారు. అప్పటికే జిల్లావాసులు రంగూన్‌లో ఉన్నారు. బర్మా మీదుగానే ఇండియా రావడానికి నేతాజీ సిద్ధపడ్డారు. ఆయన రంగూన్‌లో చేసిన ప్రసంగాలకు ఉత్తేజం పొంది హిందూఫౌజ్‌లో చేరారు. అలా చేరిన వారిలో మడ్డు కృష్ణమూర్తి, తెప్పల నారాయణ తదితరులున్నారు. ఆ తర్వాత వారిని సింగ్‌పూర్ జైల్లో పెట్టారు. హిందూఫౌజ్‌లో చేరిన వారిలో నరసన్నపేట దరి హుస్సేన్‌పురానికి చెందిన లాలిశెట్టి అప్పారావు, బారువాకు చెందిన పోడిపల్లి సూర్యనారాయణ, మార్పు కృష్ణమూర్తి, మైలపల్లి సూర్యనారాయణ, చిన్నవెంటాపురానికి చెందిన బొడ్డేపల్లి సీతారాములు తదితరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడి శిక్షలు అనుభవించారు. 40వ దశకం చివరిలో విజయనగరం, పర్లాఖిమిడిలో విద్యనభ్యసిస్తున్న జిల్లాకు చెందిన అనేకమంది యువకులు కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారు. చదువుకు స్వస్తి చెప్పి కార్యకర్తలుగా వచ్చిన వారూ ఉన్నారు. అలాంటి వారిలో గంతి రాజేశ్వరరావు, దారపు గోవిందరాజులు తదితరులు ముందుకొచ్చి ఉద్యమ నిర్మాణంలో పనిచేశారు.

మహిళల పాత్ర

జిల్లా ఉద్యమంలో మహిళల పాత్ర గుర్తించదగిందిగానే ఉంది. జిల్లాలో సాగిన అన్ని పోరాటాల్లోనూ వారికి భాగస్వామ్యముంది. నిర్బంధాలకు, చిత్రహింసలకు గురైన వారున్నారు. జిల్లాలో గాంధీజీ చేపట్టిన హరిజనోద్ధరణ పర్యటనలో పలువురు మహిళలు తమ ఆభరణాలను విరాళంగా అందజేశారు. జమీందారీ వ్యతిరేక పోరాటాల్లో మహిళలు భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. మద్యపాన నిషేధ ఉద్యమంలో కప్పగంతుల ఆదిలక్ష్మి ఉన్నారు. మందస జమీందారీ వ్యతిరేక పోరాటంలో గున్నమ్మ మరణించగా, ముందు నిలిచిన పున్నమ్మ జైలు జీవితం అనుభవించింది. నరసన్నపేటకు చెందిన టంకాల సుందరమ్మ అన్ని ఉద్యమాల్లోనూ ఉన్నారు. విదేశీ వస్త్ర బహిష్కరణలో నెల్లూరు కన్ననూరు జైలు జీవితం అనుభవించిన మహిళలున్నారు. జైలు జీవితం అనుభవించిన మహిళల పేర్లు మాత్రమే గ్రంథస్థమై ఉన్నాయి.

జాతీయోద్యమంలో వేల సంఖ్యలో పాల్గొనగా అతి కొద్ది మంది పేర్లే గ్రంథస్థమయ్యాయి. త్యాగధనులందరి పేర్లనూ ఈ వ్యాసంలో స్థలాభావం దృష్ట్యా పొందుపరచడం సాధ్యం కాలేదు. అనేక ఘటనలను పొందుపరచలేకపోయాం. శ్రీకాకుళం మున్సిపల్ మైదానంలో గిరిజనోద్యమకారుడు తాటిరాజును బ్రిటీష్ పోలీసులు ఉరి తీశారు. నాటి స్మృతి చిహ్నంగానే పలు గ్రామాల్లో వేస్తున్న తాటిరాజు వేషం కొనసాగుతోంది. ఆ యోధుని జీవితం చరిత్రలో నమోదు కాలేదు. జాతీయోద్యమ దీక్షతో కోర్టులు జరిమాన విధించినా చెల్లించకుండా శిక్షను అనుభవించిన త్యాగధనులు ఎందరో ఉన్నారు. జాతీయ ఉద్యమ లక్ష్యాలు ఆశయాలగానే మిగిలాయి. బహుళజాతి సంస్థలు, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య సంస్థ రూపంలో ముందుకొచ్చిన అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటం సాగించాల్సిన కర్తవ్యం నేటితరం ప్రజల ముందుంది.

వనరుల ఆధారిత పరిశ్రమలు రావాలి

చాపర వెంకటరమణ, సిపిఐ జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వనరుల ఆధారిత పరిశ్రమల ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లా నుంచి వలసలు తగ్గించేలా పాలకులు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. వంశధార, ఆఫ్‌షోర్ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లాలోని చివారు భూములు కూడా సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వ్యవసాయ ఉత్పత్తుల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు పాలకులు కృషి చేయాలి. జిల్లాలో పారిశ్రామిక రంగం ఒకే ప్రాంతానికి పరిమితమైందని జిల్లా నలుమూలల పారిశ్రామికంగా అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రణస్థలం మండలం పైడిభీమవరం పారిశ్రామికవాడలో అత్యధికంగా కెమికల్ ఆధారిత పరిశ్రమల స్థాపన జరుగుతుందని, దీంతో జిల్లా కాలుష్యకారుల్లో ప్రజలు చిక్కుకుంటున్నారని అన్నారు. కాలుష్య రహిత పరిశ్రమలు కూడా జిల్లాలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఎన్నో వనరులున్నా ఆ వనరులను ఉపయోగించుకోవడంలో పాలకులు విఫలమవుతూనే ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలో లభ్యమయ్యే వనరుల ఆధారిత పరిశ్రమల ఏర్పాటు జరగాలన్నారు. సుదూర తీర ప్రాంతం కలిగిన జిల్లాలో మత్స్యకారులకు ఫిషింగ్ హార్బర్లు, జెట్టీల నిర్మాణం చేపట్టాలన్నారు. జిల్లాల విభజనలో భాగంగా ఐటిడిఎను కోల్పోవడంతో జిల్లాలోని గిరి పుత్రులకు అణువుగా ఉండేందుకు మందసలో ఐటిడిఎని ఏర్పాటు చేయాలని కోరారు. సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టును వేగంగా నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుని జిల్లా యువతకు అందులో ఎక్కువ ఉపాధి దొరికేలా చూడాలన్నారు. వెనుకబడిన జిల్లాలకు ఇచ్చే ప్యాకేజీని మన జిల్లాకు ఇచ్చి జిల్లా సమగ్ర అభివృద్ధికి పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. నదుల అనుసంధానం త్వరగా చేపట్టాలన్నారు. విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరిగితే రాకపోకలకు అణువుగా ఉంటుందని చెప్పారు. జిల్లా అభివృద్ధికి పాలకులు, అధికారులు కృషి చేసి జిల్లాని అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు.

గిరిజనుల గోడు వినేదెవరు?

- జిల్లాల విభజనతో ఐటిడిఎ లేని జిల్లాగా శ్రీకాకుళం
- సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్న ఆదివాసీలు
- ఐటిడిఎ ఏర్పాటు చేయాలంటూ పలురూపాల్లో ఆందోళనలు
- ప్రభుత్వానికి పట్టని గిరిజనుల వేదన

జిల్లాల విభజన ఆదివాసీలకు కొత్త సమస్యను తెచ్చిపెట్టింది. ఉమ్మడి జిల్లాలో ఉన్న సీతంపేట ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాకు తరలిపోయింది. సీతంపేట ఐటిడిఎ ఎప్పటి మాదిరిగానే తన పరిధిలోని మండలాలకు సేవలందిస్తుందని ప్రభుత్వం చెప్పినా, వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగానే ఉన్నాయి. దీంతో జిల్లాలో ఐటిడిఎ పరిధిలోని సబ్‌ప్లాన్ మండలాలు, గిరిజన ప్రభావిత మండలాల ఆదివాసీలను పట్టించుకునే వారే కరువయ్యారు. జిల్లాకు కొత్తగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలని గిరిజనులు పలురూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలను అందజేసినా ఫలితం కనిపించడం లేదు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాల పునర్విభజనకు ముందు జిల్లాలో సీతంపేట ఐటిడిఎ కేంద్రంగా గిరిజనులకు సంబంధించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగేవి. ఆదివాసీల సమస్యలూ పరిష్కార మయ్యేవి. సీతంపేట ఐటిడిఎ పరిధిలో సీతంపేట, కొత్తూరు, హిరమండలం, భామిని, పాతపట్నం, మెళియాపుట్టి, మందస తదితర ఏడు మండలాలు ఉండేవి. వీటితోపాటు మరో 13 మండలాల్లో గిరిజన ప్రభావిత మండలాలు ఉండేవి. ఇందులో 2011 జనాభా లెక్కల ప్రకారం సుమారు రెండు లక్షల వరకు జనాభా ఉండేది. జిల్లాల పునర్విభజన తర్వాత శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట, భామిని మినహా మెజార్టీ మండలాలు జిల్లాలోనే ఉన్నాయి. ఐటిడిఎ పరిధిలోని మిగిలిన 16 మండలాల్లో 1.60 లక్షల మంది జనాభా ఉన్నారు. జిల్లాల పునర్విభజన జరిగిన నాటి నుంచి జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేయాలంటూ ఎపి గిరిజన సంఘం, ఆదివాసీ సంక్షేమ పరిషత్ విడివిడిగా చేపట్టిన ఆందోళనలో గిరిజనులు తమ నిరసనను తెలిపారు.

రెండింటికీ చెడ్డ రేవడిలా జిల్లా గిరిజనులు

సీతంపేట కేంద్రంగా పని చేస్తున్న ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉండడంతో, జిల్లాకు చెందిన గిరిజనులు రెండింటికీ చెడ్డ రేవడిలా మారారు. గిరిజన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. ఐటిడిఎకు సంబంధించి నిర్ణయాలు అమలు చేసే వ్యవస్థ పార్వతీపురం మన్యం జిల్లాలో ఉండడంతో, ఇక్కడి గిరిజనులకు తలెత్తిన ఏ సమస్యనూ జిల్లా కలెక్టర్ పరిష్కరించే పరిస్థితి ఉండడం లేదు. పార్వతీపురం మన్యం జిల్లాలోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. గిరిజనుల గ్రామాల్లో సంద ర్శనకు ఐటిడిఎ పిఒ నవ్య వస్తున్నా, పెద్దగా ఫలితం కనిపించడం లేదు. ఇదే జిల్లాలో ఉన్న గిరిజన గ్రామాలను జిల్లా కలెక్టర్ సందర్శించినా, గిరిజనుల విన తులను అక్కడకే పంపాల్సి ఉంటుంది తప్ప సొంతంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది.

ఐటిడిఎ ఏర్పాటుపై మొర వినేదెవరు?

ఐటిడిఎ ఏర్పాటుపై అసెంబ్లీ వేదికగా ఎవరూ ప్రస్తావించడం లేదు. పార్వతీపురం మన్యం జిల్లాలోకి పాలకొండ ఎస్‌టి నియోజకవర్గం చేరడం, ఐటిడిఎ ఆ జిల్లాలోనే ఉండడంతో ఎమ్మెల్యే కళావతి జిల్లాలో కొత్తగా ఐటిడిఎ ఏర్పాటును పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఐటిడిఎ ఏర్పాటుపై గిరిజనులు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం కనిపించడం లేదు. వారెవరూ ఎస్‌టిలకు ప్రాతినిధ్యం వహించకపోవడంతో ఐటిడిఎ ఏర్పాటు డిమాండ్‌ను వినిపించడం లేదని గిరిజనులు వాపోతున్నారు. వచ్చే నెల తొమ్మిదో తేదీన ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించేందుకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం, ఐటిడిఎ లేని శ్రీకాకుళం జిల్లాకు కొత్త ఐటిడిఎ మంజూరు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

ప్రపంచీకరణతో...

జానపదకళలు ఛిద్రం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఒకనాడు గ్రామీణ జీవనంలో అంతర్భాగమై విరాజిల్లిన జానపద కళలకు పుట్టినింటే చోటు లేకుండా పోతోంది. ఆధునిక సమాజంలో త్వరితగతిన వచ్చిన మార్పులకు తోడు నేటి ప్రపంచీకరణ యుగం రావడంతో అవి ఛిద్రమవుతున్నాయి. కళాపోషకులతో పాటు కళాభిమానులూ తగ్గిపోతున్నారు. ఆదిమజాతి నుంచి సమాజం అభివృద్ధి అయిన క్రమంలోనే వారి శ్రమైక జీవనం నుంచి ఆవిర్భవించాయి. కాలక్రమేణా ప్రసిద్ధి గాంచాయి. హావభావాలు, నటనతో పాటు కళలకనుగుణంగా వస్త్రధారణలొచ్చాయి. కళా ప్రదర్శనలూ అట్టడుగు వర్గాల నుంచి ప్రత్యేకంగా భూస్వాములను గ్రామాల్లో కీర్తి, పొగడ్తలతో ప్రచారం చేసేందుకు ఆ వర్గాలను ప్రోత్సహించే పరిస్థితిని చూశాం. క్రమేపీ వృత్తుల ప్రాతిపదికన జానపదకళలు ప్రదర్శన పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని భూస్వామ్య విధానం అందుకు కారణమైంది. ఒకనాటి బానిస సమాజంలో అందుకు బీజాలు పడ్డాయి. దేశంలో బ్రిటీష్ వాళ్ల రాకతో విచ్ఛిన్నమైన సంపూర్ణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఉన్న సమాజంలోనే జానపద కళలకు వృత్తుల వారీ విభజన జరిగిందని చెప్తారు. ప్రజల జీవన విధానం ప్రాంతాల వారీ మాండలిక భాషను బట్టి జానపద కళల్లో సరికొత్త మార్పులు చోటు చేసుకున్నాయి. అభివృద్ధి అయిన జానపదకళలు కొన్ని వృత్తుల వారికి ఆకలి తీర్చుకునే సాధనాలుగా నిలిచాయి. గ్రామీణ వాతావరణంలో ఆధునిక సమాజ పోకడలు విస్తృతమైన కొద్దీ ఆదరించే వారు తగ్గడమే కాకుండా ప్రదర్శించే కళల్లోనూ పూర్వపు జీవనం తగ్గుతూ వస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే శ్రమైక జీవనంలో ప్రసవించిన జానపద కళలకు యంత్రీకరణ యుగం వచ్చిన తరువాత నటనలో మార్పు కాకుండా కథాసారంలోనూ క్షీణత చొరబడింది. నేడు పండగలకు ఆధ్యాత్మిక స్వాగతాలకు కళలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. నాటి సమాజానికి ప్రతిరూపంగా అభివృద్ధి అయిన జానపదకళలు నేటి సమాజాన్ని ఆలోచింపజేసేవిగా రూపుదిద్దుకోలేదు. వినోద కార్యక్రమాలుగానే బతుకుబండి లాగిస్తున్నాయి. ఆ పరిస్థితి శ్రీకాకుళానికే మినహాయింపు కాదు. జిల్లాలో ఒకనాడు ప్రాచుర్యం పొందిన జానపద కళలు నేడు చాలా వరకూ కనుమరుగవుతున్నాయి. జానపద కళలకు ప్రాచుర్యం తగ్గకపోయినా ఆదరణ కరువైంది. కళలతో పాటు వాటిపై ఆధారపడే కళాకారులు అలమటించే పరిస్థితి నెలకుంది. ఏ కళా చరిత్ర చూసినా సమస్తం వేదన భరింతంగానే ఉంది.

భజనలు

చెక్క భజన సంప్రదాయకరమైంది. అయినా ఈ కాలంలో పండరి భజన ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అయ్యింది. చెక్క భజన కూడా జిల్లాలో అంతరిస్తోంది. చెక్కుకు ఇనుపరేకులను అమర్చి చేతలతో వాయించే పరికరం ఉంది. కల్పవృక్షం పేరిట దీపాలను వెలిగించి దానిచుట్టూ నృత్యంతో కూడిన చెక్క భజన చేస్తారు. చెక్క భజన పాటల్లోనూ ప్రధానంగా భారతం, రామాయణం, భాగవతం ఘట్టాలే ఉంటాయి. పండరి భజనలో కాషాయి వస్త్రధారణ ప్రత్యేకంగా ఉంటుంది. భజన స్థిరంగా ఉండకుండా బృందం ముందుకు సాగుతుంది.

చెందు భాగవతం

పురానగాధ భారతంలోంచి చెందులక్ష్మి పాత్రతో నడిచే భాగవతం ప్రధానంగా వీధి నాటకానికి పోలి ఉంటుంది. గ్రామంలో గ్రామకంఠం వంటి కూడళ్లలో రాత్రిపూట ఏర్పాటు చేస్తారు. నృత్యరూపంలో ఉండే కళలో మొదట్లో డోలక్‌ను వినియోగించే వారు. కాలక్రమంలో హార్మోనియం జత అయింది.

యక్షగానం

ప్రాచీన కళ యాక్షగానం రాజదర్బార్లోనూ, జమీందార్ల లోగిళ్లలోనూ మొదలైంది. ఆ తరువాతనే గ్రామాల్లోకి యాత్రా ప్రదేశాల్లోకొచ్చింది. వీధి బాగోతాన్ని పోలి ఉంటుంది. యక్షగానంలో ప్రధానంగా పురాణగాథల్లోని శ్రీకృష్ణ విలాసమే ఉంటుంది. ఇప్పుడు ఈ కళలో మృదంగం కనిపిస్తున్నా, తొలినాటి రోజుల్లో తంబురా ఉండేది.

జంగంపాట

భిక్షాటనకు పరిమితమైన కళల్లో జంగంపాట ఒకటి. నుదుట విబూదిని రాసుకుని పక్కలో జోలితో కంచుగంట కర్రతో రాపిడి చేసి నాదం తెప్పిస్తూ... దాని ఆధారంగా శివనామ కీర్తనలు చేయడం జంగంపాటలో ప్రధానమైంది. శివమతం, వైష్ణవమతం మధ్య ఒకనాడు రలిగిన చారిత్రక నేపథ్యంలో జంగంపాట శివనామ కీర్తనలతో ఆవిర్భవించింది.

వైష్ణవ భజన

వైష్ణవ మతాన్ని ప్రచారం చేసే క్రమంలోనే దాసరులు వచ్చారు. వెన్న ముద్ద తిన్న శ్రీకృష్ణుని బొమ్మను పల్లెరంలో పట్టు వస్త్రంపై ఉంచుతారు. పాట పాడతారు. నాడు వైష్ణవ, శైవమత ప్రచారాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి గ్రామాలకు పంపేవారని చరిత్ర చెప్తోంది.

హరికథ

ఈ ప్రాచీన జానపద కళకు శైవ, వైష్ణవ మతాల మధ్య ఆధిపత్య పోరుజరిగిన సమయంలోనే వచ్చింది. హరికథకు ప్రత్యేక వస్త్రధారణ ఉంది. పంచెకట్టు, తలకు పాగాతో పాటు మెడలో పూలదండ తప్పనిసరిగా ఉంటుంది. పురాణగాథల్లో ఉన్న వైకుంఠం హరిగా ఆలనని భావించే పరిస్థితి తొలి నాటి రోజుల్లో ఉండేది. అందుకే హరిదాసునిగా నామకరణం వచ్చింది. కాళ్లకు గజ్జెలు, రెండు చేతలతో చిరతలు వాయిస్తూ హరికథా గానం చేస్తారు.

ఎరుకలపాట

వీరంతా సంచార జాతులు వాల్మీకి వారసులుగా భావిస్తారు. సితార, చెక్కలు, కాలికి మువ్వలు గ్రామాల్లో తిరిగి వాల్మీకి రామాయణం తదితర ఘట్టాలు చెప్పే పరిస్థితి ఉండేది. జరగబోయేది అంటూ సోది చెప్పే పరిస్థితి ఉండేది. సంచార జాతిగా ఉన్న ఎరుకల్లో ఇప్పుడా కళలు మాయమయ్యాయి. బుట్టలు అల్లడం వంటి వృత్తులకే పరిమితమైపోయారు.

బుడబుక్కల పాట

ఈ కళ తొలినాటి రోజుల్లో దశావతారాల్లాంటి పురాణ ఘట్టాలతో సన్యాసమ్మ కథలతో మొదలైన కాలక్రమేణా భూస్వాములు, పెత్తందారులను కొనియాడేందుకు చాలా ప్రాంతాల్లో రూపాంతరం చెందాయి. ఈ కళలో వాడే సంగీత పరికరానికే ప్రత్యేక ప్రాధాన్యత ఉండేది. చెక్క డొక్కుకు ఉడుము చర్మంతో తొలిరోజుల్లో వాడే వారు. తరువాత మేక జీర్ణకోశం వద్ద ఉండే పల్చని చర్మం వాడడం మొదలుపెట్టారు. బుర్రకథ మాదిరిగానే ముగ్గురు కళాకారులుంటారు. ఈ కళను రాత్రిపూటే ప్రదర్శిస్తారు. గ్రామం మధ్యలో దీపం పెట్టి ప్రదర్శించే కళలో మధ్యలో ఉన్న మగడా ఆడవేషం కట్టి కళను ప్రదర్శిస్తుంటే ఇరువైపులా ఉన్న ఇద్దరు కథను ఆకట్టుకునేలా చేయడం వెనుక చారిత్రక నేపథ్యం ఉంది. ఈ కళ తరువాత జముకుల కథగా రూపాంతరం చెందింది. బుడబుక్కల పాటలో ఉన్న సంప్రదాయ సంస్కృతికి స్వస్తి చెప్పి ఫ్యూడల్ వ్యవస్థ వ్యతిరేక ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఉద్యమ వేడిలో వచ్చిన కళ నేడు క్షీణించింది.

పందిరిపాట

సంబరాలు, ఉత్సవాల సమయాల్లో పందిరి పాట (ఓ పాట) కార్యక్రమాన్ని చేపడుతుంటారు. అందులో గాత్ర సంగీతం తప్ప పరికరం ఉపయోగించే పరిస్థితి జిల్లాలో లేదు. ఇతర జిల్లాల్లో మాత్రం సంగీత సాధనాలు కనిపిస్తాయి. ఓ పాటలోనూ రామాయణం, భారతంలోని ఘట్టాలనే కథలుగా వినిపిస్తారు. ఒకరు కథను చెప్తుంటే వెనుక ఇద్దరు ఓ నామ స్వరాన్ని లయబద్ధంగా వినిపిస్తారు. అందుకే ఓ పాటగా ప్రాచుర్యం పొందింది.

డప్పు వాయిద్యం

ఆదిమ సమాజంలోనే వినియోగంలోకొచ్చిన డప్పు తొలి రోజుల్లో సంకేతాలు పంపించుకోవడానికి, క్రూర జంతువుల నుంచి రక్షణకు వినియోగించేవారు. కాలక్రమేణా కళగా అభివృద్ధి అయింది. మనిషిని ఉద్రూతలూగించే స్థాయికి డప్పు వాయిద్యం అభివృద్ధి అయింది. ప్రధానంగా నేడు ఈ కళ దళితులకే పరిమితమైందని చెప్పుకోవచ్చు. జంతు చర్మ వాయిద్య పరికరమైన డప్పు పలు రకాల సంగీత విన్యాసాలు చేస్తూ గంటల తరబడి కొట్టే వారు అరుదుగా ఉన్నారు. తరువాత కాలంలో తుడుము, రుంజావంటి వాయిద్య పరికరాలు వచ్చినా డప్పు ప్రాధాన్యత, ఆదరణ చివరికి అవసరం కూడా తగ్గలేదు. గ్రామాల్లో చాటింపు చేయించాలంటే డప్పు తప్ప మరో సాధనం లేదు. డప్పు కళలో మరో ప్రత్యేకత ఉంది. జంతువులను అదుపులో పెట్టే క్రమంలో పులివేషాలు వచ్చాయి. డప్పు వాయిద్యానికి అనుగుణంగా పలివేషగాళ్లు గెంతడం చేస్తాం. డప్పు యుద్ధ విద్యలోనూ కళగా మారింది. అందుకనే నేటి సాముగరిడీలు డప్పు వాయిద్యంతోనే కొనసాగుతాయి.

గంగిరెద్దు

పురాతన కళ నేడు భిక్షాటన కళగా మిగిలిపోయింది. సన్నాయి, తంబుర, ఈరసం వంటి సంగీ వాయిద్యాలనూ గంగిరెద్దు ప్రదర్శనలతో వినియోగిస్తారు. పశుపోషణే జీవనాధారంగా ఉన్న రోజుల్లో జంతువులను మచ్చిక చేసుకునే క్రమంలోనే గంగిరెద్దు వచ్చింది. ఎద్దును వస్త్రాలతో అలంకరించడం, వారికి అవసరమైన వస్త్రాలు యాచనగా నేటి గంగిరెద్దు కళ మారింది. జానపద కళలు ఆవిర్భావంలోనూ సామాజిక తరగతి ప్రభావం కనిపించడం ఫ్యూడల్ సమాజం ప్రతిరూపంగా చెప్పుకోవచ్చు. ఎక్కువ కళలు దళితులు, సంచార జాతుల నుంచి అభివృద్ధి చెందాయి. ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్న రైతుల నుంచి వచ్చిన వారున్నారు. సినిమాలు, టివిలో సంస్కృతి పెరగడం, జీవన విధానంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల అలనాటి జానపద కళల సంస్కృతి సంప్రదాయాలు తెలియని పరిస్థితి ఉంది. పట్టణీకరణ పెరుగుతున్న కొద్దీ పల్లెల స్వరూపమే మారిపోయింది. ప్రపంచీకరణ ప్రభావంతో ఉత్సవాలు, జాతర్లలోనూ జానపద కళల ప్రదర్శనలు క్రమేపీ కనుమరుగవుతున్నాయి.

తప్పెటగుళ్లు

జిల్లాలో తప్పెట ఆట ప్రఖ్యాతిగాంచింది. ఆ కళకు చారిత్రకు నేపథ్యం ఉంది. ప్రధానంగా యాదవ సామాజిక వర్గంలోనే ఆ కళ కనిపిస్తుంది. దేశంలో ఆర్యుల కాలంలో పశు పోషన ప్రధాన జీవనాధారమైంది. వాటి పోషణకు సంచార జీవనం మొదలైంది. తమ పశు సంపదను క్రూర జంతువుల నుంచి కాపాడుకునే తయారు చేసుకున్న శబ్ద పరికరాల నుంచే తప్పెటగుళ్ల కళ ఆవిర్భవించింది. ఆ కాలంలో తొలుత తప్పెటను మట్టితో తయారు చేసే దానికి జంతు చర్మాన్ని కట్టి సంగీత సాధనంగా వాడేవారు. తప్పెటగుళ్ల కళను ప్రపంచంలోనే అరుదైన కళగా చెప్పుకోవచ్చు. ఏ కళా ప్రదర్శనకైనా జ్ఞానం అవసరం. తప్పెటగుళ్లకు మాత్రం జ్ఞానంతో పాటు శారీరక బల సామర్థ్యం, శక్తి అవసరం. ఆట, పాట, సంగీతం మూడూ కలయికతో మేళవింపు కలిగిన ఏకైక కళగా తప్పెటగుళ్లను చెప్పుకోవచ్చు. ప్రత్యేక వస్త్రధారణతో గుండెకు తప్పెటగుండెను కట్టి కాళ్లకు మువ్వలు కట్టి ప్రదర్శనలివ్వడం, విన్యాసాలు చేయడం ప్రత్యేకత. ఆ కళలో సాహిత్యపరంగా చూస్తే శ్రీకృష్ణుడు పాత్రతో పాటు పురాణ ఘట్టాలు కనిపిస్తాయి. ఆట, పాట విన్యాసాల్లో తప్పెటగుళ్ల ఎంతో అభివృద్ధి కనిపిస్తున్నా, సాహిత్యం విషయంలో మాత్రం ఫ్యూడల్ భావజాలమే నేటికీ కనిపిస్తుంది.

గిరిజన నృత్యం

పురాతన సంప్రదాయ కళ. ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలిచే పరిస్థితి ఉంది. గిరిజనుల్లో ధింసా నృత్యానికి మంచి ప్రాచుర్యం ఉంది. ఇతర పేర్లూ ఉన్నాయి. గిరిజనుల సంప్రదాయ పండుగల తో పాటు ఇటీవల కాలంలో ఆ కళ రోడ్డెక్కింది. పెద్ద ఉత్సవాలతో పాటు రాజకీయ నాయకుల స్వాగతాలకూ గిరిజనులతో నృత్యాలను ప్రదర్శించే పరిస్థితి ఉంది. గిరిజనులు ఆడ, మగ తేడా లేకుండా ఒకరికొకరు చేతులు పట్టుకుని బృందంగా నృత్యం చేస్తారు. డప్పు వాయిద్యంతో పాటు తంబురనాదం వినిపిస్తుంటే అందుకు లయబద్ధంగా నృత్యం చేస్తారు. ఆడ, మగ తేడా లేకుండా నాడు వంటసారా, నేడు మద్యం సేవించకుండా చేపట్టే గిరిజన నృత్యాన్ని ఊహించుకోలేని పరిస్థితికొచ్చింది.

1953 - 2024 లోక్‌సభ సభ్యుల వివరాలు

1952 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	పాతపట్నం	వివి.గిరి	కాంగ్రెస్
2	శ్రీకాకుళం	బొడ్డేపల్లి రాజగోపాలరావు	ఇండిపెండెంట్
3	పార్వతీపురం	ఎస్.రామశేషయ్య	ఇండిపెండెంట్

1957 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	బి.రాజగోపాలరావు	కాంగ్రెస్
2	పార్వతీపురం	బి.సత్యనారాయణ	కాంగ్రెస్
		డి.సూరిదొర(ఎస్.టి)	ఇండిపెండెంట్

1962 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	బి.రాజగోపాలరావు	కాంగ్రెస్
2	పార్వతీపురం	బి.సత్యనారాయణ	కాంగ్రెస్
3	చీపురుపల్లి	రావు వెంకటగోపాలకృష్ణ రంగారావు	కాంగ్రెస్

1967 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	గౌతు లచ్చన్న	స్వతంత్ర
		ఎన్.జి.రంగా	స్వతంత్ర
2	పార్వతీపురం	టి.నరసింహారావు	స్వతంత్ర
3	బొబ్బిలి	కర్రి నారాయణరావు	కాంగ్రెస్

1971 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	బి.రాజగోపాలరావు	కాంగ్రెస్
2	పార్వతీపురం(ఎస్.టి)	బిడ్డిక సత్యనారాయణ	కాంగ్రెస్(జె)

1977 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	బి.రాజగోపాలరావు	కాంగ్రెస్
2	పార్వతీపురం(ఎస్‌టి)	వైరిచర్ల కిశోర్‌చంద్ర దేవ్	కాంగ్రెస్

1980 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	బి.రాజగోపాలరావు	కాంగ్రెస్-ఐ
2.	పార్వతీపురంవైరిచర్ల	కిశోర్‌చంద్ర దేవ్	కాంగ్రెస్(ఎస్)

1984 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	హనుమంతు అప్పయ్యదొర	టిడిపి
2.	పార్వతీపురం(ఎస్.టి)	వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్	కాంగ్రెస్(ఎస్)

1989 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కె.విశ్వనాథం	కాంగ్రెస్
2.	పార్వతీపురం(ఎస్.టి)	శత్రుచర్ల విజయరామరాజు	కాంగ్రెస్

1991 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కె.విశ్వనాథం	కాంగ్రెస్
2.	పార్వతీపురం(ఎస్.టి)	శత్రుచర్ల విజయరామరాజు	కాంగ్రెస్

1996 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కె.ఎర్రన్నాయుడు	టిడిపి
2.	పార్వతీపురం(ఎస్.టి)	వైరిచర్ల ప్రదీప్ చంద్రదేవ్	కాంగ్రెస్
3.	బొబ్బిలి	కె.పైడితల్లి నాయుడు	టిడిపి

1999 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కె.ఎర్రన్నాయుడు	టిడిపి
2.	పార్వతీపురం(ఎస్.టి)	శత్రుచర్ల విజయరామరాజు	కాంగ్రెస్
3.	బొబ్బిలి	కె.పైడితల్లి నాయుడు	టిడిపి

1999 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కె.ఎర్రన్నాయుడు	టిడిపి
2.	పార్వతీపురం	డి.వి.జి.శంకరరావు	టిడిపి
3.	బొబ్బిలి	బొత్స సత్యనారాయణ	కాంగ్రెస్

2004 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కె.ఎర్రన్నాయుడు	టిడిపి
2.	పార్వతీపురం	కిశోర్ చంద్రదేవ్	కాంగ్రెస్
3.	బొబ్బిలి	బొత్స ఝాన్సీలక్ష్మి	కాంగ్రెస్

2009 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కిల్లి కృపారాణి	కాంగ్రెస్
2.	విజయనగరం	బొత్స ఝాన్సీలక్ష్మి	కాంగ్రెస్
3.	అరకు	కిశోర్ చంద్రదేవ్	కాంగ్రెస్

2014 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కింజరాపు రామ్మోహన్‌నాయుడు	టిడిపి
2.	విజయనగరం	పి.అశోక్‌గజపతిరాజు	టిడిపి
3.	అరకు	కొత్తపల్లి గీత	వైసిపి

2019 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కింజరాపు రామ్మోహన్‌నాయుడు	టిడిపి
2.	విజయనగరం	బెల్లాన చంద్రశేఖర్	వైసిపి
3.	అరకు	జి.మాధవి	వైసిపి

2024 లోక్‌సభ

క్రసం	నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి పేరు	రాజకీయ పార్టీ
1	శ్రీకాకుళం	కింజరాపు రామ్మోహన్‌నాయుడు	టిడిపి
2.	విజయనగరం	కలిశెట్టి అప్పలనాయుడు	టిడిపి

ఉత్తమ కెరీర్‌కు 'ఐతమ్' చిరునామా

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఒక తల్లి తన బిడ్డకు ప్రేమతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించి సమాజం మెచ్చే వ్యక్తిగా తీర్చిదిద్దినట్టు టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల సైతం 22 ఏళ్లుగా వేలాది మందికి సాంకేతిక విద్య అందిస్తూ దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేసేలా ప్రోత్సహిస్తూ ప్రత్యక్షంగా వ్యక్తుల అభివృద్ధికి, పరోక్షంగా సమాజాభివృద్ధికి తనదైన శైలిలో పాటుపడుతుంది. మారుమూల ప్రాంతమైన టెక్కలి మండలం కె.కొత్తూరులో 50 ఎకరాల విస్తీర్ణంలో 2001లో ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా మూడు కోర్సుల్లో 180 సీట్లతో ప్రారంభమైన ఐతమ్ నేడు డిప్లొమో, బిటెక్, ఎంబిఎ, ఎంటెక్, బిటెక్ హానర్స్ కోర్సుల ద్వారా 1800కు పైగా ఏటా సీట్లు భర్తీచేసుకొనే సామర్థ్యానికి అంచెలంచెలుగా ఎదుగుతూ సాంకేతిక విద్యాకుసుమాలను వెదజల్లుతుంది. వంద అధునాతన తరగతి గదులు, 94 పరిశోధనాలయాలు (లేబొరేటరీలు), 8 సమావేశ మందిరాలు, 63 వేలకుపైగా వాల్యూమ్స్ గల పుస్తకాలు, 'ఈ' బుక్స్, డిజిటల్ గ్రంథాలయం నిరంతరం నైపుణ్యతలను అభివృద్ధి చేసే 'సిఎంస్' ఎక్సెన్స్ ట్రైనింగ్ సెంటర్, బాలికలకు, బాలురుకు ప్రత్యేక వసతి గృహాలు, 40కు పైగా బస్సులతో రవాణా సౌకర్యం వంటి మౌలిక వసతులు కలిగి ఉంది. జెఎన్‌టియుజివి విజయనగరం యూనివర్సిటికీ అనుబంధంగా ఉంటూ అటానమస్ స్థాయి కలిగి జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలను అంచనావేసే విభాగాలైన ఎస్బిఎ, నాక్ 'ఏ ప్లస్', వాషింగ్టన్, ప్రమాణాల్లో భాగంగా టైర్-1 వంటి గుర్తింపు పత్రాలను జారీ చేశాయి. రాష్ట్రఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలల్లో 5వ ర్యాంక్, ఇండియాలో 77వ ర్యాంక్‌కు ఐతమ్ టైమ్స్ మేగ్జైన్ నిర్వహించిన ఒక సర్వేప్రకారం గుర్తించడం ఒక విశేషం. ఈ కళాశాలలో అపార అనుభవం ఉన్న 300 మంది అధ్యాపక బృందం ఉండగా, వారిలో వంద మంది పిహెచ్ చేసిన వారు ఉన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని అధ్యాపకులకు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చుటకు ఎఐసిటిఇ, యుజిసి, డిఎస్‌టి వంటి విభాగాల ద్వారా నిధులు సమాకూరుతున్నాయి. అలాగే పిహెచ్‌ఐ, ఎంటెక్ విద్యార్థులు పరిశోధన చేసుకొనేందుకు వీలుగా జెఎన్‌టియుజివి విజయగనరం ఐతమ్‌ను పరిశోధనా కేంద్రంగా గుర్తించింది. వీటితో పాటు ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ పార్టనర్షిప్ సెల్ (ఐఐపిసి), ఐడియా ఇన్నోవేషన్ సెల్, ఎంటర్ పెన్యూర్ సెల్, ఇంకుబేషన్ హబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్(శాక్), సీడ్ ఫండింగ్ ఫర్ స్టార్టప్స్, పలు పరిశ్రమలతో అవగాహనా ఒప్పందాలను టెక్కలి ఆదిత్య కుదుర్చుకుంది. ఐతమ్ క్వాలివాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2.25 కోట్లు కేటాయించి స్టార్టప్ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కళాశాలలో ఉన్న ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగాల కల్పనకు అవసరమైన ప్రత్యేక శిక్షణలు ఇవ్వడం ద్వారా విద్యార్థి కళాశాలలో చేరిననాటి నుంచే ఉద్యోగం ఎలా సంపాదించాలన్న అంశాలపై దృష్టిసారించి అందుకు అనువైన ప్రణాళికలను రచించి అమలు చేస్తుంది. ఈ చర్యల వల్ల ప్రముఖ సాఫ్ట్‌వేర్ దిగ్గజాలైన టిసిఎస్, హెచ్‌సిఎల్, విప్రో, కాగ్నిజెంట్, హేక్స్వేర్ వంటి సంస్థలు ఆన్‌లైన్ ద్వారా నమునా పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించి విద్యార్థులకు తర్ఫీదిస్తున్నాయి. ఫలితంగా 2023-24 విద్యాసంవత్సరం పూర్తిచేసుకున్న పలు బ్రాంచీలకు చెందిన 618కు పైగా ఐతమి విద్యార్థులు 37 కంపెనీల్లో ఆకర్షనీయమైన వేతనాలతో ఉద్యోగాలను చేజిక్కించుకున్నారు.

దశాబ్ధకాలం నుంచి నేపాల్, జమ్మూ-కాశ్మీర్ వంటి ప్రాంతాల నుంచి విద్యార్థులు చేరి ఐతమ్‌లో విధ్యాభ్యాసం చేయడం వల్ల ఐతమ్ ఇమేజ్ ఎంతవరకు వ్యాప్తి అయిందన్న విషయం చెప్పకనోచెబుతుంది. విదేశీ విద్యలో భాగంగా జిఆర్, ట్రోఫిల్, గేట్ వంటి ఉన్నత విద్యలో తర్ఫీదు ఇచ్చి ఏటా వందల సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు కృషిచేస్తుంది. విద్యార్థి దశ నుంచే పారిశ్రామిక అవగాహన పెంచుకోడానికి ఇడిసి, ఎంఎస్ఎంఇ, ఇంకుబేషన్ సెంటర్ల ద్వారా పలువురు విద్యార్థులు లబ్ధిపొందుతున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి క్రమశిక్షణ, నైతిక విలువలు, సాంస్కృతిక, క్రీడలు, వ్యాయామం వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు విశాలమైన క్రీడా మైదానం, ఆధునాతన ఇండోర్, ఔట్ డోర్ వ్యాయామశాలలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వంటి విభాగాల ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఐతమ్‌లో విద్యాభ్యాసం కోసం చేరిన వారంతా బంగారు భవిష్యత్‌కు బాట వేసుకున్న వారేనని పలువురు విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయపడుతున్నారు.

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ల వివరాలు

1	షేక్ అహ్మద్	15.8.1950	30.6.51
2	భగవాన్ దాస్	1.7.1951 - 1.7.52	16.12.1954 - 15.3.55
3	జె.పి.ఎల్. గ్విన్	2.7.1952	13.6.53
4	ఎమ్.పి కరియప్ప	14.6.1953	15.12.54
5	పి.సి జేమ్స్	20.3.195	9.5.56
6	టి.సత్యనారాయణరావు	10.5.1956	5.8.56
7	వి.సుందరేశన్	6.8.1956	17.4.58
8	హసీం అలీఖాన్	17.4.1958	26.11.59
9	సయ్యద్ హసన్ అలీఖాన్	3.4.1959	14.5.59
10	మహ్మద్ మొహిబుల్లా	26.11.1959	13.1.60
11	వి.ఐ రామారావు	22.21960	15.2.61
12	బి.హెచ్ అన్సారీ	16.2.1961	15.10.62
13	వి.నారాయణరావు	15.10.1962	22.12.62
14	సయ్యద్ నూరల్ హసన్ జాఫ్రీ	22.12.1962	16.6.63
15	ఎన్.కె.మురళీధరరావు	16.6.1963	21.12.64
16	పి.శంకర్ గురుస్వామి	17.3.1965	17.5.66
17	ఎన్.రాఘవ	13.6.1966	7.1.67
18	ఎస్.సంతానం	7.1.1967	22.12.67
19	కె.చక్రవర్తి	7.2.1968	11.11.68
20	బి.ఆర్.కె శాస్త్రి	22.1.1968	8.6.69
21	బి.ఎన్.యుగంధర్	9.6.1969	3.5.71
22	కె.పురుషోత్తంనాయుడు	4.7.1971	1.11.75
23	టి.మునివెంకటప్ప	10.1.1974	27.8.76
24	వి.ఆనందరావు	28.8.1976	11.10.76
25.	ఎస్.కె.పచోరి	12.10.1976	28.6.78
26	బి.దానం	10.7.1978	1.5.80
27	జె.ఎమ్.గిర్‌గ్లాని	1.5.1980	2.6.82
28	జె.హరినారాయణ	2.3.1982	10.9.83
29	హెచ్.ఎస్.బ్రహ్మ	22.9.1983	24.4.87
30	ఎస్.చల్లప్ప	24.4.1983	30.4.88
31	అసుతోష్ మిశ్రా	24.5.1988	21.1.90
32	ఎన్.రమేష్‌కుమార్	27.1.1990	31.10.90
33	ఎస్.పి.సింగ్	1.11.1990	8.1.93
34	అనిల్ చంద్ర పునేఠా	9.1.1993	10.9.96
35	ఆర్.పి.సిసోడియా	10.9.1996	6.12.96
36	వి.ఎమ్.మనోహర్‌ప్రసాద్	7.12.1996	22.4.99
37	ఎస్.ఇ.శేఖర్‌బాబు	22.4.1998	8.4.99
38	ఎమ్.వి. సత్యనారాయణ	9.4.1999	10.4.99
39	కె.ఎస్.జవహర్‌రెడ్డి	11.4.1999	26.6.2002
40	కె.విజయానంద్	15.7.2002	19.4.04
41	ఎన్.నాగేశ్వరరావు	19.6.2004	22.6.05
42	ఎ.కోటేశ్వరరావు	22.6.05	22.5.06
43	వి.ఎన్.విష్ణు	22.5.06	2.3.08
44	ఎన్.శ్రీకాంత్	2.3.08	25.5.11
45	జి.వెంకటరామరెడ్డి	27.5.11	2.7.12
46	సౌరభ్‌గౌర్	3.7.12	13.7.14
47	గౌరవ్ ఉప్పల్	14.7.14	5.1.15
48	పి.లక్ష్మీనరసింహం	12.1.15	20.4.17
49	కె.ధనంజయరెడ్డి	21.4.17	9.2.19
50	ఎం.రామారావు	9.2.19	23.2.19
51	జె.నివాస్	25.2.19	7.6.21
52	శ్రీకేశ్ బి.లాఠకర్	8.6.21	1.2.24
53	మనజీర్ జిలానీ సమూన్	2.2.24	4.7.24
54	స్వప్నిల్ దినకర్ పుండ్కర్	5.7.24	

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
23* Years of Excellence in CREATING ENGINEERS
Approved by AICTE
Permanently Affiliated to JNTUGV
Accredited by NBA, AICTE
An Autonomous Institution
Accredited by NAAC A+, UGC
Recognized by UGC U/S 2(f) & 12(b)
Recognized by Scientific & Industrial Research Organisation
Counseling Code ADIT
aitam
ADITYA INSTITUTE OF TECHNOLOGY AND MANAGEMENT
TEKKALI - 532 201, Srikakulam Dist., AP Tel: 94401 95534
B.Tech | M.Tech | MBA | MCA | Diploma
Admissions Open 2024 -25
Gateway to Mega Technocratic world
Our Placements in LAST 3 YEARS 3,500+
₹60Lakh Worth of SCHOLARSHIPS
80% Placements
CERTIFIED 6th Position in TOP ENGINEERING INSTITUTIONS in A.P.
200+ Companies Visited for Recruitment
SECURED 3rd Rank in PLACEMENTS
10.65 LPA Highest Package Awarded
4.75 LPA Average Package
Best Faculty Chapter AWARD 2022
All Eligible UG Courses are Accredited by NBA Under Tier - I
An Autonomous Institution
20 + Years of Dedicated Service in the field of Engineering Education.
ADMISSIONS OPEN
To Know More About Eligibility & Admissions Contact us : 92466 57908, 92466 57913
www.adityatekkali.edu.in
email : info@adityatekkali.edu.in

MGR
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Health Care Multispeciality Hospital
హెల్త్‌కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
డా॥ అన్నెపు శశిధర్ M.D. General Medicine ఫైబ్రో స్కాన్ చేయబడును.
బి.పి., షుగర్, థైరాయిడ్, విష జ్వరాలు ఆయాసం, దగ్గు, గుండె సమస్యలు, ఊబకాయము, ఫిట్స్, తలనొప్పి, చాతీ నొప్పి
డా॥ సి.హెచ్. బాలజీ M.S. General & Laparoscopic Surgeon
హైడ్రోసెల్, హెర్నియా, పైల్స్, హిస్టెక్టిమి, హెపన్డ్ సైటీస్, స్కిన్ గ్రాఫ్టింగ్, గాలి బ్యాలడార్ స్టోన్స్, బ్రెస్ట్ సిస్టులు, సర్కమ్ సిజర్(సున్తి), థైరాయిడ్
డా॥ ఆర్. అరవింద్ M.S. General (OBG)
స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు
డా॥ సి.హెచ్. స్నేహలత M.B.B.S., DNB
చిన్నపిల్లల వైద్య నిపుణులు
డా॥ యన్. సూర్యకుమారి M.B.B.S., DPM., AMC (Australia)
మానసిక వైద్య నిపుణులు
డా॥ శ్రీరామ్ నవీన్ M.D., D.M. (Nephrologist)
మూత్రపిండ వ్యాధులు మరియు కిడ్నీ మార్పిడి వైద్య నిపుణులు
డా॥ ప్రహ్లాదరెడ్డి M.S., Mch
మెదడు మరియు వెన్నుముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు
డా॥ యస్, ప్రశాంతి MD., Gynic (OBD)
స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు
డా॥ ఎం. జగ్గునాయుడు M.S. Ortho.
ఎముకలు, కీళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఫాక్చర్ కేసులు, రాడ్ రిమోల్/ప్లేట్ రిమోల్ చేయబడును.
డా॥ కె. శ్రీకాంత్ M.S. (ENT)
మెరొంగీ సర్జరీ(చెవు), మేస్ట్రాయడ్ సర్జరీ (చెవు), ముక్కుదూలం బెండు తీయబడును. DNS ట్రాన్సలెక్టమి AC పోలిప్ సైనసైటీస్, ఇండోస్కోపి సర్జరీ చేయబడును.
Block No. 24, Plot No. 8,
K.R Stadium Road, Srikakulam-532 001
Our Specialities:
అధునాతన 55 పడకల ఆసుపత్రి
ఫార్మసి, ల్యాబ్, ఎక్స్‌రే, ఇ.సి.జి
24X7 వైద్య సేవలు, మందుల షాపు
ఆరోగ్యశ్రీ కేసులు చేయబడును.
హెల్త్ ఇన్సూరెన్స్ అందుబాటులో కలదు.
For Appointment :
83330 25111
79970 58899, 79970 48899
24/7 Emergency Services